# కలిసి

# పరుగెత్తు

"స్త్రీ పురుషులిద్దరూ సువార్తను భుజము నుండి భుజమునకు మోస్తు
దానిని లోకానికి అందించుటకైన ప్రయోగ సాధనమే ఈ వన్ పేజర్ "

చాద్ నియల్ సిగ్రేవ్స్, DMiss
లెస్లీ నియల్ సిగ్రేవ్స్, DMiss

SERVING SHOULDER to SHOULDER

# కలిసి పరుగెత్తు

**“స్త్రీ పురుషులిద్దరూ సువార్తను భుజము నుండి భుజమునకు మోస్తు దానిని లోకానికి అందించుటకైన ప్రయోగ సాధనమే ఈ వన్ పేజర్ ”**

**చాద్ నియల్ సిగ్రేవ్స్, DMiss**

**లెస్లీ నియల్ సిగ్రేవ్స్, DMiss**

# RUN WITH IT

*RUN WITH IT: One-Page Insights to Launch Men and Women Serving Shoulder to Shoulder for the Gospel*

Copyright © 2022 by Chad Neal Segraves and Leslie Neal Segraves

10/40 Connections is an interdenominational ministry that equips believers to engage the least reached people groups. Over the last two decades 10/40 has partnered with local U.S. churches and local Christians living in the 10/40 Window. These partnerships work to combine word and deed initiatives in the power of the Holy Spirit, and they result in exponential multiplication of house churches. For more information, visit www.1040connections.org.

All rights reserved. No part of this book – including the icons and images – may be reproduced in any manner whatsoever without prior written permission from copyright holder, except where noted in the text and in the case of brief quotations embodied in critical articles and reviews.

This book is manufactured in the United States.

All emphases in Scripture quotations have been added by the authors.

Biblical quotations are taken from THE HOLY BIBLE, NEW INTERNATIONAL VERSION® (NIV) Copyright © 1973, 1978, 1984, 2011 by Biblica, Inc.® Used by permission of Zondervan. All rights reserved worldwide.

## వన్‌పేజర్

# విషయసూచిక

**ముందుమాట**

## ఐదు కుటుంబాల అవలోకనం

| | ముఖ్య ప్రశ్న | వాక్యభాగము | ఉద్దేశము |
|---|---|---|---|
| | **ఆదర్శ కుటుంబము** | | |
| 01 | అంతిమ లక్ష్యమేమిటి? | | టెలోస్ |
| 02 | దేవుడు స్త్రీయా పురుషుడా లేక ఏదియులేదా? | ఆది.1, యోహాను 4 | అబ్బా |
| 03 | దేవుని స్వరూపమందు సృజింపబడినవారెవరు?<br>స్త్రీయా పురుషుడా లేక ఇద్దరా? | ఆది.1 | ఇమాగో డె, ఆదాము |
| 04 | స్త్రీ పురుషులిద్దరు ఏలుట నిజముగా దేవుని ప్రణాళికనా? | ఆది.1 | 5 ఆజ్ఞలు |
| 05 | స్త్రీలు పురుషులకు సహాయకారులుగా నిర్మించబడ్డారా? | ఆది.2 | ఎజెర్ |
| 06 | పురుషులే మొదటిగా సృష్టింపబడినారు గనుక అధికారము వారిదేనా? | ఆది.2 | క్రమానుసార పట్టికలు |
| | **పతనమైన కుటుంబము** | | |
| 07 | దేవుడు బాధను చెమటను ముళ్లను కోరుచున్నాడా?<br>పురుషులదే ఆధిపత్యమా? | ఆది.3 | మషాల్ |
| 08 | స్త్రీకి పురుషునిపై వాంఛ కలదా? | ఆది.3 | త్సుక్వ |
| 09 | గ్రెకు రోమా యూదా సంస్కృతులు పతనమయ్యాయా? | | బైబిలు సంవ్కృతి |
| | **విమోచింపబడిన కుటుంబము** | | |
| 10 | యేసు స్త్రీల పట్ల ఎలా వ్యవహరించాడు? | యోహాను 4,లూకా 11 | విమోచకుడు |
| 11 | యేసు ఎందుకు 12మంది శిష్యులలో కేవలం పురుషులనే ఎన్నుకున్నాడు? | అ.పో.2 | పండ్రెండు |
| 12 | ఆదర్శ కుటుంబమును గూర్చి యేసు ఏమిని చెప్పాడు? | మత్తయి 19 | సూచనాంశం |
| 13 | యూదా పురుషులు తమ్మును స్త్రీగా చేయనందుకు దేవునిని స్తుతిస్తారా? | గలతీ.3 | బెరాక |
| 14 | స్త్రీ నాయకత్వమును గూర్చి బైబిలులో ఏదైనా ఒక మంచి ఉదహారణ చూపిస్తావా? | ఎఫెసీ.4 | ఐదంతలు |
| 15 | పరిశుద్ధాత్మ లింగబేధాన్నిబట్టి వరాలిస్తాడా? | రోమా 12, 1కొరి. 12 | చరిస్ |
| | **విస్తరింపబడిన కుటుంబము** | | |
| 16 | పురుషుడు స్త్రీకి శిరస్సయి వున్నాడా? | 1కొరి. 11:3 | కెఫాలె |
| 17 | స్త్రీలు లోపభూయిష్టమైనవారని అరిస్టాటిల్ చెప్పాడా? | | కెపాలె |

| | | | |
|---|---|---|---|
| 18 | శిరస్సుకు హీబ్రూ పదమైన రోష్ ని గ్రీకులో కెఫాలెగా తర్జుమా చేసారా? | | రోష్ / కెఫాలె |
| 19 | స్త్రీ పురుషుని మహిమై వున్నదా? | 1కొరి. 11:7, 9 | డె, డ్యా |
| 20 | పౌలు స్త్రీలకు హద్దులేర్పరిచేవాడా లేక స్వేచ్ఛ నిచ్చేవాడా? | రోమా 16 | సనిర్గోస్, ప్రొస్టటీస్ |
| 21 | 2-2-2 సూత్రము బోధచేసే స్త్రీలకు ద్వారం తెరిచిందా? | 2తిమోతి 2:2 | అంత్రోఫోస్ |
| 22 | పురుషులకు స్త్రీలపై ఆధిపత్యము కలదని బైబిలు చెప్పుటలేదా? | 1కొరి. 7 | ఎక్సోసియా |
| 23 | త్రిత్వములో శ్రేణులున్నాయా? అవి స్త్రీ పురుషులకు వర్తిస్తాయా? | యోహాను 14 | పెరికోరిసిస్ |
| 24 | 1కొరింథీ. 14:33లో తలెత్తిన సమస్య ఏమిటి? | 1కొరి.14 | విరామచిహ్నాలు లేవు |
| 25 | 1కొరింథీ. 14లో ఖయసం వున్నదా? ఎవరు మౌనముగా వుండాలి? | 1కొరి.14 | ఖయసం,సిగాటో |
| 26 | సంఘములో స్త్రీ మాట్లాడుట అవమానకరమా? | 1కొరి.14 | ఆత్మీయ,సన్యాస నినాదం |
| 27 | స్త్రీలు సులువుగా మోసపోతారా? | 1తిమోతి 2 | అర్తెనిస్, సృష్టిక్రమము |
| 28 | స్త్రీ దైవాధికారముతో వాక్యము ప్రకటించగలదా? | 1తిమోతి 2 | అథెన్టియో |
| 29 | సంఘాన్ని నడిపించుటలో పౌలు హద్దులేర్పరిచాడా? | 1తిమోతి 3 | టిస్, డయకోనస్ |
| 30 | ఇది స్త్రీ పురుషులకు వర్తిస్తున్నప్పుడు ఎవరు ఎవరికి లోబడాలి? | ఎఫెసీ. 5 | హిపొటాస్సో |
| 31 | బైబిలులో ఎక్కడైనా స్త్రీ పురుషులను గూర్చిన పాత్రలు పేర్కొనబడ్డాయా? | | పాత్రలు |
| 32 | స్త్రీ పురుషులు ఒకరిపట్ల ఒకరు ఎలా వ్యవహరించుకోవాలి? | | అలెలెవోస్ |
| 33 | సాధారణముగా వచ్చే ఈ పది అభ్యంతరాలు ఏమిటి? | | అభ్యంతరాలు |
| | **నిత్య కుటుంబము** | | |
| 34 | యేసు (వరుడు) తన సంఘాన్ని (వధువు) ఏ విధంగా వివాహము చేసికొంటాడు? | ప్రకటన 19 | ఎఖాద్ ఎయిస్ |
| 35 | లక్ష్యాన్ని చేరుటలో ఎవరు ప్రయాసపడాలి? | ప్రకటన 7 | పాంటటో ఎతెన్ |
| 36 | లింగబేధమునుబట్టి దేవుడు పరలోక బహుమానాలిస్తాడా? | | డ్యులోస్ |
| 37 | ఎక్కడ ఆగాలో దేవునికి తెలుసు... మరి మన సంగతేమిటి? | ఆది. 2 | షబ్బాత్ |

# ముందుమాట

*ప్రియ స్నేహితులారా,*

దేవుని వాక్యముతో మీరు పరుగెత్తాలని ఆశిస్తే ఇదే మీకు సరైన స్థలము. మీరు శిష్యులను, నాయకులను, సంఘాలను అభివృద్ధిచేయగోరితే ఈ అధ్యయనము మీకెంతో ఉపయోగకరము. భుజము నుండి భుజము అను ఈ పాఠ్యాంశమునకు మిమ్మును అహ్వానించుచున్నాము. నీవు ఈ సమాచారమును చదువుతూవుండగా లోతైన మా బైబిలు పరిశీలనను మీరు అర్ధము చేసుకుంటారు. ఇది మా ప్రారంభ ప్రయత్నం మాత్రమే. భుజము నుండి భుజము లేక ఏకమనస్కులై సేవించుట అనే ఈ మాటను కూడా బైబిలు వాక్యభాగములో నుండే మేము సేకరించాము.

అనేక సంవత్సరాల క్రితం ప్రవక్తయైన జెఫన్యా ద్వారా చెప్పబడిన దేవుని వాక్యము మమ్మును ఎంతగానో ప్రభావితం చేసింది. దేవుడు జెఫన్యా 3:9లో ....

"అప్పుడు జనులందరు యెహోవా నామమునుబట్టి
యేకమనస్కులై ఆయనను సేవించునట్లు
నేను వారికి పవిత్రమైన పెదవులనిచ్చెదను" అంటున్నాడు

ఇక్కడ **ప్రజలు, పవిత్రమైన పెదవులు, నామమును** గూర్చి చూచుచున్నాము. మనము ఈ వచనమును గూర్చి ఆలోచిస్తూ ప్రార్ధన చేసినట్లయితే, దేవుని హృదయము మనకెంతో తేటగా అర్ధమౌతుంది. మూల వాక్యాలను ఒక పుష్పము విచ్చుకొనుచున్న రీతిగా పరిశీలిస్తున్నప్పుడు అందులో దాగివున్న విశిష్టత బయటికి వస్తుంది.

1. **ప్రజలు** - "నా ప్రజలు" అంటే ఇశ్రాయేలీయులకు సూచనగా దేవుడు చెప్పుటలేదు. ఇది ప్రపంచవ్యాప్తంగా వున్న సమస్త జనులను గూర్చిన పదజాలమై వున్నది. వివిధరకాల వర్గాలకు సంబంధించిన ప్రజలందరూ కూడా తమ సృష్టికర్తతో సమాధానపడాలనేదే దేవుని హృదయ భారమై యున్నది.

2. **పవిత్రమైన పెదవులు** - పవిత్రమైన పెదవులద్వారా బయలుపరచబడే దేవుని హృదయమును గూర్చి ఆయన గుణలక్షణాలనుగూర్చి నీకు అర్ధమైతే అదెంతో ఆశ్చర్యమనిపిస్తుంది. అత్యున్నత సింహాసనము నుండి యెషయా ప్రవక్తకు కలిగిన దర్శనమును జ్ఞాపకము చేసికుందాము. సెరాపులు "పరిశుద్ధుడు" "పరిశుద్ధుడు" "పరిశుద్ధుడు" అని దేవుని స్తుతిం

చుట అతడు విన్నాడు. దేవుని పరిశుద్ధత ఆయన సమస్త గుణలక్షణాలను వివిధ రకాలుగా వ్యక్తపరిచేదిగా వున్నది. దేవుని ప్రేమయందును కనికరమందును న్యాయమందును ఆయన పవిత్రత దాగివున్నది. ఆ దృశ్యరూపాన్ని ఒకసారి గమనించు.

ఆలయమందు నిండివున్న దేవుని పవిత్రతలో నుండి యెషయా మొఱ్ఱపెడ్తూ "అయ్యో, నేను అపవిత్రమైన పెదవులగలవాడను"అంటున్నాడు.అతని పాపస్వాభావికత స్పష్టముగా కనిపిస్తు న్నది. ఆ సమయములో సెరాపులలో ఎవరూ కూడా యెషయా... "నీవు అలా అనుకుంటు న్నావుగాని అది వాస్తవంకాదు, నీవు అపవిత్రుడవు కావు, నీవు సిగ్గుపడాల్సినపనిలేదు, నీవేమి దేవునికి దూరముగా లేవు"అని అనలేదు. అయితే సెరాపులలో ఒకడు నిప్పుచేత పట్టుకొని వచ్చి యెషయాపెదవులను పవిత్రపరిచాడు. పవిత్రత, పశ్చాత్తాపం మనము దేవుని హృదయాన్ని చక్కగా అర్థము చేసుకొనుటకు దోహదపడ్తాయి.

ఈ శుద్ధీకరణ తర్వాత "మా నిమిత్తము ఎవడు పోవును?" అనే త్రియేక దేవుని స్వరాన్ని యెషయా వినకలిగాడు. పవిత్రపరచబడిన పెదవులు లేక మారుమనస్సు అనునవి ప్రజలలో రెండు ముఖ్య కార్యాలు జరిగిస్తాయని జెఫన్యా 3:9 సెలవిచ్చుచున్నది. అవేవనగా,వారు యెహోవా నామమునుఒప్పుకునేవారుగాను, యెషయా వలె ఆయనను సేవించేవారుగాను వుండుటయై వున్నది.

3. **నామమును ఒప్పుకొనుట** - అన్యజనులు సహజంగా ఇతర దేవుళ్లు దేవతల పేర్లతో పిలువ బడ్డారు. అయితే ప్రవక్తద్వారా పలుకబడిన ఈ ప్రవచనము "జనములు" అత్యున్నతమైన దేవుని నామును సేవించేవారగా వుంటారని సెలవిచ్చుచున్నది. "మరి ఎవనివలనను రక్షణ కలుగదు, ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యు లలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము" (అ.పో. 4:12) గమనించండి. పరిశుద్ధపరచబడిన పెదవులతో అన్యజనులు దేవుని నామమును ఒప్పుకునేవారుగాను ఆయనను సేవించువారుగాను మారుతారు.

ఇంకొక మాట కూడా ఈ వాక్యభాగములో వ్రాయబడివున్నది.

4. **భుజము నుండి భుజము = ఒకే భుజం** - "వారు ఏకమనస్కులై ఆయనను సేవించెదరు" (ఒకే భుజముతో). ప్రజలు కేవలం పాపక్షమాపణ రక్షణ పొందుకొనుటకు మాత్రమే కాక ఆయనను సేవించేందుకు కూడా దేవుని వద్దకు వస్తారు. ప్రజలు ఒకే లక్ష్యముతో పనిలో ఐక్యత కలిగి ఒకరి తర్వాత ఒకరు పనిని కొనసాగించేవారుగా వుంటారు. సృష్టికథలో చెప్పబడి

నట్టు అక్షరానుసారముగా  ఒకరి తర్వాత ఒకరు భుజములను మార్చుకొనుచు పనిని కొనసాగించేవారుగా ప్రక్రియ అది  చిత్రపటములో చూపిన విధముగా భారములను పంచుకునే వారముగా వుంటాము. భుజాలను మార్చుకొనుటకైన ఈ సూచన, ఒకరి ఉద్దేశములను ఒకరు పంచుకునే లక్ష్యముగా వున్నది.

ఇది పంపబడిన పనివారు 'తాము చేయవలసిన పనిని' గూర్చి తెలియచేసే కార్యముగా వున్నది.

ఈ భుజమార్పిడి కార్యక్రమము పనిలో ఒక లక్ష్యాన్ని ఛేదించేదిగా వుంటున్నది. మనమందరము ఒకే భారాన్ని ఒకరి తర్వాత ఒకరు మోస్తూ ఒకే దిశలో ప్రయాణం చేసేవారముగా వుండాలి.




మరియు ఒకరి తర్వాత ఒకరు మోసే ఈ భారములో యేసు కూడా పాలిభగస్థుడుగా వున్నాడు. మత్తయి 11:27లో ఆయన కాడి సులువుగాను ఆయన భారము తేలికగాను వున్నట్టు చెప్పబడింది. మనము ఒకరి తర్వాత ఒకరు మోయు భారములో ప్రభువు కూడా మనతో మోసేవాడుగా వుంటాడనే వాగ్ధానము మనలను ఎంతో సంతోషింపచేసేదిగా వున్నది. మనము ఆయనతో కలిసి సేవ చేయుట ఆయనను సేవించేదై వున్నది.

**మన లక్ష్యం**

భుజం నుండి భుజం అనే ఈ కార్యక్రమము క్రీస్తు శరీరములోని స్త్రీ పురుషులను భారము మోయుటలో ఏక సంకల్పానికి సమకూర్చి ప్రపంచమంతటా దేవుని రాజ్య విస్తీరణ కొరకై కలసి ప్రయాసడుటకువారిని సంసిద్ధులనుగా చేసే ప్రయత్నమై వున్నది.

**స్త్రీ పురుషులిద్దరు తన చిత్తానుసారముగా ఈ సృష్టిని ఏలునట్లు దేవుడు నియమించాడు**

దేవుని పరిచర్యలో స్త్రీ పురుషులకున్న వ్యూహాత్మకశక్తిని గూర్చి సాతానుకు బాగా తెలుసు. కాబట్టి శత్రువు వారి దృష్టిని  సాంప్రదాయాలు హక్కులు అధికారాలు ఆదిపత్యముపై పెట్టి,  వారు దేవుని పని చేయకుండా తికమకలతోను వక్రీకరణతోను నింపుతున్నాడు.

## భుజం నుండి భుజం అనే ఈ కార్యక్రమము లోకంపట్ల దేవుని కున్న ఉద్ధేశ్యాలను ప్రేమపూర్వకముగా నెరవేర్చుటకై ప్రయాసపడుటకైన స్త్రీ పురుషులను సిద్ధపరిచేదిగా వున్నది

ప్రపంచములోని ప్రతి నాగరికతలో స్త్రీ పురుషులు ఇద్దరూ కలసి సువార్త పరిచర్య చేయుట గొప్ప పోరాటముగా వున్నది. లేఖనములను అర్ధముచేసికుంటే ఈ సమస్యకు పరిష్కారము దొరుకుతుంది. ఈ భాగస్వామ్యం అనేది మన ఉనికినందును, ఓటమినందును, క్రీస్తునందలి విమోచనమందును, పరిశుద్ధాత్మ మనలో నివసించుటయందును, స్త్రీ పురుషులని తారతమ్యంలేకుండా దేవుని పరిచర్యలో కలిసి పని చేయుటయందును ముడిపడి వున్నది. అయితే కొద్దిమంది, దేవుని కుమార్తెలు పరిచర్య చేయుటలో బైబిలుకు హద్దులు ఏర్పరిచారు. దీనిని గూర్చి రానున్న పాఠ్యభాగాలలో పరిశీలిద్దాం. వాస్తవానికి స్త్రీ పురుషులిద్దరు కూడా ఆయన రాజ్యవ్యాప్తి కొరకు ప్రయాసపడాలని దేవుడు ఉద్దేశించాడు.

మనము దేవుని ఆజ్ఞలను గైకొనుట ద్వారా ఆయనను ప్రేమించేవారముగా వుందుమని యేసు బయ లుపరిచాడు. దేవుడు ఆజ్ఞాపించినరీతిగా తన కుమారులు కుమార్తెలు ఈ సృష్టిపై ఆదిపత్యము కలిగి వుండును గూర్చిన లేఖనాలను లోతుగా పరిశీలించుటకై ఈ "కలిసి పరుగెత్తు" అనే కార్యక్రమము ఎంతో సహాయకారిగా వుంటుంది.

"భుజము నుండి భుజము" అను ఈ కార్యక్రమము ద్వారా నీవు వేగవంతమైన దూర ప్రయాణము చేయుటకు మేము బైబిలు యొక్క సారాంశమును బయటికి తీసుకొచ్చేవారముగా వున్నాము. "చదువువాడు పరుగెత్తుచు చదువ వీలగునట్లు నీవు ఆ దర్శన విషయము పలక మీద స్పష్టముగా వ్రాయుము" అని ప్రవక్తయైన హబక్కూకు చెప్పాడు. నీవును సమస్త మానవ విమోచన కొరకైన క్రీస్తు దర్శనము నిమిత్తము పరుగెత్తుము..

**నీవు బైబిలును ఖచ్చితముగా నమ్మవచ్చు!**

"భూమ్యాకాశములు గతించిపోవును గాని నా మాటలు ఎన్నడూ గతింపవు" అని యేసు చెప్పాడు గనుక నీవు భయపడనవసరం లేదు. దేవుని వాక్యము ఎంతో బలమైనది ఖచ్చితమైనది. అది ఎట్టి ప్రతికూల జ్ఞానయుక్తమైన వాటినైనను, కొద్దిపాటి మానవ మెదడులో నుండి ఉట్టిపడే ఎటువంటి విమర్శలనైనను ఎదుర్కొని నిలబడుటకు సామర్ధ్యమును కలిగిస్తుంది. దేవుని వాక్యము



ఎన్నడూ మార్పులేనిది గనుక "భుజం నుండి భుజం" అనే ఈ కార్యక్రమమునకు లేఖనాలే

పునాదులుగా వున్నాయి. మన జీవనసరళిని కొనసాగించుటకై దేవుడు తన వాక్యమును మనకు ఒక ప్రయోగాత్మకముగా అనుగ్రహించాడు. దేవుని హృదయాన్ని అర్థము చేసికొనుటకు ఇక వేరే అధారాల మనకు అవసరములేదు.

బైబిలు గ్రంథము ఎంత విశ్వసనీయమైనదో నమ్మశక్యమైనదో అనే అద్భుత సత్యాన్ని మీకు తెలియచేయనివ్వండి. ఈ ఉదహరణలో నుండి మీకుమీరే ఇంకను అనేక సత్యాలను కనుగొనగలరు.

**తోరాలో వున్న అద్భుతమైన ఋజువు** (ఇది నీకు చదవాలని ఆశ వుందా)
హీబ్రూ బైబిలులో మొదటి ఐదు పుస్తకాలు తోరాగా పిలువబడినాయి. (ఆదికాండము, నిర్గమకాండము, లేవియకాండము, సంఖ్యాకాండము, ద్వితీయోపదేశకాండము). తోరా "TORaH" అనునది అక్షరకూర్పులో నాలుగు అక్షరాలతో పొందిక చేయబడి హీబ్రూలో ఈ విధముగా
**Tau**, **Vav**, **Resh**, and **Khet** కనబడుతుంది.

టావ్ అనే ఈ మొదటి అక్షరము ఆదికాండములో ఎక్కడుందో గుర్తించారా? గుర్తించితే దాని తర్వాత 50 అక్షరాలను లెక్కించండి అప్పుడు మీకు **VAV**కనబడుతుంది. పిమ్మట మరలా 50 అక్షరాలు లెక్కించండి. అప్పుడు మీకు **RESH**
కనబడుతుంది. ఆ తర్వాత మళ్లీ 50 అక్షరాలన లెక్కించండి. అప్పుడు మీకు **KHET**కనబడుతుంది.

"TORaH"ఈ అక్షరాలపొందిక ఎంతో ఆశ్చర్యముగా వున్నది కాదా! మంచిది. దీనిని మరలా కొనసాగిద్దాం!
నిర్గమకాండములో కూడా ఇదే విధముగా వ్రాయబడివున్నది. 50 అక్షరాలు లెక్కించినప్పుడు ఇక్కడ కూడా మరలా "TORaH" కనబడుతుంది. ఇదెంతో ఆశ్చర్యము!
తోరా లోని మొదటి రెండు పుస్తకాలు ఒకటే ఉద్దేశ్యాన్ని ఎత్తిచూపేవిగా వున్నాయి. ఆ ఉద్దేశ సూచిక ఏమిటి?

ఇక పెంటెట్యూక్‌లో ఐదవ పుస్తకమైన ద్వితీయోపదేశకాండమునకు వెళ్దాము. ద్వితీయోపదేశ కాండములో విషయాలు కొంచెము వేరుగా వుంటాయి. 5వ వచనము ప్రారంభములో మీకు

మొదటిగా **KHET** కనబడుతుంది. తర్వాత 50 అక్షరాలు లెక్కించండి, అక్కడ **RESH** కనబడుతుంది. మరొక 50 అక్షరాలు లెక్కించిన పిమ్మట **VAV**కనబడుతుంది.
ఆ తర్వాత 50 అక్షరాలకు **TAU**ను చూస్తారు. ఈ తోరా అక్షరాల పొందిక వెనుక నుండి కనబడుటను మీరు గమనించారా.అవును ఇది కరెక్ట్‌గా అలాగే వుంది. ద్వితీయోపదేశకాండము ఆదికాండమువలెనే వున్నది, కాని అది  వెనుక నుండి సూచించుచున్నది.

అదే రీతిగా ఇంకొక పుస్తకానికి వెనుకకు వచ్చి సంఖ్యాకాండమును పరిశీలించితే అక్కడ కూడా 50 అక్షరాల లెక్క చొప్పున తోరా వెనుక నుండి మనకు కనబడుతుంది.
కాబట్టి మొదటి రెండు పుస్తకాలలో తోరా ముందు నుండి కనబడితే చివరి రెండు పుస్తకాలలో అది వెనుక నుండి కనబడుట మీరు చూచియున్నారు. అవి రెండు అద్దములో చూసినట్లుగా వున్నాయి. ఇవి పెంటెట్యూక్‌లోని మధ్య పుస్తకాన్ని అనగా లేవియాకాండమును ఎత్తి చూపేవిగా వున్నాయి. అట్టి మధ్య పుస్తకములో పొందుపరచబడివున్న అద్భుతమైన కథాంశము ఏమిటి? అందులో లక్ష్యముంచ దగిన గొప్ప పాఠ్యాంశము ఏమిటి?

లేవీయకాండములో కూడా 50 అక్షరాల లెక్కింపులో తోరా కనబడుతుందని నీవు అనుకుంటున్నావా? లేదు, అక్కడ అది కనబడదు. కాని అక్కడ ఒక ప్రత్యేకమైన పదము ప్రత్యేకమైన సంఖ్యా విధానములో కనబడుతుంది. రండి, దానిని పరిశీలిద్దాం!.....
లేవీయకాండములో:

- మొదటిగా YODH
  అనే పదమును కనుగొనండి. అ తర్వాత ఏడు అక్షరాలు లెక్కించితే, మీకు
- HE అనే పదము కనబడుతుంది. పిమ్మట ఏడు అక్షరాలను లెక్కించండి, మీకు
- VAV అనే పదము కనబడుతుంది. మరలా ఏడు అక్షరాలను లెక్కించండి, అప్పుడు కూడా
- HE అనే పదము కనబడుతుంది.

**Y-H-W-H అనే ఈ అక్షరాలు దేనిని తెలియచేయుచున్నాయి?**

ఈ నాలుగు అక్షరాలు దేవుని నామమును తెలియచేయుచున్నాయి.

Yah-He-Veh-He or YaHWeH.   వాహ్, ఇది ఎంత ఆశ్చర్యం!

కాబట్టి మొదటి ఐదు పుస్తకాలలో ఈ గొప్ప అద్భుతం మనకు కనబడింది.

# TORaH TORaH YHWH HaROT HaROT

ఈ సమరూపత్వములో నుండి మనము బయటికి తీయవలసిన అక్షరాలేమిటి?
తోరా అక్షరానుసారముగా ముందుకును వెనుకకును దేవునిని చూపించేదిగా వున్నది. దేవుడైన యావే లేఖనములన్నిటికి మూలాధారముగాను, కేంద్రబిందువుగాను, ముఖ్య కారకుడుగాను ఉన్నాడు!

నీవు బైబిలును నమ్ముటకు ఇది మరొక ఆధారముగా వున్నది. ఇవి అనాలోచనతో సమకూర్చిన కథాంశాలు కావు. ఇందులో పొందుపరచబడిన బోధలు ఉద్దేశపూర్వకమైనవి, వ్రాయబడిన కథలు వాస్తవిక సత్యాలు, చెప్పబడిన ధర్మశాస్త్ర విధులు ఖచ్చితములై వున్నవి. ఈ అందమైన పుస్తకానికి దేవుడే గ్రంథకర్త గనుక మంచి చెడులను గూర్చిన సత్యాలు మరియు ఆయన సృష్టి రహస్యాలు ఇందులో పొందుపరచబడినాయి. మనము దేవునిని ఆయన గుణలక్షణాలను ఖచ్చితముగా నమ్మవచ్చు.

కాబట్టి మనము బైబిలును ప్రేమిస్తూ అందులో వున్న దేవునిని ఆరాధించుచున్నాము. మనము బైబిలును ప్రేమించుచున్నాము గనుక పాతనిబంధననైనను పౌలు చెప్పిన మాటలనైనను త్రోసివేయుట లేదు. వారికి తోచిన వచనాలకే విధేయత చూపించాలని ఎవరు అనుకోకూడదు. అనేకులు దానిని తప్పుగా అన్వయించుకుంటున్నారు గనుక బైబిలు గ్రంథాన్ని సరైన విధానములో అర్థము చేసికొని దానిపట్ల విధేయత చూపించాలి.

**వ్యక్తిగత తిరస్కారం**

నేను విశ్వవిద్యాలయములో వున్నప్పుడు యవ్వనస్థురాలైన ఒక విద్యార్థి నాతో మాట్లాడుచూ - చాద్, దేవుడు నన్ను సంఘకాపరిగా లేక సంఘపెద్దగా వుండగోరుతున్నాడని అనిపించుచున్నది, దీనికి నీ అభిప్రాయమేమిటి? అని గుంపు మధ్యలో నన్ను అడిగింది.

ఇప్పుడు నేను అమెకు ఏదోఒకటి చెప్పాలి. ఆమె మాటలతో ఏకీభవించి ఆమెను బలపరచాలో లేదా ఆమె మాటలను తృణీకరించి ఆమెను బలహీనపరచాలో అర్థం కాని స్తితి.

నేను ఆమెవైపు తిన్నగా చూచి - "దేవుడు నిన్ను నిజంగా వాడుకుంటాడు, నీకున్న గొప్ప తలాంతులు ఆయన పరిచర్యలో వాడబడుతాయని నేను నమ్ముతున్నాను. కాని దేవుని వాక్యమువైపు చూస్తే తిమోతికి వ్రాసిన మొదటిపత్రిక రెండవ అధ్యాయములో "స్త్రీలు మౌనముగా వుండవలసినదేగాని, ఉపదేశించుటకైనను పురుషునిమీద అధికారము చేయుటకైనను ఆమెకు సెలవియ్యను" అని వ్రాసున్నది. కాబట్టి "నీవు సంఘకాపరిగా లేక సంఘపెద్దగా వుండుటకు ఏ విధంగా అర్హురాలవో" అనేది నేను చెప్పలేను అని ఆమెతో అన్నాను.
*నా మాటలు ఆ గుంపులో ఆమెను సంపూర్తిగా తిరస్కరించినట్లుగా వుండినవి.*

ఒకవేళ నీవు కూడా అందరియెదుట తిరస్కరింపబడివుండ వచ్చును లేదా నీవు ఎవరినైనా తిరస్కరించి దైవభక్తిగల స్త్రీలను అణిచివేసివుండ వచ్చును.

నేను ఇప్పుడు తెలుసుకున్నది కొన్ని సంవత్సరాలకు ముందే తెలుసుకుని వుంటే బావుండునని నాకు అనిపించుచున్నది. మంచి విషయాలలో హృదయాన్ని గాయపరిచే వాటినిగూర్చి ఎవరునూ ఎన్నడునూ నాకు వివరించలేదు. ఇది ఒక రాజకీయ కార్యక్రమముగా లేదా నా భావోద్రేకాలను బయటికి లాగే కార్యముగా కనబడుచున్నది. వాస్తవముతో కూడిన వేదాంతపరమైన జవాబు దీనికి ఎన్నడూ సమకూర్చబడలేదు. ఇది సామాజిక కార్యక్రమములో ఒక హేతుబద్దీకరణగా వున్నది. బైబిలును నిజముగా ప్రేమించువారు స్త్రీలు దేవుని పరిచర్యలో వాడబడుటలో ఎందుకు సంకోచిస్తున్నారనేది మనకర్థమౌచున్నది. చాలాసార్లు పురుషులతోపాటు స్త్రీలు ఆత్మసంబంధమైన పరిచర్యలో వాడబడక పోవుటకు గల కారణాలు.. అడ్డమొచ్చే సాంప్రదాయ సిద్దాంతాలు, నిందలతో కూడిన సందర్భాలు, మిశ్రిత కార్యకలాపాలు, ప్రతిస్పంధనాత్మక భావోద్రేకానుభవాలే తప్ప వేదాంతపరమైన వాక్యదృష్టి కాదు.

**వ్యకిగత సాక్ష్యాలు, ఉదహరణలు కొన్ని మాత్రమే యిచ్చాము**

వ్యక్తిగత ఉదహరణలు హృదయాన్ని ఎంతగానో ఆకట్టుకుంటాయని మనకు తెలుసు. అయినప్పటికి అనేక కథాంకాలను మీ ముందుకు తీసుకురాలేక పోవుచున్నాము. గత ఇరువై సంవత్సరాల పరిచర్యలో, వందలాది వ్యక్తిగత అనుభవాలను మేము కలిగివున్నాము. ఫలభరితమైన పరిచర్యలో దేవుడు స్త్రీ పురుషులను ఏ విధంగా వాడుకొనుచున్నాడో అనే సాక్ష్యాలు వివిధ ప్రాంతాలలో నుండి విశ్వాసులు మాకు వినిపించారు. భక్తిపరమైన వేదాంతము స్వయిచ్ఛను తీసివేస్తుంది గనుక మేము అట్టి బైబిలుపరమైన సాంప్రదాయాలవైపు సమయోచిత సందర్భాలవైపు భాషాశైలివైపు మా దృష్టిని

నిలపడం జరిగింది. మేము అనేక సందార్భానుసారమైన  కథాంశాలను మీ ముందుకు తీసుకు రాగలము కాని ప్రస్తుతం బైబిలు వాక్యభాగాలను ఏ విధంగా అర్ధముచేసికొని వాటిని అన్వయించుకోవాలో  అనే వాటిపైనే దృష్టి నిలిపాము.

దేవుని కార్యమును నెరవేరుస్తూ ఆయన పనిలో పనివారిని విస్తరింపచేయుట మా లక్ష్యముగా వున్నది. ఈ ప్రక్రియలో దేవుడు స్త్రీలను తన పరిచర్యలో వాడుకొనుటలో సంకోచముగా కనిపించే కొన్ని వాక్య భాగాలను మీ ముందుకు తీసుకురాగోరుచున్నాము. ప్రతి సమావేశములో సాంప్రదాయక సమస్యలను గూర్చియ హీబ్రూ గ్రీకు ముఖ్యపదాలను గూర్చియు చర్చించకొనబోవుచున్నాము. మేము మీకు పరిచయము చేసే విషయాలు  "హీబ్రూ సమాంతర" లేక "సమకూర్పు" వలె మీకు క్రొత్తవిగా అనిపించవచ్చు. అయితే ఈ భాషా ప్రయోగము గ్రంథకర్త ఏదైతే ఉద్దేశించాడో దానికి అనుకూలముగా మనలను నడిపించి మనలను ఉత్తేజభరితులుగా చేస్తుంది. మన మాటలు వింటున్నవారు కూడా సత్యాన్ని గ్రహిస్తారు.

ఇప్పటికే మేము హీబ్రూ సమాంతర మరియు సమకూర్పునుగూర్చిన ఉద్దేశాలను మీకు పరిచయము చేసియున్నాము. మీరు దీనిని గుర్తించియున్నారా? "తోరా"దానికి అద్భుతమైన ఉదహరణగా వున్నది. ప్రారంభ కార్యాలు ముగింపు కార్యాలతో ముడిపడి దాని ముఖ్య కొనసాగింపు మధ్యభాగములో కనబడుచున్నది.

ఇదొక వినోదకరమైన విషయమని మాకు తోచుచున్నది!

**మూడు రకాల భయాలు**

వాస్తవం చెప్పాలంటే, మా పరిచర్యలో మూడు రకాల భయాలు మమ్మును ఆవరించివున్నాయి.



1. ప్రజలు మేము చెబుతున్నది ఏ మాత్రం ఆలోచించక అంగీకరిస్తారు. కాని ఇదెంతో ఆలోచనాపూర్వకముగా సిద్ధపరచిన సమాచారము. మీరు ప్రార్థించి ఆలోచించాలని దేవునిని అడగాలని కోరుచున్నాము. మేము చెప్పినది కేవలం మీరు నమ్మడం కాదు. అది వాస్తవమో కాదో

ఆలోచించండి "ఆచరణ కొరకై మీ మనస్సులను సిద్ధపరచుకొనండి"
అని అపోస్తలుడైన పేతురు ప్రతి ఒక్కరిని ప్రోత్సహిస్తున్నాడు.

2. కొద్దిమంది ఇది చాలా కష్టమని అనుకుంటారు. వేదాంతవిద్యలో నాకు ఒక పట్టా కావాలి. నేను గ్రీకులో చదివితే తప్ప నా వద్ద వున్న బైబిలును నేను నమ్మలేను. కాబట్టి నేను ఈ బైబిలు విడిచిపెడ్తాను అనుకుంటారు. అలా ఎంతమాత్రము అనుకోవద్దు. నీవు నీ చేతిలో వున్న బైబిలును ఖచ్చితముగా నమ్మవచ్చు. మేము నీకు కేవలం దేవుని హృదయాన్ని అర్ధము చేసికొనటకైన కొన్ని సూచనలిచ్చుచూ, పౌలు ద్వారా చెప్పబడిన కొన్ని అర్ధముకాని విషయాలను గూర్చి వివరించుచున్నాము. ఈ అధ్యయనము నిన్ను ప్రోత్సహించుటకే గాని కించపరచుటకైనను లేక నిరాశపరచుటకైనను కాదు.

3. పాప స్వభావాన్ని సరిదిద్దే ఈ సమాచారమును కొద్దిమంది వక్రీకరించి తప్పుగా దుర్వినియోగ పరుస్తారు. యెషయా గ్రంథము 6వ అధ్యాయములో దేవుని సింహాసనము చుట్టూ చేరి ఆరాధించుచున్న దేవదూతలు ఆయనను "ప్రేమగలవాడు, ప్రేమగలవాడు, ప్రేమగలవాడు" అని సంబోధించలేదు. వారు దేవునిని ఏ విధంగా వర్ణించారు? వారు ఖచ్చితముగా చెప్పినదేమిటి? "పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు" అని చెప్పారు. మనము చేసే ప్రతి కార్యము దేవుని పరిశుద్ధతకు అనుగుణముగా వుండవలెను.

కాబట్టి ఈ కార్యక్రమ సమాచారాన్ని సర్వోన్నతుడు జీవముగలవాడు పరిశుద్ధుడుయైన దేవుని గుణలక్షణాలకు వ్యతిరేకముగా వక్రీకరించి, దీనిని దయచేసి దుర్వినియోగ పరచవద్దని కోరుకుంటున్నాము.



## నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు

శిష్యులు శిష్యులను చేయాలని కోరుకుంటున్నాము గనుక శిష్యులను తయారుచేయుటను గూర్చిన నాలుగు ప్రాథమికాంశ ప్రశ్నలను ఇందులో పొందుపరచడం జరిగింది. కొన్ని ప్రాథమిక సూత్రాలు మరియు ప్రశ్నలు సాంప్రదాయ స్తితిగతులలో మార్పును తీసుకొస్తాయి ఈ ప్రశ్నలు మేము పాఠకులను తూర్పు లేక పశ్చమ సాంప్రదాయాల వైపునకు నడిపించేవారముగా కాక దేవుని రాజ్య సాంప్రదాయాన్ని వ్యాపింపచేసేవారమని పాఠకులు గ్రహించేలా చేస్తాయి.

బైబిలులో మనము ఏదైతే చదువుతామో దానిని గూర్చిన సమాచారము ఈ నాలుగు ప్రశ్నలలో మనకు కనబడుతుంది:

1. దేవుని స్వబావము మరియు ఆయన గుణలక్షణాలు
2. మానవ స్వబావము మరియు వారి గుణలక్షణాలు
3. క్రియపూర్వక విధేయత
   ("ఆలస్యపు విధేయత కూడా అవిధేయతే"అని మనం పిల్లలకు చెప్తాము")
4. ఈ సమాచారమును అందించుటలోని ఉద్ధేశము.
   ఇట్టి సమాచారము ఫలానవారికి అవసరమని, నీకు తెలియచేయగలవారెవరు?

| **నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు** |
|---|
| 1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది? |
| 2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది? |
| 3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది? |
| 4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి? |

**ఇది నీకును ఉద్దేశించబడింది......**

స్త్రీ పురుషులిద్దరూ సువార్త పరిచర్యలో ఏ విధంగా కలిసి పనచేయవచ్చో అనే సత్యాన్ని, యేసుక్రీస్తును నమ్ముకొని దేవుని వాక్యానుసారముగా జీవించగోరుచున్నవారికి తెలియచేసి వారిని ప్రోత్సహించుటకే ఈ "భుజం నుండి భుజం" అనే కార్యక్రమము ఏర్పాటుచేయబడింది.

మా ప్రేక్షకులు ఎవరనగా:..

- **శిష్యులను తయారుచేయువారు / సంఘస్థాపకులు**

సువార్త ఎంత త్వరగా ప్రకటించాలో అందుకు ఎంతమంది సేవకులు అవసరమో అనేది మీకు తెలుసు. పరిచర్యలో స్త్రీలకు హద్దులు ఏర్పరచినట్టు **కనిపించే** వేదాంతపరమైన వాక్యసారంశము మీకు అర్థము కావాలి. ప్రియ సహెూదర సహెూదరీలారా, ఇందునిమిత్తమే ఈ ప్రత్యేక పాఠ్యాంశాలు మీకొరకు సిద్ధంచేసాం. ఇవి మీ విశ్వాసమును బలపరిచి మీ సంఘవిస్తీరణకై సహాయపడును గాక!

**➢ వ్యక్తిగతమైన ఆసక్తితో యేసును వెంబడించువారు**

దేవునివాక్యము పట్ల ప్రేమకలిగి యేసును వ్యక్తిగతాసక్తితో వెంబడిస్తు, ఆయన వారి కొరకు సిద్దపరచి నవాటన్నిటిని పొందుకోవాలని ఎవరైతే ఆశిస్తారో అట్టివారు అవసరమై వున్నారు. నీవు స్త్రీ వాదానికి మూలకర్తవు కావు, అధికార దాహం నీలో లేదు. దేవుని దృష్టిలో నీవెంతో విలువైనవాడవు. ఆయన నీకిచ్చిన నాయకత్వపు ఈవులను వాడకొనగోరుచున్నాడు. కాని బైబిలు నుండి నీవు ఈ సత్యాన్ని తెలుసుకొనలేకపోవుచున్నావు.

**➢ సమాజములోని సంఘ నాయకులు**

మీ సంఘములోని సంఘనాయకులు పనిచేయు శక్తి కలిగిన స్త్రీలను గూర్చి బాగాఎరిగినవారై వుంటారు. కావున నీవు స్థిర విశ్వాసమును కలిగి లేఖనాలను అన్వయించుకునేవ్యక్తివిగా వుండాలి. అట్టి నాయకులను బలపరచి సాగనంపుటకు "భుజం నుండి భుజం" కార్యక్రమము నీకెంతో సహాయపడుతుంది.

**➢ కోపావేశముగల స్త్రీ పురుషులు కాదు**

దేవుని పవిత్రతను ఉల్లంఘించి బైబిలును వారి సొంత దృష్టితో చూచేవారు కాదు. "భుజం నుండి భుజం" స్త్రీ పురుషులను ఎంతగానో గౌరవిస్తుంది. మేము దేవుని పవిత్రతను ఘనపరుస్తాము. మానవాభివృద్ధి కొరకు దేవుడు మార్గమును ఏర్పాటుచేసాడు గనుక మేము దేవుని అధికారమునకు సంపూర్ణముగా లోబడుచూ ఆ మార్గపు సరిహద్దులను విస్తరంపచేసేవారముగా వుంటాము.

**➢ సంఘములో స్త్రీ నాయకత్వాన్ని వ్యతిరేకించువారికి దూరం**

ఇతర విశ్వాసులపై నేరారోపణకు దారితీసే బహిరంగ చర్చలకు "భుజం నుండి భుజం' దూరముగా వుంటుంది. నేరారోపణకై నీవు వేచివుంటే నీతో మేము కార్యాన్ని తలపెట్టము. క్రీస్తువలె నీవు

ఇతరులను మార్చుటకై నీవు ఇష్టపడుచున్నట్లయితే మేము నిన్ను అభినందిస్తున్నాము! మేము మా లక్ష్యాలలో కొన్నింటిని, క్రీస్తుపట్ల బైబిలుపట్ల మాకున్న ప్రేమను, మేము ఎరుర్కొనుచున్న కొన్ని భయాలను మీతో పంచుకున్నాము. ఈ పాఠ్యాంశాల ద్వారా మీకు సంపూర్ణానందము దొరకాలని

ప్రార్థిస్తు  న్నాము. ఇవి మీకు, మీ కుటుంబాలకు, మీ సంఘాలకు, మీ అనుబంధ సంస్థలకు, మీ సమూహ  మంతటికిని దీవెనకరముగా వుండాలని ప్రార్థించుచున్నాము.

“గడ్డి యెండిపోవును దాని పువ్వు వాడిపోవును మన దేవుని వాక్యము నిత్యము నిలుచును” అని ప్రవక్తయైన యెషయా అంటున్నాడు.

**కాబట్టి దేవుని వాక్యమునకు లోబడుతూ దానితో కలిసి పరుగెత్తుదాం!**

**ఐదు కుటుంబాల అవలోకనం - దృశ్యరూపక సూచన**



సమస్తజనులతో ముడిపడివున్న గొప్పఆజ్ఞను సంపూర్తి చేయుటకు సదూరమైన మన పరుగును వేగవంతము చేద్దాం. మానవ కాలమానంలో స్త్రీ పురుషలు  ఒకరితో ఒకరు మరియు దేవునితో ఏ విధంగా కలిసి జీవించారో  తెలియచేసే కాలక్రమ పటాన్ని ఇక్కడ గమనించండి. వీటిని మనము ఐదుకుటుంబ విభాగాలుగా విభజించాము.

ఇక్కడ కుటుంబమని పేర్కొనుటలో-   స్త్రీ పురుషులు, వివాహితులు, అవివాహితులు, విధవరాళ్లు, మరియు అన్ని వయస్సులకు చెందినవారై వున్నారు. ఇందులో **నీవు** కూడా వున్నావు. బైబిలు, కుటుంబవ్యవస్థను గూర్చి సృష్టి మొదలుకొని పరలోకములో జరిగే వివాహము వరకు బహు ధారాళముగా తెలియచేయుచున్నది. అపోస్తలుడైన పౌలు ప్రపంచవ్యాప్తమైన కుటుంబము కొరకు ప్రవచనాత్మక ప్రార్థన చేసాడు:

"ఈ హేతువుచేత పరలోకమందును, భూమిమీదను ఉన్న ప్రతి కుటుంబము
ఏ తండ్రిని బట్టి కుటుంబమని పిలువబడుచున్నదో ఆ తండ్రి యెదుట
నేను మోకాళ్లూని మీరు అంతరంగ పురుషునియందు శక్తికలిగి
ఆయన ఆత్మవలన బలపరచబడునట్లుగాను,

క్రీస్తు మీ హృదయములలో విశ్వాసముద్వారా నివసించునట్లుగాను, తన మహిమైశ్వర్యము చొప్పున
మీకు దయచేయవలెననియు.. ప్రార్థించుచున్నాను" (ఎఫెసీ. 3:14-17).

ఈ ఐదు రకాల కుటుంబ పరిశీలన దేవుని హృదయము ఆయన ఉద్దేశము ఎలాంటిదో అలాగే మానవ పాపము వారి అవసరత ఎలాంటిదో అనేది బహు స్పష్టముగా తెలియచేస్తుంది. ప్రారంభ సృష్టి నందును మరియు భవిష్యత్తులోని నిత్యత్వము నందును మానవులపట్ల దేవునికున్న పరిపూర్ణ ప్రణాళిక ఎలాంటిదో అనేది ఈ మొదటి ఆదర్శ కుటుంబము మరియు చివరిలో కనిపించే నిత్య కుటుంబము తెలియచేయుచున్నది. మధ్యలో వున్న విమోచింపబడిన కుటుంబము సమస్త మానవ చరిత్రకు కేంద్రబిందువుగా వున్న క్రీస్తు సిలువను సూచించుచున్నది. మెరుస్తున్న పర్వత శిఖరాలు దేవుని పరిశుద్ధతకు ముంగుర్తులుగా వున్నాయి. కొండ పైభాగాలు లక్ష్యాలనుగూర్చి మార్గదర్శకాలను గూర్చి జ్ఞాపకముంచుకొనవలసిన ప్రమాణాలనుగూర్చి తెలియచేయుచున్నాయి. పతనమైన రెండవ

కుటుంబము మరియు విస్తరించిన నాల్గవ కుటుంబము మన సాంప్రదాయక పాపమును గూర్చి క్రీస్తు యొక్క గొప్పఆజ్ఞను నెరవేర్చుటను గూర్చియు  తెలియచేయుచున్నాయి. క్రింద కనబడే లోయలు, చెడును మోసాలను అనుమానాలను జయించుటకు ప్రయాసపడుచున్న స్త్రీ పురుషుల కాలమానమునకు గుర్తుగా వున్నది.

ఒకవేళ మనము ఇంకను పాపము మరణము అనే లోయలో వుండి క్రీస్తుతో పరుగెత్తాలనే ఆశ వున్నట్లయితే, మన దృష్టిని దేవుని వాస్తవ ఉద్దేశ్యముపై,  త్యాగపూరితమైన ఆయన బలియాగముపై, ఆయన నిత్యసన్నిధిలో దొరికే జీవముపై తప్పక నిలపాలి.

# ఆదర్శవంతమైన కుటుంబము

ఆదర్శ కుటుంబమును గూర్చి జాగ్రత్తగా గుర్తుపెట్టుకొనండి:
దేవుడు మొట్టమొదటి స్త్రీ పురుషులను తన స్వారూప్యమందు సృష్టించాడు. ఈ మొదటి కుటుంబము ద్వారా దేవుడు ఉద్దేశము ఎలాంటిదో ఆయన మనస్సు ఎలాంటిదో బయలుపరచబడింది. ఈ స్త్రీ పురుషులిద్దరూ గౌరవ అవమానములను మరియు మేలు కీడులను ఎంచుకొనుటలో స్థిరబుద్ధిని కలిగి పాపరహితులుగా జీవించారు. వారు తమలోతామును ఒకరిపట్లఒకరును దేవునితోను సృష్టి విషయములోను సంపూర్ణ ఐక్యత కలిగి జీవించారు. దేవుడు నిజంగా ఆశించిన ఆ కుటుంబమును గూర్చి నీవు ఎప్పుడైన ఆలోచించావా?... **ఆ కుటుంబము ఇదే!**

## అంతిమ లక్ష్యమేమిటి?

**Key Term τέλος**

***telos* = ultimate goal, destination, last**

**లోకముపట్ల యేసు మనస్సు!** మనము ముగింపును (టెలోస్) మనస్సులో వుంచకోవాలి. యేసు ఈ భూమిమీద వున్నప్పుడు, తన శిష్యులు పరిశుద్ధాత్మతో నింపబడి వారికప్పగింపబడిన సమస్త జనులను శిష్యులను చేయుటను గూర్చిన పనిని గొప్ప కార్యముల ద్వారా సంపూర్ణము (టెలోస్) చేయునట్లు వారికి సాధికారము నిచ్చాడు (అ.పో. 1:8). దేవుడు ఈ వాస్తవికతను గూర్చి (యోవేలు 2:28-29)లో వాగ్ధానము చేసాడు.

"తరువాత నేను సర్వజనులమీద నా ఆత్మను కుమ్మరింతును. మీ కుమారులును మీ కుమార్తెలును ప్రవచనములు చెప్పుదురు .... ఆ దినములలో నేను పనివారిమీదను పనికత్తెలమీదను నా ఆత్మను కుమ్మరింతును" (యోవేలు 2:28-29)

### "నీవు మోటరు వాహనాన్ని ఒక పెడల్‌పై కాక రెండుపెడల్స్‌పై తోలితే అది నీకెంతో సులువుగా వుంటుంది"

### స్త్రీ పురుషుల మధ్య వున్న సంబంధాన్ని అర్థము చేసకొనుటకైన ఈ "ఐదు కుటుంబాల" నమూనాను పరిశీలించండి!

1) **ఆదర్శ కుటుంబము** - ఆదియందు దేవుడు తన పరిపూర్ణ ప్రణాళికను బయలుపరిచాడు. ప్రక్క ప్రక్కనే, భుజం నుండి భుజం వలె ఒక స్త్రీ ఒక పురుషుడు నిర్మించబడ్డారు. ఇద్దరూ పరిశుద్ధులుగాను పాపరహితులుగాను గౌరవనీయులుగాను వుండి సమస్త సృష్టిని పరిపాలించుటకును ఫలించి దానిని నిండించుటకును ఆదేశించబడినారు.

2) **పడిపోయిన కుటుంబము** - దేవుని శత్రువైన సాతాను మోసపూరితమైన కుయిక్తితో మొదటి స్త్రీ పురుషులను పడగొట్టాడు. పాపము లోకములోనికి ప్రవేశించి వ్యాధిని బాధను అవమానమును భయమును మరణమును తీసుకొచ్చింది. పతనమైన ఆనాటి లోక ప్రభావమును నేటికిని ప్రతిజాతి మనుస్యులు అనుభవించుచున్నారు. దేవుడు స్త్రీ పురుషుల మధ్య ఏర్పరచిన శ్రేష్టమైన అవినాభావ సహవాసం విచ్ఛిన్నమై పోయింది.

3) **విమోచింపబడిన కుటుంబము** - యేసుక్రీస్తు మరణ పునరుత్థానములు సమస్త స్త్రీ పురుషులలో ఒక నూతన జీవాన్ని తీసుకొచ్చింది. క్షమాపణ నొందిన ప్రజలు తారతమ్యములతో

కూడిన సాంప్రదాయాలకు అతీతముగా జీవిస్తారు. క్రీస్తునందు స్త్రీ పురుషులిద్దరు ప్రేమాధిక్యత లలో మరలా సమాంతరస్తితికి తేబడి దేవుని రాజ్యవారసులుగాను పరిశుద్ధాతచేత కృపనొందిన వారుగాను బ్రతుకుతారు.

4) **విస్తరించిన కుటుంబము** - కేవలం మనం ఆశీర్వదించబడితే చాలు అని మనము అనుకోనము. క్రీస్తును వెంబడించేవారు లోకానికి ఆశీర్వాదకరముగా వుంటారు. భూదిగంత ముల వరకు సాక్ష్యులుగా వుంటూ సమస్త జనులను శిష్యులనుగా చేయమని, క్రీస్తు తనను వెంబడించువారికి ఆదేశాలిచ్చాడు.

5) **నిత్య కుటుంబము** - కుటుంబ విషయమైన దేవుని ప్రారంభ సంకల్పం గుర్తింపులోనికి తేబడి నిత్యత్వంలో వేడుక జరుపుకుంటుంది. అది గౌరవప్రదమైన పరిశుద్ధ బాంధవ్యాలతో నిండి వుంటుంది.

## దైవ స్వభావమే అంతిమ లక్ష్యం

**దైవభక్తి మరియు వర్గాలను గూర్చిన అద్యయనం:**

- **దేవుని స్వభావము** - ప్రతిది కూడా చివరికి (టెలాస్) దేవుని స్వాభావిక లక్షణములలోనికి తీసుకురాబడుతుంది. ఇదిగాక మరో పునాది ఏదిలేదు. సమస్త విశ్వాస ప్రవర్తనలు దేవుని పరిశుద్ధ ప్రమాణిక లోనికి చేర్చబడుతాయి. మిగిలినవన్నియు గతించిపోతాయి.
- **దేవుని రాజ్యము** - దేవుని రాజ్యమే యేసుక్రీస్తు యొక్క ముఖ్య సందేశము. ప్రతి జీవరాశిలో కనిపించే దేవుని గుణలక్షణాలు ఆయన రాజ్యాధిపత్యాన్ని సూచిస్తుంది. ఒకరోజు లోక రాజ్యా లన్నియు గతించిపోతాయి. చివరికి దేవుని రాజ్యము మాత్రమే నిరంతరము నిలిచివుంటుంది.
- **దేవుని పరచర్య** - సమస్తజనులు ఆయనయందు విశ్వాసముంచి, మహిమలో ఆయనను ఆరాధించేవారుగా వుండాలని దేవుడు కోరుచున్నాడు. యేసు నామమెరుగని వివిధ వర్గాల ప్రజలు కోట్ల సంఖ్యలో వున్నారు. సమస్త ప్రజలకు యేసును గూర్చిన సువార్త అందించ వలసిన అవసరమున్నది.

- **దేవుని పరిచారకులు** - దేవుని రాజ్యవ్యాప్తికైన పరిచర్యను సంపూర్తిగా జరిగించుటకు అసంఖ్యాకులైన సేవకులు అవసరమైయున్నారు. సమస్త జనులకు మరి ముఖ్యముగా సువార్త బొత్తిగా అందని ప్రజలయొద్దకు, దేవుని సేవకులను సిద్దపరిచి వారిని విస్తరింపచేసి సాగనంపు నిమిత్తమై ఈ కార్యక్రమము ఏర్పాటుచేయబడింది.

**బలమైన పునాదులు**

బైబిలులోని ప్రతి లేఖనము అధికారపూర్వకమైనదై బోధించుటకను తప్పుదిద్దుటకును ప్రయోజన కరముగా వున్నది. దేవుని వాక్యములో చెప్పబడిన ఆయనస్వభావము మరియు ఆయన రాజ్యమందు స్త్రీ పురుషులకున్న సంబంధ బాంధవ్యాలు ఎంత గొప్పవో మనము తప్పక గుర్తించాలి. స్త్రీలలో హక్కుల కొరకైన ఆలోచనలు, పురుషులలో స్థాయిల కొరకైన తలంపులు పరిష్కారమార్గాలు కావు. విశ్వవ్యాప్తమైన దేవుని పరిచర్యను సంపూర్తి (టెలొస్) చేయుటకు, దేవుని గుణలక్షణాలను ఆయన రాజ్యమును పరిచర్యను ప్రతిఫలింపచేసే పనివారిని కనుగొని వారిని వ్యాపింపచేసేవారముగా వుండాలి.

**ముగింపు**

ముగింపులో (టెలొస్), మీ మనో నేత్రాలు వెలిగించబడాలని దేవుని పరిచర్య సంపూర్ణముగా (టెలొస్) జరిగించబడాలని ప్రార్థించుచున్నాము.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

## దేవుడు స్త్రీయా పురుషుడా లేక రెండూనా లేకుంటే ఏదికాదా?

**దేవుడు స్త్రీ కాదు పురుషుడు కాదు!**

Key Term **Aββα**
Daddy, Papa

దేవుడు పాతనిబంధన దినాలలో వున్న కనానీయుల దేవుతలు, భారతదేశములో వున్న హిందూమత దేవుళ్లు, గిరిజనలు కొలిచే దేవతలు, నేడు ఆధునికముగా పూజింపబడే పూర్వీకులు దేవతలు వంటి వాడు కాడు. దేవుడు లింగబేధమునకు అతీతుడు. దేవుడు పొడవటి గడ్డముగల వృద్ధుడని ఆయన కాళ్లు చేతులకు పది వ్రేళ్లు వుంటాయని క్రైస్తవులు నమ్మరు. దేవునికి స్త్రీ అవయమవముల వంటి శరీరము వుండదనేది ముమ్మాటికి వాస్తవం. యోహాను 4:24లో యేసు దీనిని గూర్చి "దేవుడు ఆత్మ" అని ఎంతో స్పష్టత నిచ్చాడు. వాక్యము శరీరాన్ని ధరించినప్పుడు యేసు పురుష రూపాన్ని కలిగి వున్నాడు. ఏదిఏమైనప్పటికి ఆయన నిత్యుడైయున్నాడు. త్రిత్వములో వున్న దేవుడు లింగబేధము లేనివాడై వున్నాడు.

**యేసు ఎందుకు దేవునిని 'తండ్రీ' అని సంబోధించాడు?**

యేసు దేవునిని తండ్రీ అని పిలుచుటలో దేవుడు తన ప్రజలతో కలిగివున్న కుటుంబ సంబంధము ప్రేమ సన్నిహిత సాంగత్యమును ఋజువుచేసేదిగా వున్నది. యేసు ఈ భూమిమీదికి వచ్చినప్పుడు దేవుని పట్ల గౌరపదమైన యూదా ప్రజలు కనీసం ఆయన నామమును నుచ్చరించుటకైనను వ్రాయు టకైనను సాహసించేవారు కాదు. దేవుడు సమీపముగాను అందుబాటులోను వుండేవాడని యూదా బోధకులు బోధించేవారు కాదు. అయితే ఆదికాండము 2వ అధ్యాయములో దేవుడు వారితో కూడా మాట్లాడేవాడుగా నడిచేవాడుగా వుండుటలో అర్థమేమిటి! యేసు దేవునిని తండ్రీ అని పిలుచుటలో ఆయన పురుషుడని చూపించుటకు కాదు గాని దేవుడు వారికి సన్నిహితుడుగాను సమీపముగాను అట్టి సంబంధము వారితో కలిగివున్నాడని ప్రజలు తెలుసుకొనగోరాడు.

దేవునికి స్త్రీ పురుషుల పదజాలము వాడబడినట్టు లేఖనాలు సెలవిస్తున్నాయి. ఎందుకంటే ప్రజలు దేవునిని సరైన విధానములో అర్థము చేసికొనునట్లు సమాంతర లక్షణాలుగల రూపక లంకారపదాలు వాడబడ్డాయి. దేవుని స్త్రీ పురుషుల క్రియలను గూర్చి (ద్వితీయోపదేశ కాండము 32:18)గమనించండి. "నిన్ను పుట్టించిన ఆశ్రయదుర్గమును విసర్జించితివి. నిన్ను కనిన దేవుని మరచితివి" దేవుడు లింగబేధమునకు అతీతుడై యున్నాడు. అయితే స్త్రీ పురుషుల లక్షణాంశాలు ఆయనయందు ప్రతిఫలించేవిగా వున్నాయి!

**దేవునిని పురుషత్వములో చూపించే వచనాలు:**

- “నీవు నా తండ్రివి నా రక్షణ దుర్గము అని అతడు నాకు మొఱ్ఱపెట్టును” (కీర్తనలు 89:26)
- “మాకు తండ్రివి నీవే ......యెహోవా, నీవే మా తండ్రివి. అనాది కాలము నుండి మా విమోచకుడని నీకు పేరే గదా” (యెషయా 63:16)

**దేవునిని స్త్రీ స్వాభావికముగా చూపించే వచనాలు:**

- “ఒకని తల్లి వానిని ఆదరించునట్లు నేను మిమ్మును ఆదరించెదను” (యెషయా 66:13)
- “కోడి తన పిల్లలను రెక్కల క్రింద ఏలాగు చేర్చుకొనునో అలాగే నేనును మీ పిల్లలను ఎన్నోమారులు చేర్చుకొనవలెనని యుంటిని” (మత్తయి 23:37)

**దేవునిని మనము అమ్మా అని పిలవాలా?**

దేవునిని మనము తల్లివలె తలంచకపోతే, దేవుడు ఆ విధంగా బాధ పడుతున్నాడనే సత్యము మనకు అర్థము కాదు. తల్లి దండ్రులలో కనిపించే శ్రేష్ఠమైన గుణలక్షణాలు దేవుని గుణలక్ష ణాలను ప్రతిఫలింపచేసేవిగా వున్నాయి. ప్రజలు దేవునిని తండ్రీ అని పిలిచినప్పటికి ఆయనలో ఏ విధమైన మార్పులు వుండవు. ఆయన పురుషత్వమునకు అతీతుడు. ఒకవేళ ప్రజలు దేవునిని తల్లి అని పిలిచినా ఆయనలో ఎట్టి మార్పు వుండదు, ఆయన స్త్రీ తత్వమునకు అతీతుడు. దేవుడు లింగబేధమునకు వేరై ఆత్మస్వరూపిగా ఉన్నాడు. పై ఉదహరణలను గమనించండి. దేవుడు తండ్రిగా పిలువబడేది నామవాచకముగా వున్నది. తల్లిగా పిలువబడుటలో (వంటి, వలె) అనుకరణగా వున్నది. దేవుడు స్త్రీగా లేక పురుషుడుగా కాకపోయినప్పటికి యేసు దేవునిని తండ్రీగా పిలిచిన మాదిరిని మనము గౌరవించవలసినవారమై వున్నాము. “నేనును నా తండ్రియే ఏకమైయున్నాము” అని యేసు చెప్పిన మాట ఎలాంటిదో ఊహించగలరా? ఆయన తన శిష్యులకు బోధించుచూ “పరలోకమందున్న మా తల్లి”.... అని ప్రార్థించమని చెప్పాడా? అదెంతో కలవరపరిచేదిగా వుంటుంది. భాష్యం విషయమై యేసు ఒక పరిమితిని అనుసరించాడని మరచి పోకండి.

**ముగింపు**

దేవుడు తన ప్రజలతో నడవాలని, వారితో సహవాసం చేయాలని, మన అవసరతలు వ్యక్తిగత విషయాలను తెలుసుకోవాలని కోరుచున్నాడు. దేవుడు తన్నుతాను లోకానికి బయలుపరచు కొనుటలో భాషను ఒక ప్రయోగ సాధనముగా వాడుకున్నాడు. కాని దానిని అర్థం చేసికొనక పోవుట వలన దేవుని శక్తియు ప్రేమయు కనమరుగైనాయి. అయితే యేసు దేవుని పరిశుద్ధతను గూర్చి, ఆయన ప్రత్యేఖతను గూర్చి బయలుపరిచాడు. దేవుడు మనతో వ్యక్తిగతముగా ఎల్లప్పుడు ఉండువాడు. కావున మనము సంతోషించి ఆనందించాలి!

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

## దేవుని స్వరూపమందు సృజింపబడినవారెవరు? పురుషుడా, స్త్రీయా లేక ఇద్దరా?

స్త్రీ పురుషులిద్దరూ దేవుని స్వరూపమందు సృజింపబడ్డారు. దేవునిద్వారా సృష్టింపబడిన స్త్రీ పురుషులు దేవునికి అతీతమైనవారు కారు. దేవుని సృజనాత్మక ముద్ర మనమీద కూడా వున్నది. ప్రతి మనిషికి సృష్టికర్తయైన దేవుని స్వాభావిక విలువలు ఇవ్వబడ్డాయి.

Key Term

***imago Dei***

Latin for "image of God"

ఈ అర్హతను మనము సంపాదించుకున్నది కాదు. పుట్టుక సమయములో బాల బాలికలకు దేవుడు తన స్వరూపమును ముద్రించే ప్రయత్నం చేయడు. వారి గర్భధారణలోనే ప్రతి బిడ్డకు దేవునియొక్క స్వరూపము ముందుగానే ముద్రించబడి వుంటుంది.

ఆదికాండము 1:27లో..

"దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను,
దేవుని స్వరూపమందు వానిని సృజించెను,
స్త్రీనిగాను పురుషునిగాను వారిని సృజించెను" చెప్పబడింది.

**సృష్టియొక్క పర్వత శిఖరము!**

దేవుని సృష్టిలో స్త్రీ పురుషులు అద్భుతమైన కిరీటము వంటి వారు. దేవుడు ఆదికాండము 1:26 లో అన్నాడు - "దేవుడు మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులను చేయుదము" (సేం = నీడ, ప్రతిబింబము) "మన పోలికచొప్పున" (డిమత్ = పోలిక). మానవులలో తప్ప సృష్టిలో ఇక దేనిలో కూడా దేవుని స్వరూపము లేదు. వారు దేవుని ప్రతిబింబమనుటకు మొదటి సూచన ఏమిటి? ఏలుటకు ..... వారికి అధికారశక్తి ఇవ్వబడింది. స్త్రీ పురుషులు ఒకరినొకరు ఏలుట కాదుగాని ఇద్దరు కలిసి సృష్టిని ఏలాలి. దేవుడు తన స్వరూపాన్ని మానవులకిచ్చుటలో గొప్పగా సంతోషించాడు. అయన ప్రజలను సృష్టించిన తర్వాత "ఇది చాలా మంచిది" అని (ఆదికాండము 1:31) సెలవిచ్చాడు.

**ప్రజలు దేవుని స్వరూపమందు ఏ విధంగా సృష్టింపబడ్డారు?**

దేవుని కాళ్లు చేతులకు పది వ్రేళ్లు వున్నాయా? లేదు! మనము దేవుని స్వరూపమందు సృష్టింప బడుటలో ఆత్మీయపరులముగాను, వివేకముగలవారముగాను, సృజనాత్మకతగలవారముగాను,

సంబంధబాంధవ్యాలు గలవారముగాను, సృష్టిని సంరక్షించేవారముగాను సృజింపబడ్డాం. మనము ప్రేమించే త్యాగంచేసే ఎన్నుకునే సామర్ధ్యతను కలిగివున్నాము. దేవుని సృష్టిని కాపాడుటలో మనము గృహనిర్వాహకులమై యున్నాము. దేవుడు ఎలాగైతే ఏడవదినమున తన సృష్టికార్యములను విరమించాడో, ఆ విధంగా మనము కూడా మన పనిని విరమించుకొనుటకును, విశ్రాంతి తీసికొనుటకును నిగ్రహశక్తిని కలిగివున్నాము.

**మంచి గుణలక్షణాలు దేవుని స్వారూప్యతను చూపించేవిగా వుంటాయి**

దేవుని స్వాభావిక లక్షణాలను స్త్రీ పురుషులిద్దరు కూడా బయలుపరిచేవారుగా వున్నారు. దేవుడు ప్రేమించేవాడుగాను, పెంచిపెద్దచేసేవాడుగాను, సంరక్షించేవాడుగాను, అవసరతలు తీర్చేవాడుగాను వున్నాడు. సహజంగా ఈ కార్యాలు పురుషులు ద్వారా జరిగించబడేవిగా వున్నాయి. ఒక ప్రేమగల తండ్రి తన బిడ్డకు డైపర్ మార్చుట తల్లి ఆ బిడ్డను మృదువుగా లాలించుటనేవి దేవుడు మనలపు పెంచిపోషించుటను సూచించేవిగా వున్నాయి.  నీటిలో మునిగిపోతున్న బిడ్డను కాపాడుటకు తండ్రి ఎలాగు ఆ నీటిలోకి దూకుతాడో, రోడ్డు దాటించే సమయములో తల్లి తన బిడ్డయొక్క చేతిని ఎంత జాగ్రత్తగా పట్టుకుంటుందో అనేవి దేవుని కాపుదలను తెలియచేస్తున్నాయి.

| |
|---|
| Key Term אדם |
| *adam* - mankind, humankind |

మానవ సృష్టిని గూర్చి ఆదికాండము 5:1-2 వివరించుచున్నది:

> "దేవుడు ఆదామును సృజించిన దినమున
> దేవుని పోలికగా అతనిని చేసెను. మగవానిగాను ఆడుదానిగాను వారిని సృజించి
> వారు సృజింపబడిన దినమున వారిని ఆశీర్వదించి వారికి నరులని పేరు పెట్టెను"

ఈ వచనాన్ని బట్టి చూస్తే, ఆదాము అనేది మానవుని మొదటిపేరు కాదని, ఈ పేరులో స్త్రీ పురుషులిద్దరూ కలిసి వున్నారని తెలియచున్నది. వారిద్దరు దేవుని స్వరూపాన్ని కలిగివుండి సమస్త మానవాళికి మూలకారకులుగా వున్నారు.

**ముగింపు**

దేవుడు స్త్రీ పురుషుల నిద్దరిని తన స్వరూపములో సృష్టించాడు. కాబట్టి మనలో స్త్రీ పురుషులిద్ద రిని దేవుని స్వారూప్యము గలవారని విలువగా ఎంచుకుంటు ఒకరినొకరు గౌరవించుకోవాలి. సమస్త ప్రజలలో వున్న ఈ స్వాభావిక విలువలను గుర్తించాలని దేవుడు తన ప్రజలను కోరుచున్నాడు. మనము దీనిని చేసినప్పుడు మన సృష్టికర్తను గౌరవించినవారమవుతాము!

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

## స్త్రీ పురుషులిద్దరూ ఏలికలుగా వుండాలనేది దేవుని ప్రారంభ నిర్ణయమా?

Key Term **them**

plural pronouns and plural verbs

అవును, ఖచ్చితంగా! దేవుడు మొట్టమొదటి స్త్రీ పురుషులను ఆశీర్వదించి వారిని గొప్పచేసి వారకి ఐదు ప్రాముఖ్యమైన ఆజ్ఞలను యిచ్చాడు. ఆదర్శవంతమైన దేవుని పాపరహిత సృష్టిలో, మానవులను ఆశీర్వదించుటలోను వారు ఫలించి భూమిని నిండించి విస్తరించుటలోను ఆయన హృదయము ఎలాంటిదో గ్రహించగలము. మానవులపట్ల దేవుడు పలికిని మొదటి మాటలను  గూర్చి ఆలోచిద్దాము (ఆదికాండము 1:28).

> ''దేవుడు వారిని ఆశీర్వదించెను. ఎట్లనగా,
> మీరు ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోబరుచుకొనుడి.
> సముద్రపు చేపలను ఆకాశపక్షులను భూమిమీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని
> దేవుడు వారితో చెప్పెను''

**ఈ అజ్ఞ కేవలం పురుషునికి మత్రము కాక స్త్రీ పురుషులకిద్దరికి అని మనకెలా తెలుస్తుంది? (క్రియా పదాలు - సర్వనామాలు)**

దేవుడు ఈ సందర్భంలో ఆదేశపూర్వకమైన ఐదు హెబ్రీ పదాలు బహువచనములో వాడాడు గనుక స్త్రీ పురుషులిద్దరూ ఆ ఆజ్ఞలలోను ఆశీర్వాదాలలోను పాలిభాగస్థులై వుండాలనే దేవుని ఉద్దేశము బహు స్పష్టముగా తెలియచున్నది. అంతేగాక 'వారిని' ఆశీర్వదించి... 'వారితో' మాట్లాడెను అను మాటలలో బహువచనము కనిపించుట గమనించండి. దేవుడు ఆదిలోనే స్త్రీ పురుషులిద్దరి మధ్య  శ్రేష్టమైన శక్తివంతమైన భాగస్వామ్యాన్ని ఏర్పాటుచేసాడు.

**దేవుడు క్రియాపదాలను సర్వనామములను బహువచనములో వాడాడు.**

**మొదటి ఐదు ఆజ్ఞలు**

ఒకేలా కనిపించే ఈ ఐదు క్రియా పదాలను దేవుడు తనకు ఆపాదించుకోలేదు. ఈ ఆజ్ఞలు మానవులపట్ల దేవునికున్న వ్యూహాత్మక ప్రణాళికను సూచించేవిగా వున్నాయి. దేవుడు ఇద్దరికి కలిపి ఇవి చెప్పాడు గనుక స్త్రీ పురుషులిద్దరు కూడా ఈ ఆజ్ఞలను కలిసి నెరవేర్చవలసినవారై వున్నారు.

1) **పర్వ (ఫలించి)** - దేవుడు మొదటి దంపతులను 'పరస్పర సంతోషమును' అనుభవస్తూ, దైవ స్వరూపాన్ని ప్రతిఫలింపచేసే సంతానోత్పత్తిని వృద్ధిచేయమని ఆదేశించాడు. ఈ సంతానోత్పత్తి కేవలం ఒకరిద్వారా సాధ్యపడదని ప్రతి ఒక్కరికి తెలుసు. ఆ విధంగానే సంఘములో కూడా స్త్రీ పురుషులు ఇద్దరూ 'ఆత్మలను సంపాదించుటలోను', ప్రజలను' దేవుని స్వారూప్యములోనికి' తెచ్చుటలోను, ఇతరులను 'శిష్యులనుగా చేయుట'లోను కలిసి పరిచర్య చేయుట దేవుని ఉద్ధేశమై వున్నది.

2) **రబ్బ (విస్తరించి)** - ఇది స్త్రీ పురుషులందరూ దేవుని సమృద్ధి జీవాన్ని సమస్త జనులకు బహు త్వరగా అందచేయుటకైన ఆదేశం (పొందుకొనుట కాదు విస్తరింపచేయుట). ఫలించుటలో జీవముగల రూపాలు ఏర్పడుతాయి. ఇది అతి త్వరగా (రబ్బ) చేయవల సినదై కార్యమై వున్నది.

3) **మేల్ (నిండించి)** - అనగా 'పొంగిపొర్లుట' 'సమృద్ధి' 'తిరిగి నింపుట'వంటి అర్థాలున్నాయి. స్త్రీ పురుషులందరూ సమాజములోని ప్రతి స్థలమును తన మహిమతో నింపాలని దేవుడు ఉద్దేశించాడు. విద్య, వ్యాపారము, వినోదము, ప్రభుత్వము, ప్రసార మాధ్యమం, ఆరోగ్యసంరక్షణ మొదలైనవి. మనకున్న గుణలక్షణాలు అనుభవాలు ఈవులతో, మానవ సమాజాన్ని ప్రభావితము చేయవలసినవారమై వున్నాము.

4) **కబాష్ (లోబరుచుకొనుట)** - దీనికి జయించుట లేక లోబరుచుకొనుట అనే అర్థాలు న్నాయి. కబాష్ అంటే వ్యవసాయ భూములను, మొరపెట్టే జంతువులను స్వాధీనపరచు కొనట కాదు. దేవుడు ప్రతి శత్రువుపై విజయాన్ని కోరుచున్నాడు. సాతాను క్రియలను లయపరచుటకు యేసు ఈ లోకానికి వచ్చాడు (1యోహాను 3:8). స్త్రీ పురుషులందరూ కలిసి లోకములోని చీకటిని, ప్రతి గందరగోళమును పారద్రోలి దేవుని వెలుగుతోను సమా ధానముతోను లోకమును నింపవలసినవారై వున్నారు.

5) **రద్వ (ఏలుట)** - తన ప్రజలు సమస్త సృష్టిని ఏలుతూ దానిని సంరక్షించాలని దేవుడు కోరుచున్నాడు. ఈ భూమిని ఏలే అధికారమును స్త్రీ పురుషులలో ఒక్కరికే దేవుడు అనుగ్రహించలేదు. ఆదికాండము మొదటి అధ్యాయంలో దేవుడు వారిని కలిసి ఏలమన్నాడే గాని ఒకరినొకరు ఏలమని చెప్పలేదు. దేవుడు మానవాళికి నాయకత్వమును అనుగ్రహించాడు. వారు దేవుని రాజ్యపాలకులుగా ఆయన రాయభారులుగా ఈ సృష్టిని పరిపాలించవలసినవారై వున్నారు.

**ముగింపు**

దేవుడు స్త్రీ పురులిద్దరిని ఆశీర్వదించి వారికి ఆదేశాలిచ్చాడు. ఆయన కేవలం పురుషునికి మాత్రమే అధికారాన్ని పరిమితం చేయలేదు. ఇద్దరు కూడా గొప్ప ఆధిక్యతలను శ్రేష్టమైన ఆదేశాలను అందుకున్నారు. అయితే దేవుడు వారికిచ్చిన ప్రతి ఆజ్ఞను వక్రీకరించి దేవుని బిడ్డలను నాశనము చేయాలని శత్రువు కుట్ర పన్నాడు. కాబట్టి మనమందరము ఐక్యతకలిగి దేవుని హృదయాభిలాషను నెరవేర్చేవారముగా వుండాలి.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

## స్త్రీలు పురుషులకు సహకారులుగా సృష్టించబడ్డారా?

**Key Term**

**עֵזֶר** ***ezer***

**అవును, కాని నువ్వనుకున్నట్లు బహుశ అది కాకపోవచ్చు!**
**(ఆదికాండము 2:20) చెబుతుంది:**

"దేవుడైన యెహోవా, నరుడు ఒంటరిగా నుండుట మంచిది కాదు.
వానికి సాటియైన సహాయము వానికొరకు చేయుదుననుకొనెను"

**కాబట్టి ' సాటియైన' మరియు 'సహాయము' అనే పదాలకు అర్ధమేమిటి?**
సహాయము అనే ఈ పదము "ఎజర్" అనే హీబ్రూ పదము నుండి వచ్చినది. ఈ "ఎజర్"అనే పదము 21 సార్లు పాతనిబంధనలో ప్రయోగించిబడింది. ఇప్పుడొక ముఖ్యమైన ప్రశ్న......

## బైబిలులో ప్రాధమికంగా సహాయపడే వ్యక్తి ఎవరు?
## చాలావరకు ఈ "ఎజర్"అనే పదము ఎవరికి ఎక్కువ మార్లు వాడబడింది?

**21లో 16సార్లు ఈ "ఎజర్" అనే పదము దేవునికి ఆపాదించబడింది.**
శత్రువు నుండి మరణమునుండి మనకు సహాయం చేయువాడు దేవుడే. దేవుడు తన మహోన్నత బలమును సైనికశక్తిని బలహీనులైన తన ప్రియుల (మోషే, దావీదు, ఇశ్రాయేలీయులు) ద్వారా కనపరిచేవాడుగా వున్నాడు. 16 సార్లు దేవుడే (ఎజర్) సహాయకుడుగా పేర్కొనబడినాడు. ఇశ్రాయేలీయులకు సైనిక సంరక్షణ బలము అవసరమైనప్పుడు 3 సార్లు ఈ పదము వాడబడింది. 2 సార్లు స్త్రీని గూర్చి ఆదికాండము 2వ అధ్యాయములో వాడబడింది. పాతనిబంధనలో చెప్పబడిన వాక్యభాగాలన్నిటిని ఈ క్రింది గమనించండి. హెబ్రీ ప్రేక్షకులు ఎజర్ అనే పదము విన్నప్పుడు "రక్షణ దుర్గము" లేక బలహీనుల కొరకు "సహాయమునకై పంపబడిన శక్తి" అనే విషయాలను జ్ఞాపకము చేసుకుంటారు.

## ఎజర్ = బలము

ఎజర్ అనే ఈ పదము జీవనవిధి నిర్వహణ లేదా సహాయకస్తితిని గూర్చిన సందర్భాలలో వాడబడలేదని స్పష్టముగా తెలియచ్చుది. నీవు లెక్కల హొం వర్క్ చేస్తున్నప్పుడు అది నీకు అర్ధము కాకపోతే

నీకంటే తక్కువ తెలిసినవ్యక్తిని సంప్రదిస్తావా? నీపై ఎవరైనా దాడి చేస్తున్నప్పుడు సహాయం కొరకు బలహీనమైనవ్యక్తిని ఆశ్రయిస్తావా? ఎంతమాత్రం కాదు! శక్తిలో సామర్ధ్యతలో నైపుణ్యతలో నీకంటే ఎక్కువున్న వ్యక్తిని ఆశ్రయిస్తావు.

**Key Term**

**כנגד**

***k'negedu***

ఎజర్ దేవుని గుణగణాలను జ్ఞాపకము చేయుచున్నది. దేవుడు రక్షకుడుగాను, సంరక్షకుడుగాను, సహాయకుడుగాను, అపాయం నుండి కాపాడువాడుగాను వున్నాడు. బలహీనులైనవారికి దేవుడు ఘనతను బలమును అనుగ్రహించు వాడుగా వున్నాడు. దేవుడు తన కొరకు వుపయోగించుకొనిన ఈ పదమునే స్త్రీని గూర్చి మాట్లాడే సమయములో వాడాడు!

హెబ్రీభాషలో ఈ పదానికి అనుగుణముగా ***K'NEGEDU*** **"నెజ్‌డు"** అనే మరో పదము వున్నది. 'నెజ్‌డు' అనే ఈపదము 'నెజ్డ్' అనే మూలధాతువు నుండి వచ్చింది. ఈ 'నెజ్డ్' కి "ఎదుట, దృష్టిలో, ఎదురుగా, ప్రతిరూపం వంటి అర్ధాలున్నాయి. పదములో కనిపించే మొదటి అక్షరము 'కె' ని బట్టి "పోలి, వలె, ప్రకారంగా" అనే అర్ధాలు కూడా వస్తున్నాయి. కావున ఎజెర్, ***K'NEGEDU*** ద్వారా కొంతవరకు మార్పుచేయబడి దేవుని సంపూర్ణ అన్యోన్యతను బయలుపరిచింది.

## *K'NEGEDU* = EQUAL, LIKE A MIRROR
## *K'NEGEDU* = అద్దము వంటిది

దేవుడు స్త్రీని సృష్టించి ఆమె పురుషునికి అనుగుణమైన బలమును లేక శక్తిని సమకూర్చేలా వుండనుద్దేశించాడు. వారిద్దరిలో సమాంతరస్తితి అనేది వున్నది. స్త్రీ నాసిరకమైనదిగాను, బలహీనమైన దిగాను, తక్కువస్తితిగలదిగాను, పరిమితమైనదిగాను అధికారములో పురుషుని కంటే తక్కువైనదిగా వున్నట్లు వాక్యభాగాలెక్కడ చెప్పుటలేదు. ప్రపంచవ్యాప్తమైన పరచర్య నిమిత్తము దేవుడు స్త్రీ పురుషు లను ఎంతో శక్తివంతమైన ప్రతిరూపాలుగా సృష్టించాడు.

## “ఎజర్” కు సంబంధించిన పాతనిబంధన వాక్యభాగాలు

దేవునికి సంబంధించిన వాక్యభాగాలు - 16సార్లు:
నిర్గమకాండము 18:14, ద్వితీయో. 33:7, 26, 29; కీర్తనలు 20:2, 33:20, 70:5, 89:19, 115:9, 10, 11; 121:1,2, 124:8, 146:5, హోషేయా 13:9.

దేవునికి సంబంధించని వాక్యభాగాలు - 5సార్లు
ఆదికాండము 2:18, యెషయా 30:5, యెహెజ్కేలు 12:14, దానియేలు 11:34.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అధ్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

## పురుషుడు మొదటిగా సృజింపబడ్డాడు గనుక పురుషులదే ఆదిపత్యమా?

Key Term
**Hebrew Parallelism**

అలాగు కాదు! సృష్టి క్రమము ప్రకారము దేవుడు మొదటిగా పురుషుడ్ని సృష్టించాడు గనుక అతడు నాయకుడుగా వున్నాడు. సృష్టిక్రమాన్నిబట్టి నాయకత్వం ఏర్పడిందా? లేదా సృష్టి కాధాంశములో దేవునికొక ప్రత్యేక ఉద్దేశ్యము వున్నదా? సృష్టిక్రమ సిద్ధాంతములో కొన్ని కారణాలను పరిశీలిద్దాం.

"సృష్టిక్రమము" గూర్చిన చిత్రపటము.
ఈ క్రింది విషయాలలో ఏవైనా ఆదికాండము 1-2 అధ్యాయాలను గూర్చి మాట్లాడుతున్నాయా?




- **మొదటిరూపము** - పురుషుడు స్త్రీ కంటే ముందుగానే సృష్టింపబడినాడు. అయితే అతనికంటే ముందే మొక్కలు జంతువులు (దుమ్ము ధూళి) వంటివి సృష్టింపబడినవి. దీనినిబట్టి సృష్టి క్రమములో మానవుల కంటే ముందే మొక్కలు జంతువులు సృష్టింపబడినాయి గనుక వాటికి మానవులపై ఆధిపత్యం కలదా? లేదు!

- **రెండువరూపము** - సృష్టి క్రమములో రెండవరూపము ప్రకారము స్త్రీ ప్రాముఖ్యమైనదిగా కనబడుచున్నది. అలాగని ఇక్కడ స్త్రీకి ఆదిపత్యము ఇవ్వబడిందా? లేదు!

- **మూడవరూపం** - సృష్టి క్రమములో మూడవరూపము ప్రకారము పురుషులు ఉన్నతస్థాయిలో వున్నారా? దేవుడు పురుషుని తర్వాత స్త్రీని అతనికి సహాయకారిగా యిచ్చాడు. వారిద్దరూ సమాంతరముగా వున్నప్పటికి వారిలో హెచ్చుస్థాయిల విషయమై వ్యత్యాసమున్నదా? లేదు!

సృష్టి క్రమములో తలెత్తిన ప్రశ్నకు జవాబు ఏమిటి?




నదులు, చెట్లు, జంతువులు సాటియైన సహాయం కాదు
4వ రూపము - హీబ్రీ సమాంతర విద్యా విధానము

**హీబ్రూ సమాంతరత** - "మొదటిది చివరిదానితో సమానం"
హెబ్రీ సమాంతరత ఒక విషయాన్ని పలుమార్లు వక్కాణిస్తు మొదటిదానిని చివరిదానితో సమానంగా చేస్తుంది. ఆదికాండము రెండవ అధ్యాయములో దేవుని సమాంతర సృష్టి క్రమము స్త్రీ పురుషులిద్దర్ని సమానత్వంలో చూపించుచున్నది. ఇద్దరు ఆశీర్వదించబడ్డారు, ఇద్దరు బలముగా వున్నారు, ఇద్దరు పవిత్రులుగా వున్నారు, ఇద్దరు స్వారూప్యతగలవారుగా వున్నారు. సృష్టిలో వీరితో సరిపోల్చదగినది ఏదియులేదు. పురుషుని ఒంటరితనాన్ని దేవుడు స్త్రీ ద్వారా భర్తీ చేసాడు. పురుషుడు తనతో సమానురాలుగా వున్న స్త్రీని చూచి ఆనందిస్తూ "నా మాంసములో మాంసము" "నా ఎముకలలో ఎముక" అని సంబోధించాడు.

**ముగింపు**

మొదటివాడు ఎప్పుడు నాయకులు కారు. ఆదికాండము రెండవ అధ్యాయంలోని స్త్రీ పురుషుల సృష్టి, కొండకు రెండు అంచులు సమాంతర పొడువు వలె వున్నది. ఇద్దరూ దేవని స్వరూపమందు సృష్టింప బడి ఆశీర్వాములలోను ఆజ్ఞలలోను బాధ్యతలలోను పాలిభాగస్థులుగా వున్నారు. స్త్రీ మొదటిగా పురుషుని నుండి ఉధ్బవించింది. ఇప్పుడు ప్రతి పురుషుడు స్త్రీ నుండి ఉధ్బవిస్తున్నారు. వాహ్, లోకాశీర్వాదము కొరకై ఎంత అద్భుతమైన దంపతులు సృష్టింపబడ్డారు! ఎవరు ముందో వారికే అధికారం నాయకత్వం అని వాక్యపరిశీలన చేయుట కంటే, శక్తివంతమైన దేవుని సమాంతర రూపకల్పననుబట్టి ఉత్సహించుట మేలు!

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

# పతనమైన

# కుటుంబము

ఈ రోజు పతనమైన మానవ లోకములో పడిపోయిన కుటుంబముగా మనం జీవిస్తున్నాము.
ఇది చాలా దు:ఖకరమైన స్తితి. బైబిలులోని ఆదికాండము 3వ అధ్యాయం
బహు విషాదకరమైన వృత్తాంతముగా వున్నది.
ఇందులో పాపం, మోసం, అవమానం, శిక్ష, కుప్పకూలిపోయిన సంబంధ బాంధవ్యాలు
(వ్యక్తిగతంగా దైవపరంగా ఒకరికొకరిగా). కోల్పోయిన దైవసన్నిధి వంటివి పేర్కొనబడినాయి.
నేడు సమస్త మానవకోటి ఈ పతనావస్థను అనుభవిస్తూ దేవుడు ఆశించిన
ఉత్తమమైనస్తితి నుండి పూర్తిగా దూరమైపోయారు. అపరాధముతోను అవమానముతోను
ఆంధోళనతోను నింపబడిన ఈ లోకంలో విజయమును గూర్చిన నిరీక్షణ కలదా?

## దేవుడు కష్టమును ముళ్లను చెమటను పురుషాధికారమును అనమతింప కోరుచున్నాడా?

**Key Term**

יִמְשָׁל

***yimshal*** **- he will rule**

లేదు! అయితే ఆదికాండము 3:16-19లో దేవుడెందుకు ఇలా ఆజ్ఞాపించాడు?

"..అతడు నిన్ను ఏలును...ప్రయాసముతోనే నీవు బ్రతుకు దినములన్నియు
దాని పంట తిందువు. అది ముండ్ల తుప్పలను గచ్చపొదలను నీకు మొలిపించును.
నీవు నేలకు చేరువరకు నీ ముఖపు చెమట కార్చి ఆహారము తిందువు"

**దేవుడు ఒక పరిస్తితిని అనుమతిస్తే, అది ఎప్పడు అలా వుండాలని కోరుకుంటాడా?**
దేవుడు లోకాన్ని సంపూర్ణ ఐక్యతతో సృష్టించాడు (ఆదికాండము 1-2). ఆదికాండము మూడవ అధ్యాయం పతనమును గూర్చిన అత్యంత విషాధకరమైన కథను వివరిస్తుంది. పాపము దేవుని సృష్టిని వరించి ఆయన బిడ్డలలో భయాన్ని అవమానాన్ని పాపస్వభావాన్ని తీసుకొచ్చింది. పతనమైన మానవ ప్రపంచము ఇక ఎన్నడూ దేవుని స్వారూప్యతను ప్రతిఫలింపనియ్యదు.

## సూచించుటా లేక వివరించుటా?

### ఆదికాండము 3వ అధ్యాయంలో బయలుపరచబడినది ప్రజలపట్ల దేవునికున్న ఉద్దేశమా? లేక పాపముయొక్క ప్రతిఫలమా?

ఆదికాండము 3:14-19లో దేవుడు అనేక విషయాలు ప్రకటించాడు. అయితే అవి ఎందునిమిత్తమో ఒకసారి పరిశీలిద్దాం. ఇక్కడ దేవుడు సూచించుచున్నది తాను కోరుకున్న లోకమును గూర్చియా? లేక పతనమైన లోకముపైకి వచ్చిన ప్రతిఫలమును గూర్చియా? ఉదహరణకి.:

- ముళ్లు మరియు ముళ్లచెట్లు -

దేవుడు ముళ్లను కోరుతున్నాడా లేక వేదనలనుగూర్చి వర్ణిస్తున్నాడా?

- నీ ముఖపు చెమట కార్చి ఆహారము తిందువు -

దేవుడు కోరుచున్నది చెమటనా లేక శ్రమనుగూర్చి వర్ణిస్తున్నాడా?

- వేదనతో పిల్లలు కనుట -

దేవుడు బాధను కోరుతున్నాడా లేక ప్రతిఫలమును గూర్చి వర్ణిస్తున్నాడా?

- భర్తపట్ల స్త్రీకి వాంఛ -

స్త్రీ భర్తనుకోరుట (త్సుక్వ) దేవుని ప్రణాళికనా లేక పతనం యొక్క ప్రతిఫలమా?

- పురుషుడు స్త్రీని ఏలుట -

పురుసుడు స్త్రీని ఏలుట (మషాల్) దేవుని ప్రణాళికా లేక పతనం యొక్క ప్రతిఫలమా?

అవిధేయులపట్ల దేవుడు బాధను ముళ్లను చెమటను కోరినట్లయితే మనము వాటినుండి ఉపశమ నము పొందే అవకాశము వుండివుండేదా? వ్యవసాయకులు ముళ్లను తీయకుండా వాటిని నాటవలసి వచ్చేది. మన పనిలో విశ్రాంతి అనేది లేకుండా నిరంతరము చెమట కారుస్తూ వుండేవారము. స్త్రీలు పిల్లలకు జన్మనిచ్చే సమయంలో (ఆహ్-ఓహ్!) బాధనివారణ మందు, చల్లటి వస్త్రములు, ఆదరణ కరమైన మాటలు వంటివి వుండేవికావు. మన బాధను అధికము చేయుట దేవుని ఉద్దేశమా? ఎంతమాత్రం కానేకాదు!

## మషాల్ - ఏలుట

ప్రారంభములోని దేవుని సంపూర్ణ ప్రణాళికలో ఐదు రకాల పరిణామాలు చోటుచేసుకున్నట్లు ఆదికాం డము 3:14-19 వచనాలు తెలియచేయుచున్నాయి. అయితే కొద్దిమంది బైబిలు బోధకులు చివరి రెండు మాటలైన “స్త్రీకి భర్తపై కలిగే వాంఛ” మరియు “పురుషడు స్త్రీని ఏలుట” వంటివి దేవుని ప్రణాళిక గనుక వాటిని మనము నెరవేర్చవలసినవారమైయున్నాము అంటారు. ఇది ఎంతవరకు వాస్తవం. “““త్సుక్వ” అనే ఈ పదము స్త్రీ తన దృష్టిని దేవునిపైపు నుండి పురుషునివైపునకు త్రిప్పుకుం టుంది అనే భావనను సూచించుచున్నది. (స్త్రీ తన భర్తపట్ల వాంఛ కలిగివుంటుందా? వార్తావాహిణి చూడండి). పురుషుడు స్త్రీని ఏలుట అనేది దేవుని ప్రణాళికలోని  స్త్రీ పురుషులకున్న సమాంతరాధికా రమును మార్చివేసేదిగా వున్నది. ఆదికాండము మొదటి రెండు అధ్యాయాలలో ఒకరిపైఒకరు ఆదిపత్యము కలిగివుండమని ఎక్కడా చెప్పబడలేదుగాని ఇద్దరు కలిసి సృష్టిని ఏలమని చెప్పబడింది (ఆదికాండము 1:28). ఒకరినొకరు ఏలుట అనేది అనేక పాపసంబంధమైన కార్యకలాపాలకు దారి తీసేదిగా వుంటుంది. గర్వము/దూషణ, పితృస్వామ్యం/మాతృస్వామ్యం, మాక్‌వాదం/స్త్రీ వాదం వంటివి ఇందులో చోటుచేసుకునేవిగా వుంటాయి.

**ముగింపు**

ఆదికాండము 3వ అధ్యాయములో పతనమైన మానవలోకమును గూర్చిన పరిణామాలను దేవుడు తెలియచేసాడు. స్త్రీని గూర్చి (త్సుక్వ) పురుషునిగూర్చి (మషాల్) అనేవి లోకములో గొప్ప మార్పును తీసుకురాగల శక్తివంతమైన దేవుని కుటుంబానికి చెందినవి కావు. అవి పతనావస్థలో దేవుని గొప్ప ప్రణాళికను భంగపరిచి స్త్రీ పురుషుల మధ్యనున్న ఐక్యతను తీసివేసిన భయానక విషాదానికి సూచనలు.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అధ్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

## స్త్రీ తన భర్తపట్ల వాంఛ కలిగివుండవలెనా?

**లేదు. ఆదికాండము 3:16లోని సందర్భము అది కాదు. దేవుడు స్త్రీతో అంటున్నాడు:**

Key Term
תשוקה
*t'suqah*

"నీ భర్తయెడల నీకు వాంఛ కలుగును,
అతడు నిన్ను ఏలును"

**ఈ వాంఛ మంచిదేనా? ఇక్కడ వాంఛకు అర్ధము ఏమిటి?**

వాంఛ అనేది హీబ్రూ పదమైన "త్సుక్వ"లో నుండి వచ్చింది. ఈ పదము పాతనిబంధనలో మూడు సార్లు వుపయోగించబడింది. ఆదికాండము 3:16, 4:7 మరియు పరమగీతం 7:10.

## త్సుక్వ = వాంఛ లేక మరలుట

### త్సుక్వ = వాంఛ

నేడు ప్రతి బైబిలు అనువాదములోను వ్యాఖ్యానములోను త్సుక్వ అనేది వాంఛగా తర్జుమా చేయబడి ంది. ఈ వాంఛ అనేది స్త్రీలు వారి భర్తలపై కలిగివుండే ఇంద్రియాలకు సంబంధించినదిగాను లేక వారిని స్వాధీనపరచుకొనుటకైనదిగాను వున్నట్లు నమ్ముతున్నారు.

ఈ త్సుక్వ అనే పదాన్ని 1528 సంవ॥ వరకు ఏ ఒక్కరు కూడా 'కోరిక' 'మోహం' లేక 'నియంత్రణ' వంటి పదముగా తర్జుమా చేయలేదు. అయితే 1528 సంవత్సరములో ఇటలీకి సంబంధించిన ప్యాగ్నినో అనే డొమెనికన్ సన్యాసి త్సుక్వ అనే ఈ హీబ్రూపదానికి 'వాంఛ' లేక 'మోహము' అని అనువాదం చేసాడు. ఇతడు లైంగికసంబంధమైన కామవాంఛను గూర్చి తెలియచేసే యూదుల సాంప్రదాయబోధకు ఎక్కువ ఆకర్షితుడయ్యాడు. దీనిని గూర్చి మరి ఎక్కువగా తెలుసుకొనుటకు, యూదుల టాల్మడ్ నందు హవ్వ విషయమై వ్రాయబడిన 10 శాపములను గూర్చి చదవండి.

Key Term
***apostrophe***
*apo* - from *strophe* - turn

## త్సుక్వ = మరలుట

1528కి ముందు ఈ పదము యొక్క తర్జుమా ఎలాంటిదో మనము పరిశీలించాలి. 12 ప్రాచీన ప్రతులలో★ ఈ త్సుక్వఅనే పదము **"మరలుట"** గా అనువదించబడింది. లాటీన్ తర్జుమాలో "మార్పిడి"గా, సెప్టుజెంట్ (గ్రీకు) తర్జుమాలో 'సంక్షేపము' 'అపో[స్త్రోఫీ)గా అనువాదము చేయబడింది. గ్రీకు లాటిన్ ఈ రెండు తర్జుమాలు కూడా త్సుక్వ అనే పదమునకు వాంఛ లేక నియంత్రణకు బదులు 'మరలుట' అనే పదాన్నే వుపయోగించాయి.

పతానానికి ముందు స్త్రీ యొక్క దృష్టి దేనిపై వుండినది?
పతనం తర్వాత ఆమె దృష్టి దేనిపై మరలింది?

**ఆదికాండము మూడవ అధ్యాయంలో స్త్రీ తన విధేయతాదృష్టిని ఉన్నతస్తితిలో నుండి తక్కువస్తితిలోనికి మరల్చుకొంది. ఆమె తన దృష్టిని దేవునివైపు నుండి మనుష్యునివైపునకు త్రిప్పుకుంది.** నేడు పడిపోయిన మానవ ప్రపంచములో స్త్రీ దేవునికి బదులు మానవునికి భయపడేదిగాను మానవున్నిసేవించేదిగాను ఆశ్రయించేదిగాను వున్నది. ఇట్టి "మలుపు" అనేక దు:ఖకరమైన పరిణామాలకు దారితీసేదిగా వున్నది.

### ముగింపు



కాబట్టి పతనమందు అనేక మర్పులు సంభవించాయి. పాపము కేవలం లోకములో ప్రవేశించుట మాత్రమేగాక అది దేవునితో ప్రజలకున్న సంబంధాలను తెంచివేసింది. అది స్త్రీ పురుషుల మధ్య వున్న సంబంధాన్ని విచ్ఛిన్నం చేసింది. పడిపోయినస్తితిని బట్టి దేవుడు 'త్సుక్వ' పదము నుండి స్త్రీ విషయమైన తన ఉద్దేశమును బయలుపరిచాను. పురుషుని సంతోషపెట్టు నిమిత్తము స్త్రీలు తమ్ముమనుతాము దేవునికి సమర్పించుకొనుటలఎంతో పొరాటాన్ని అనుభవిస్తారు. **నేటికిని విశ్వాసులందరూ తమ దృష్టిని కోరికను లోకమువైపు నుండి దేవునివైపునకు త్రిప్పుటలో గొప్ప పోరాటమును సల్పుతున్నారు.**

**★12 ప్రాచీనప్రతులలో “త్సుక్వ” ను “మరలుట”అను పదముగా అనువాదం చేయబడింది:**
గ్రీకు సెప్టెజంట్, సిరియక్ పెషిట, సమర్టియన్ పెంటెట్యూక్, ఓల్డ్ లాటిన్, సహిడిక్, బొహయిరిక్, ఇధియోపిక్, అరబిక్, అక్యుల గ్రీక్, సిమాకస్ గ్రీక్, థియోడొషన్ గ్రీక్, మరియు లాటిన్ వల్గేట్.
28 వాక్యభాగాలలో 21 వాక్యభాగాలు “త్సుక్వ” ను “మరలుట”అను పదముగా అనువాదం చేయడం జరిగింది.

*ఇంకను అధనపు సమాచారము కొరకు....*
*కత్రిన్ బుష్నల్, వాల్టర్ కైజర్‌ను చూడండి.*

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

## గ్రీకు రోమా యూదా నాగరికతలు కూడా పతనమయినాయా?

అవును. పాపము లోకములోనికి ప్రవేశించినందున ప్రతి నాగరికత పతనావస్థలోనికి చేరుకుంది. పతనమైన ప్రారంభ కుటుంబములో నుండి పాపము అనారోగ్యం అవమానం మరణము అన్ని జాతుల ప్రజలకు సంక్రమించింది. ప్రతి ఒక్కరూ దైవమార్గము నుండి తొలిగిపోయారు.

Key Term
**Biblical Cultures**
Vital to understanding biblical context

గ్రీకు రోమా యూదా నాగరికతలను అర్ధము చేసికొనుట చాలా ప్రాముఖ్యము, ఎందుకంటే అవి లోక చరిత్రను గొప్పగా ప్రభావితము చేసాయి. ఆదిమ సంఘము ఈ నాగరికతల కాలంలోనే పుట్టు కొచ్చింది. ఆనాటి ప్రజలు బైబిలును చక్కగా అర్ధము చేసికొనుటకు సాక్ష్యాధారాలుగా వున్నారు.

### గ్రీకు సమాజము :

స్త్రీల విషయమైన గ్రీకుల అభిప్రాయమేమిటి?

కవులు,, తత్వవేత్తలు, ప్రభుత్వాధికారులు, కల్పితమైన దేవుళ్లు/దేవతలు పాత్రలు, స్త్రీల యొక్క సాధారణ శీలిని చూపించేవిగా వున్నారు.

- దేవుళ్లద్వారా స్త్రీలు శాపమునకు / శిక్షకు గురైనారు గనుక వారు పురుషులకు వేరుగా సృష్టింపబడ్డారని గ్రీకులు బోధిస్తారు.
- స్త్రీలు “లోపభూయిష్టమైన మానవ నమూన” అని “రూపవికృతమైన పురుషులు” అని “రాక్షసత్వమునకు చెందినవారని” అరిస్టాటిల్ బోధించాడు.
- మెండర్ తన వ్రాతలలో “స్త్రీలు అసహ్యకరమైన వర్గానికి చెందినవారని, సమస్త దేవతలచేత ద్వేషింపబడినవారని” వ్రాసాడు.
- “పురుష జీవితాలను నాశనము చేయుటకు స్త్రీలు జన్మించారు” అని ఒరెస్టీస్ పాటలోని పల్లవిలో పాడుతారు.
- “జ్ఞానముగల స్త్రీలు అపాయస్థులు” యురోపీస్ వ్రాసాడు.

## రోమా సామ్రాజ్యం

స్త్రీల విషయమై రోమీయుల అభిప్రాయము ఏమిటి?

రోమీయులు గ్రీకులను జయించి మొదటి శతాబ్ధములో వారిపై ఆధిపత్యము సంపాదించారు. యేసు జన్మించిన సమయంలో వారు పాలస్తీనాను పరిపాలించుచున్నారు.

- రోమా సమాజము గ్రీకుల నుండి అనేకమైన ఆలోచనలను కైవసం చేసుకుంది. వారియొక్క వివాహ దేవత పేరు జ్యునొ. జ్యునొ భర్త ఆమెను భౌతికంగా మోసంచేసి ఎంతగానో వేదించేవాడు. జ్యునొ అవాంఛనీయురాలుగాను ఒత్తిడికి గురైనదిగాను వున్నది.

- రోమీయులకున్న మరో దేవత పేరు వీనస్. ఈమె కామపూరితరాలు, వేశ్యలను కాపాడునది. ఆమె ఎంతో చక్కటిది, కోరదగినది. పురుషులు వేశ్యలవద్దకు వెళ్లుట మేలుకరమని సమాజము భావించేది.

- రోమా స్త్రీలకు వ్యక్తిగత పేర్లు వుండేవికావు. కుమార్తెలు వారి తండ్రులయొక్క పేర్లను స్త్రీలింగ పేర్లగా మార్చుకుని పెట్టుకునేవారు.

- జేష్టకుమార్తె జన్మించిన తర్వాత జన్మించే మరో కుమార్తెను "బహిరంగముగా చంపుటను" రోమా ప్రభుత్వము అనుమతించేది.
- రోమా సంస్కృతి భాగ్యవంతులైన ఉన్నతవర్గాలకు చెందిన స్త్రీలకు గ్రీకుల కంటే మరికొన్ని ఎక్కువ హక్కులను తరచుగా కల్పించేది.

## యూదా సమ్రాజ్యం

స్త్రీల విషయమై యూదా నాయకులు ఏ విధంగా వ్యవహరించేవారు?

అధికారపూర్వకమైన యూదానాయకుల ప్రమాణాలు 'టాల్మడ్' (ధర్మశాస్త్ర వివరణలు) లోను మరి యు మిష్నా (రబ్బీనిక్ సాంప్రదయాలు) లోను  వ్రాయబడివున్నాయి.

- స్త్రీలందరికిని ప్రతినిధిగా వున్న హవ్వ “పది రకాలుగా శపించబడింది”
- “క్రమశిక్షణలేని కుమారుని కలిగివుండుట తండ్రికి ఎంతో అపకీర్తి మరియు కుమార్తె జన్మించినవానికి నష్టము”.
- రబ్బీలు తమ భార్యలను మాంసపుముక్కతో పోల్చుకుంటారు. “పురుషుడు తన భార్యపట్ల తనకిష్టమొచ్చినట్లు ప్రవర్తించవచ్చు.. కటికవాని అంగడి నుండి వచ్చే మాంసమును కాల్చుకొని నైనను ఉప్పువేసికొనినైనను ఉడకబెట్టియైనను ఏ విధంగానైన తినవచ్చు,
- “తోరాలోవున్న మాటలు స్త్రీలకు అందనివ్వక వాటిని కాల్చివేయమని” టాల్మడ్ చెబుతుంది.
- స్త్రీ తన భర్తను కుమారుని సమాజమందిరమునకు పంపించుట ద్వారా తన ఆత్మీయ విధిని నిర్వహించినట్టవుతుంది.

**ముగింపు**

పతనమైన ప్రతి నాగరికతలో కూడా సంబంధ బాంధవ్యాలు తెగిపోయిన స్తితిలోనే వున్నాయి. నీ సొంత జీవితములో నుండి కూడా నీవు అనేక ఉదహారణలను తీసికొనవచ్చును. ప్రతి సమాజము దేవుని ఆదర్శ కుటుంబములో నుండి బొత్తిగా తొలిగిపోయింది. ఇట్టి దుఖముతోను నిరుత్సాహ ముతోను చీకటితోను అన్యాయముతోను నిండుకొనివున్న పాపిష్టి ప్రపంచములో ... యేసు అడుగు పెట్టాడు. దేవునికి స్తోత్రము! యేసు ఈ లోకానికి వచ్చి దీనిని ఒక నూతనత్వముతోను, నూతన గౌరవముతోను, నూతన ప్రమాణములతోను నూతన నిరీక్షణతోను వెలిగించాడు.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అధ్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

# విమోచింపబడిన కుటుంబము

దేవుని అమోఘమైన ప్రణాళిక నుండి వేరుపరచబడి ఆయనకు బహు దూరమైపోయి,
చివరికి పతనావస్థకు చేరుకున్న మనపై దేవుడు దృష్టి వుంచాడు.
దేవుడు తిరిగి మనలను తనవద్దకు తెచ్చుటకు ఒక అద్భుతమైన ప్రణాళికను రూపొందించాడు.
అదేమనగా, యేసుక్రీస్తు యొక్క ఆశ్చర్యకరమైన జన్మ, ఆయన పరిశుద్ధ జీవితం,
త్యాగపూరితమైన ఆయన మరణం, మరణాన్ని గెలిచి తిరిగిలేచిన ఆయన పునరుత్థానము!
ఇవన్నియు దేవుడు తన ప్రజలను ప్రేమిస్తున్నాడనుటకు గొప్ప ఋజువులుగా వున్నాయి.
ఇందునుబట్టి మనము యేసుకు వందనాలు చెల్లిస్తున్నాము. స్త్రీ పురుషులందరూ యేసుక్రీస్తు రక్తమందు
కొనబడుట ద్వారా, మనము దేవునితోను, ఇతరులతోను, దేవుని సృష్టితోను, మనలోమనకును తెగిపోయిన
సంబంధ బాంధవ్యాలన్ని తిరిగి కట్టబడేవిగా వున్నాయి. క్రీస్తునందు పాపము పతనమైంది,
మరణము ఓడిపోయింది. మీరు నేను ఎంతగానో దీవించబడ్డాము.
దేవుని కుటుంబములో చేర్చబడుటకు ద్వారాలు తెరవబడ్డాయి. ఇంతకుమించి మనకు ఇక ఏం కావాలి?

## స్త్రీలపట్ల యేసు ఎలా ప్రవర్తించాడు?

Key Term

**Redeemer**

Jesus bought back God's ideal

ఆయన వారిని ఎంతో విలువైనవారుగాను నమ్మకస్థులైన సహోదరీలుగాను ఎంచుకున్నాడు. దేవుని రాజ్యపరమైన వాస్తవప్రేమతో యూదా సాంప్రదాయానికి భిన్నమైనరీతిలో ఆయన స్త్రీలను ప్రేమిం చాడు, ఆదరించాడు, గౌరవించాడు. ఆయన రక్తము పాపమును జయించి, ఆయన పునరుత్థానము మరణాన్ని ఓడించింది. పతనమైపోయిన మానవాళి నుండి ఒక **విమోచింపబడిన కుటుంబము** ఉద్భవించింది.

## యేసు ముఖ్యమైన మూలరాయి

**యోహాను 4:42**

యేసు బావివద్ద సమరయ స్త్రీతో మాట్లాడాడు. ఆమెతో వేదాంతమును పంచుకున్నాడు. ఆయనే మెస్సీయాయని మొదటిసారిగా తన్నుతాను ఆమెకు బయలుపరుచుకున్నాడు. ‘‘నేనే’’ అనే గంభీర స్వరంతో ఆమెను దర్శించాడు. పిమ్మట ఆమె వెంటనే తన గ్రామానికి గొప్ప సువార్తీకురాలుగా మారిపోయింది. ఈ సందర్భములో యేసు అనేక స్త్రీపరమైన జాతిపరమైన పాపపరమైన సాంప్రదాయ పరమైన అడ్డంకులను, పవిత్రమైన ప్రేమతోను దేవునివాక్యముతోను అధికమించాడు.

**లూకా10:38-42**

మరియ యేసు పాదములవద్ద కూర్చుంది. యూదా సాంప్రదాయం స్త్రీలు ‘‘తోరా’’ను నేర్చుకొనుట నిషేదించింది. మరియ ప్రభువు పాదములయొద్ద కూర్చుండుట శిష్యత్వపుస్థాయిని సూచిస్తున్నది. శిష్యులు తాము నేర్చుకున్నది బోధించాలి. మరియ కూడా బోధకురాలుగా వుండుటకు యేసు పాదములయొద్ద కూర్చుని నేర్చుకొనుట విశేషం!

**లూకా 13:10-17**

సహజంగా సమాజమందిరాలలో స్త్రీలు వెనుకవైపున కూర్చోవాలి. అయితే యేసు ఒక స్త్రీని తన ముందుకు రమ్మని పిలిచాడు. ఆమెవచ్చి స్వస్థపరచబడి ‘‘అబ్రహాము కుమార్తెగా’’ పిలువబడింది. ‘ ‘అబ్రహాము కుమారుడు’’ అనే పదము వాడుకులో వుండేది కాని ‘‘అబ్రహాము కుమార్తె’’ అని ఎన్నడూ వుపయోగించేవారుకాదు. అయితే యేసు ఈ పదజాలముతో ఆ స్త్రీకున్న గొప్పతన్నాన్ని అర్హతను తెలియచేసాడు.

**లూకా 11:17-27**

యేసు  మార్తతో గొప్ప వేదాంతపరమైన విషయాలను లాజర్ మరణ సమయంలో చర్చించాడు. యేసు తానే పునరుత్థానమును జీవమును అనే నమ్మశక్యముకాని గొప్ప సత్యాన్ని తన శిష్యులకు కాక మార్తకు తెలియచేసాడు. ఆ సమయంలో మార్తకూడా పేతురువలె విశ్వాసపూరితమైన మాటలను మాట్లాడింది. దేవుడు కేవలం పురుషులకు మాత్రమేగాక స్త్రీలకుకూడా తన అమూల్యమైన సత్యాలను తెలియచేసేవాడుగా వున్నాడు.

**లూకా 11:27-28**

ఆ సమూహములో అక్కడున్న ఒక స్త్రీ ఆయనను చూచి "నిన్ను మోసిన గర్భమును నీవు కుడిచిన స్తన్యములును ధన్యములైనవి" అని యూదా బోధకుల యొక్క ఆశీర్వచనము పలికింది. అయితే యేసు ఈ సాంప్రదాయక విశ్వాసపు మాటను సరిచేస్తూ.. "దేవుని వాక్యమును విని దానిని గైకొను వారు మరి ధన్యలని" పలికాడు. కేవలం పిల్లలపట్ల శ్రద్ధకలిగిన స్త్రీలు మాత్రమే కాక ప్రతి ఒక్కరూ కూడా దేవుని వాక్యముద్వారా ఆశీర్వదించబడుతారని యేసు ప్రబోధించాడు!

**యేసు తన జీవితములోని**
**నాలుగు ప్రాముఖ్యమైన విషయాలలో స్త్రీలను ఎంతగానో ప్రశంసించాడు:**

**యేసు పుట్టుక -**

మరియ తన్ను గర్భమందు మోసి, జన్మనిచ్చి, శ్రద్ధాసక్తితో పెంచిపెద్ద చేసింది.

**యేసు భూస్థాపన కొరకైన అభిషేకము -**

అత్యంత ఖరీదైన అత్తరుతో ఆయనను అభిషేకించిన స్త్రీ. ఈమె నిత్యము పొగడబడేదిగా వున్నది.

**యేసు మరణము -**

దు:ఖముతో సిలువ వద్ద నిలువబడిన నమ్మకస్థులైన స్త్రీలు.

**యేసు పునరుత్థానము -**

యేసు మృతదేహాన్ని ఘనపరచుటకై సమాధివద్దకు వచ్చిన స్త్రీలు. యేసు తన పునురుత్థాన సందేశాన్ని మగ్దలేనె మరియకు అందించాడు.

**ముగింపు**

యేసు స్త్రీలకు పురషులపై  ఆధిపత్యమివ్వలేదు.  కాని పురుషులతో సమాంతరస్తితిని కల్పించాడు. యేసు, దేవుని గుణలక్షణాలతో కూడిన ఒక నూతన నైతిక సామ్రాజ్యాన్ని స్థాపించాడు. యేసు తన మరణ పునరుత్థానముల ద్వారా “విమోచన కుటుంబానికి” పునర్జీవం పోసాడు.

**నాలుగు ముఖ్యమైన  ప్రశ్నలు**

1. ఈ అధ్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

# యేసు ఎన్నుకున్న పండ్రెండుమంది శిష్యులలో పురుషులే తప్ప ఒక్క స్త్రీ కూడా లేదు ఎందుకు?

**Key Term**
**"The Twelve"**
**Points to Disciples or Tribes or Jesus?**

**సూచన నెరవేర్పు!**

యేసు ఎర్పరుచుకున్న శిష్యులు పురుషులై వుండుటకును, కేవలం పండ్రెండు మందే వుండుటకును, వారుకూడా యూదులై వుండుటకును గల ముఖ్యకారణము:

వారుందరూ " నూతన ఇశ్రాయేలుకు" సూచనగా వున్నారు. ఇట్టి సూచనను నెరవేర్చు నిమిత్తము ఆయన బానిసలలో నుండి, స్త్రీలలోనుండి, అన్యులలోనుండి తన శిష్యులను ఏర్పరచుకొనలేదు. ఇట్టి ఏర్పాటు ప్రేక్షకులకు సమతుల్యమైనదిగా వున్నది. యేసు కావాలనే యూదులలో నుండి పండ్రెండుమంది పురుషులను తనకు శిష్యులనుగా ఏర్పాటుచేసికొని వారు అద్భుతాలు, ఆశ్చర్య కార్యాలు, అరణ్యములో పరలోకపు స్వస్థతలు, కొండమీద ప్రసంగాలు, దురాత్మశక్తులను జయించుట వంటివి అనుభవించేలా చేసాడు. ఈ దృశ్యము మనకు పాతనిబంధనలో 12 గోత్రాల ఇశ్రాయేలు ప్రజలు 40 సంవత్సరాలు అరణ్య ప్రయాణములో దేవుని అద్భుతాలను ఎలా అనుభవించారో అనే వృత్తాంతమును జ్ఞాపకము చేయుచున్నది. ఇట్టి ప్రక్రియలో యేసు తన పరలోకపు దైవత్వాన్ని బయలుపరుస్తూ ఒక నూతన ఇశ్రాయేలును స్థాపించాడు. దానికి ఆయనే నాయకుడుగా వుంటూ వారికి సరిక్రొత్త ఆజ్ఞలను యిచ్చి తన స్వరక్తముతో వారిని నూతన నిబంధనకు వారసులుగా చేసాడు.

**ఆత్మపూర్ణులైన పరిచారకులేగాని అధికారము చెలాయించే సేవకులు కారు**

కేవలం ఆ పండ్రెండు మంది శిషుల్యకే కాక నేడు స్త్రీలు కూడా దేవున కృపావరములతో యేసును సేవించేవారుగా వున్నారు. యేసు తన పండ్రెండుమంది శిష్యులను ఎన్నడూ "సంఘకాపరులు" అని "నాయకులు" అని పిలువలేదు. ఆయన వారిని దాసులని స్నేహితులని పిలిచాడు. అధికారము కొరకు ప్రాకులేడే అన్యులవలె వుండవద్దని ఆయన వారిని హెచ్చరించాడు (మార్కు 10:42-45). పౌలు, సీల, బర్నబా, అంద్రొనికు, యూనియా వలె పండ్రెండు మంది శిష్యులు కూడా అపోస్తలలుగా పిలువబడినారు. (ఒన్ పేజర్ గమనించండి) స్త్రీ నాయకత్వమును గూర్చి బైబిలులో ఎదైనా ఒక మంచి ఉదహరణ చూపించగలవా? యేసు పునరుత్థానమైన 50 రోజులు ఒక గొప్ప సంఘటన జరిగి

ంది. ప్రజలపట్ల దేవునికున్న ప్రణాళిక నెరువేరు నిమిత్తము చరిత్రలో ఒక నూతనమార్పు చోటు చేసుకుంది. ఏమిటది? పెంతెకొస్తు దినమందు పేతురు ప్రవక్తైన యోవేలు యొక్క ప్రవచనా వాక్యమును ఎత్తిపట్టి ప్రబోధించాడు (అపో.కార్య. 2:17-18):

"అంత్యదినములయందు నేను మనుష్యులందరిమీద నా ఆత్మను కుమ్మరించెదను.
మీ కుమారులును మీ కుమార్తెలును ప్రవచించెదరు,
మీ యవ్వనులకు దర్శనములు కలుగును. మీ వృద్ధులు కలలు కందురు.
ఆ దినములలో నా దాసులమీదను నా దాసురాండ్రమీదను
నా ఆత్మను కుమ్మరించెదను గనుక వారు ప్రవిచించెదరు."

ఒక్కసారి విశ్వాసులు పరిశుద్ధాత్మతో నింపబడిన తర్వాత, ఇక సూచికగా వున్న 12 సంఖ్యతో పని లేకుండా పోయింది. పెంతెకొస్తుకు మందు ఇస్కరియోతు యూదా స్థానములో ఇంకొక శిష్యుడు పదకొండుమందితో జత చేయడినాడు. పెంతెకొస్తు తర్వాత యాకోబు చనిపోయినప్పుడు అతను స్థానములో వారు ఎవరిని కలుపుకోలేదు (అపో.12:1-2). ఈ తర్వాత ఎవరు చనిపోయినా వారి స్థానాలు పూరించబడలేదు. పిమ్మట నూతన అధ్యాయము తెరువబడింది, "పురుషలైన పన్నెండు యూదా శిష్యుల" కంటే ప్రారంభ సంఘమందు అత్యంత మహోత్తర దర్శనము చోటుచేసుకుంది!

**శిష్యులైన సమస్త జనులు, యాజకులైన సమస్త విశ్వాసులు**

యేసు యూదా దేశమందు పుట్టాడు, ప్రారంభ శిష్యులు యూదులుగా వున్నారు. అయితే గొప్పఆజ్ఞ మరియు పెంతెకొస్తు నందు జరిగిన కార్యము ప్రపంచ చరిత్రనే మార్చివేసింది. ఇప్పుడు శిష/్యలు ప్రతి దేశమందును వున్నారు. ప్రతి స్థలమందు పరిశుద్ధాత్మ దేవుడు సంఘాన్ని గొప్ప ఉజ్జీవముతో నింపుతున్నాడు. యాజకత్వమనునది గతములో లేవియా గోత్రానికి చెందిన పురుషులకే పరిమితమైంది, కాని ఇప్పుడు క్రీస్తునందలి ప్రతి శిష్యుడు యాజకుడే (1పేతురు 2:4-5).

**"సూచికగా వుండిన 12 సంఖ్య సంపూర్ణమైంది. రాజులైన యాజకసమూహముగా పరిశుద్ధ జనముగా మారిన మనము ఇప్పుడు ప్రపంచమంతటా శిష్యులనుగా చేయుటకు సాగిపోదము"**

**ముగింపు**

నూతన ఇశ్రాయేలు నిర్మాణమునకు సూచికగా యేసు యూదులలో నుండి పన్నెండుమంది పురుషులను తనకు శిష్యులనుగా చేసుకున్నాడు. అట్టి ఇశ్రాయేలునకు యేసు నాయకుడుగా (దేవుడు), రానుండిన పెంతెకొస్తు ఒక నూతన దినముగా వుండెను. ఇప్పుడు పరిశుద్ధాత్మ విశ్వాసులందరిలో నివాసము చేస్తున్నాడు. ఇప్పుడు ఎటువంటి స్త్రీ పురుషుడని, గ్రీసు లేక యూదుడని, దాసుడు లేక స్వతంత్రుడని తారతమ్మం లేకుండా అందరూ యేసును సేవించుటకు అర్హులుగా ఎంచబడినారు.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

## యేసు ఆదర్శ వివాహమును గూర్చి ఎక్కడ పేర్కొన్నాడు?

**Key Term**
**Reference Point**
**Jesus looked to *"the beginning!"***

ప్రారంభము నుండి హీబ్రూ బైబిలులో ఆదర్శ వివాహమును గూర్చి నీకు ఎక్కడైనా చక్కటి ఉదహరణ కనబడుతుందా? అబ్రహాము -శారా, యాకోబు - లేయా / రాహేలు / బిల్హా / జిల్పా ;దావీదు - బత్షెబా ; సొలోమోను - 700 ? లేఖనాలలో ఉత్తమమైన వివాహమును గూర్చి మనము ఎక్కడ కనుగొనగలము? మోషే అనుమతించిన పరిత్యాగపత్రికను గూర్చి పరిసయ్యులు యేసును ప్రశ్నించినప్పుడు ఆయన ఈ విధంగా ఆర్భాటించాడు:

> 'సృజించినవాడు ఆదినుండి వారిని పురుషునిగాను స్త్రీనిగాను సృజించెననియు,
> ఇందు నిమిత్తము పురుషుడు తల్లిదండ్రులను విడిచి తన భార్యను హత్తుకొనును,
> వారిద్దరును ఏక శరీరముగా వుందురని చెప్పెననియు మీరు చదువలేదా?
> కాబట్టి వారికను ఇద్దరుకాక ఏకశరీరముగా ఉన్నారు గనుక దేవుడు జతపరచినవారిని
> మనుష్యుడు వేరుపరచకూడదని చెప్పెను'' (మత్తయి 19:4-8).

యేసు ఇంకను మాట్లాడుతూ....

> 'మీ హృదయ కాఠిన్యమును బట్టి మీ భార్యలను విడనాడ మోషే సెలవిచ్చెను, గాని
> ఆదినుండి ఆలాగా జరుగలేదు''

యేసు ఒకే పదాన్ని రెండుసార్లు సూచిస్తు వాడాడు. ఆదినుండి అనే ఈ మాట పతనావస్థకు చేరిన పాపపు ప్రపంచాన్ని జ్ఞాపకము చేస్తున్నది. పతానానికి ముందు దేవుడు చేసిన మొట్టమొదటి వివాహము ఆయన ప్రణాళికలో నుండి పుట్టుకొచ్చిన ఆదర్శ కుటుంబమని యేసు తెలియ చేస్తున్నాడు. కావున వారిద్దరి విషయములో దేవుని నిర్ణయాత్మక సంకల్పమును గూర్చి మనమ తప్పక ధ్యానించి తెలుసుకోకవాలి. వివిధరకాల అభిప్రాయాలు మన చుట్టూ తిరుగుతున్నాయి గనుక ఈ విషయాన్ని మన మనస్సులో బలముగా ధృఢపరచుకోవాలి.

**బిగ్గరగా కేకలు వేసే నాగదికత**

ఒకవేళ నీ సంస్కృతి అనేక శతాబ్దాలు లేక వేలకొలది సంవత్సరాలకు ముందునుండి వుండవచ్చు. అక్కడున్న స్త్రీ పురుషుల హృదయాలలో దేవుని ప్రమేయంలేని సంప్రాదాయక సిద్ధాంతాలు బలముగా నాటుకొనిపోయి ఇక ఎన్నడూ కూడా మార్పుచెందనివిగా వుండవచ్చు. అందలి స్త్రీ పురుషులు విశ్వసించే ప్రసార మాధ్యమాలు, వినోద వేడుకలు, ఉన్నతవర్గ ఆదిపత్యం వంటివి నీపై సవాలు విసిరేవిగా వుండవచ్చు. ఆకస్మికముగా జరిగే మీలోని ఆ గొప్ప మార్పునుబట్టి స్త్రీ పురుషులు ఒకరినొకరు తృణీకరించుకునే అవకాశము కూడా వుంటుంది. దేవుని ప్రత్యక్షతయందు మీ సమాజము నైతిక విషయములోఒక చిరిగిపోయిన వస్త్రమువలె కనబడుతుంది. నీవు విడిచివచ్చిన బుద్ధిహీన సమాజము, వాస్తవికత లోపించిన సాంప్రదాయ సిద్ధాంతము నిన్ను మరలా వెనకకు లాగినను, కాలక్రమేణ నిరర్ధకత్వము నిన్ను జయింపగోరినా, నీవు నడువలసిని మార్గము ఇదే అని సంస్కృతి నీపై అరులుచాచినా దేవుడు నిన్ను విడిచిపెట్టక నీకు సహాయంచేసి నడిపిస్తాడు. దేవునికి స్తోత్రం!

**యేసు బోధలోని విషయాలు**

దేవుడు మోషే కంటే గొప్ప అధికారము కలిగివున్నాడు. - దేవుని వాస్తవ ప్రణాళిక ముందుగా వచ్చినది, అది ఇంకను నిలిచేవున్నది.

దేవుడు నరులను స్రీనిగా పురుషునిగా చేసాడు. - ప్రతి నాగరికత దేవుని ప్రమాణములకు వ్యతిరేకించేవిగా వున్నాయి.

దేవుని ప్రణాళికలో ఐక్యత ఏకత్వము వున్నవి. - పరిత్యాగపత్రిక వంటి అభ్యాసాలు పాపమును బట్టి కలిగినవేగాని అవి దేవుని చిత్తములో లేవు.

పురుషుడు తన తల్లిని తండ్రిని విడువలెను. - స్త్రీలు వారి తల్లిదండ్రులను విడువలెనని వాక్యభాగము చెప్పుటలేదు.

**ముగింపు**

యేసువలె నీ దృష్టిని దేవుని ఉద్దేశముపైనే వుంచుకొనుము. స్త్రీ పురుషులిద్దరూ ఒకరి వెంట ఒకరు వుంటూ భుజం నుండి భజమునకు భారముమోస్తూ ఐక్యమత్యము కలిగి జీవించాలి. స్త్రీ పురుషు లిద్దరూ ఒకరినొకరు ప్రేమించుకుంటు ఒకే బలాతిశయముతో జీవించాలి. దేవుడు వారికను గ్రహించిన సమాధానము, ఆధిపత్యము, గౌరవము, ఐక్యత, పవిత్రతను కలిసి అనుభవించాలి.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

## యూదులులో పురుషులు తమ్ముని స్త్రీలుగా చేయనందున దేవునిని స్తుతిస్తారా?

అవును, వారు అలా చేస్తారు! యూదులు
ప్రతిరోజు బెరాకాను ప్రార్థిస్తారు. బెరాకా అంటే "స్తోత్రం" అని అర్థము.

**ఇవి ఆ మాటలు:**

Key Term
**_Beraka_** **Blessed**

నీవు నన్ను ఒక అన్యుడుగా చేయనందకు **స్తోత్రం.**
నీవు నన్ను ఒక స్త్రీగా చేయనందుకు **స్తోత్రం.**
నీవు నన్ను చదువురానివ్యక్తిగా (లేక బానిసగా) చేయనందుకు **స్తోత్రం.**

- T. Berakhot 7.16-18

**సువార్త నాగరికతను మారుస్తుంది!**

యూదా సాంప్రదాయ ప్రార్థనలను పౌలు గుర్తెరిగియున్నాడు. యూదులు ప్రతిరోజు నిద్రలేవగానే తాము స్త్రీలుగా అన్యులుగా బానిసలుగా జన్మించనందునుబట్టి దేవునిని స్తుతిస్తారని పౌలుకు తెలుసు. యేసు సువార్తలో వున్న వాస్తవము మరియు క్రీస్తు సమస్తాన్ని ఏ విధంగా మారుస్తుడో అనే సత్యాన్ని పౌలు గ్రహించియున్నాడు. సాంప్రదాయ సిద్ధాంతపరమైన బెరాకాను అనుసరిస్తున్న యూదుల విషయమై పౌలు (గలతీ.26-29)లో ఈ విధంగా వ్రాసాడు:

"యేసుక్రీస్తు నందు మీరందరూ విశ్వాసము వలన దేవుని కుమారులైయున్నారు. క్రీస్తులోనికి బాప్తీస్మము పొందిన మీరందరూ క్రీస్తును ధరించుకొనియున్నారు. ఇందులో **యూదుడని గ్రీసుదేశస్థుడని లేదు, పురుషుడని స్త్రీ అని లేదు. యేసుక్రీస్తునందు మీరందరూ ఏకముగా వున్నారు**. మీరు క్రీస్తు సంబంధులైతే ఆ పక్షమందు అబ్రహాముయొక్క సంతానమైయుండి వాగ్దాన ప్రకారము వారసులైయున్నారు"

**శాశ్వతమైన వారసత్వము**

యూదుల సాంప్రదాయాలు ప్రజలను వారియొక్క జాతిపరమైన, సామాజిక హెూదా, లింగబేధమును బట్టి మనుష్యులను తరగతులుగా విభాగించాయి. యూదులుగా వుండుట గొప్ప స్వాతంత్ర్యానికి సూచన. వారిలో పురుషుడు ఉన్నతశ్రేణికి చెందినవాడు. అన్యులు యూదామతాన్ని అవలంభించుట, బానిసలకు స్వేచ్ఛ లభించుట వంటివి వుండేవి. స్త్రీలెన్నటికి (ఆధునిక వైద్యపరముగాగాని లేక సాంకేతిక విజ్ఞానముద్వారాగాని) పురుషులతో సమానులు కానేరరు. బెరాకా పద్ధతి స్త్రీలను ఎల్లప్పుడు పక్షపాతధోరణిలోనే వుంచేసింది. బెరాకా మార్పును గూర్చిన పౌలు ప్రవచనములో, క్రీస్తుద్వారా తెరువబడిన ప్రవేశ ద్వారమందు అందరూ స్వేచ్ఛాపరులై ఆశార్వాదమునకు అర్హులయ్యారు.

# క్రీస్తునందు కుమారులు వారసులైయున్నారు!

**"కుమారులు" సంపూర్ణ వారసత్వము!**

కుమారులు .... క్రీస్తునందు .. వారసులైయున్నారు. అనే ఈ పదాలు వాక్యభాగమందు మూలపదాలుగా వున్నాయి. పిల్లలుగా (గలతీ. 3:26)లో పిలువబడుతున్న ఈ పదము గ్రీకులో 'కుమారులు'గా (*υìοí*)చెప్పబడింది. దీనిని గూర్చిన స్పష్టత చాలా ప్రాముఖ్యము ఎందుకంటే పౌలు పరిచర్య చేస్తున్న స్థలములో నాగరికతకు సంబంధించిన పరిభాషలో కుమారులకు మాత్రమే సంపూర్ణ వారసత్వము వుంటుందని నమ్ముతారు. జన్మపరమైన జీవనపరమైన స్తితిగతులనుబట్టి కాక కేవలం క్రీస్తునందలి విశ్వాసముద్వారా మాత్రమే విశ్వాసులు "కుమారులుగా" పిలువబడే గొప్ప ఆశీర్వదకరమైన స్తితిలోనికి ప్రవేశిస్తారు. ఆ కుమారత్వములోనే సంపూర్ణ వారసత్వమును గూర్చిన వాగ్ధానము దాగివున్నది.

**క్రీస్తునందు నీవు పొందుకున్న వారసత్వమేమిటి?**

ఆధ్యాత్మిక వారసత్వము ఒక విశ్వాసికి మరొక విశ్వాసికి మధ్య ఎట్టి వ్యత్యాసాన్ని కలిగిస్తుంది? జాతిపరమైన, సామాజికస్థాయిపరమైన, విద్యాపరమైన, ఆర్ధికపరమైన, లింగపరమైన ఇంకా ఎటువంటి వ్యత్యాసాలు క్రీస్తునందలి వారసత్వములో దాగివున్నాయి? **'ఏది లేదు'** అని లేఖనము చెబుతున్నది. మనమందరము పాపక్షమాపణను, రక్షణను, పరిశుద్ధాత్మను, దైవ సహవాసమును, ఆత్మీయ వరాలను, మరియు పరలోక పౌరసత్వమును పొందుకొనియున్నాము.

**ముగింపు**

పౌలు యూదా ప్రార్ధనల మూలాన్ని మార్చివేసి, బెరాకా ఇక ఎన్నడూ వుండకుండా నిర్జీవపరిచాడు. కేవలం యూదులే స్వతంత్రులని వారిలోని పురుషులే ధన్యులనే సిద్ధాంతాన్ని రూపుమాపాడు. సంఘమందు చేర్చబడువారిలో, ఎవరికి ఎటువంటి భౌతికపరమైన సాంప్రదాయపరమైన స్థాయిలు వుండనవసరములేదు. ఇప్పుడు క్రీస్తునందు అందరూ ప్వతంత్రులుగాను, కుమారులుగాను, వారసులుగాను బెరాకా ధన్యులుగాను వున్నారు!

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

# స్త్రీ నాయకత్వమును గూర్చిన ఒక మంచి ఉదహరణ బైబిలులో ఏదైనా చూపించగలవా?

**Key Term**
**Five-fold ministry**
**Ephesians 4:11-12**

చూపించగలను. అవి అనేకమైనవి వున్నాయి! బైబిలులో అనేకమంది స్త్రీలు నాయకులుగా వున్న ఉదహరణలు వున్నాయి. దీనిని గూర్చిన ఒక చిన్న వాక్యభాగమును చూద్దాం, (ఎఫెసీ. 4:11-12)

"పరిచర్య ధర్మమును జరిగించుటకును,
క్రీస్తే కొందరిని అపోస్తులులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను,
కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులనుగాను ఉపదేశకులనుగాను నియమించాడు."

***(A P E P T)***

**సంసిద్ధులుగాచేసే  వరాలు - అట్టి వరాలతో ఇతరులను పరిచర్యకై సిద్ధపరిచే ప్రజలు**
క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకై ఆయన అనుగ్రహించిన సంఘమందలి ఐదు రకాల పరిచర్యలను గూర్చి పౌలు తెలియచేస్తున్నాడు. ఇట్టి వరాలు పొందినవారు క్రీస్తు శరీరము (సంఘము) ద్వారా, లోకమును ప్రభావితము చేయుటకు ఇతరులను నడిపించేవారుగాను, ఇతరులకు బోధించేవారుగాను, ఇతరులకు శిక్షణనిచ్చేవారుగాను వుండి పని చేస్తారు. ఇట్టి పరిచర్యలో అర్హతపొందిన స్త్రీలు ఎవరైనా బైబిలులో వున్నారా? **అనేకులున్నారు!**

## A—Apostles
యూనీయా (రోమా 16:7) పౌలు ఆమెను "అపోస్తులులలో ప్రసిద్ధికెక్కినవారు"అంటున్నాడు. అపోస్తలులు అనగా మిషనరీలుగా పంపబడినవారని అర్థము. (కేవంల పండ్రెడుమంది శిష్యులే కాక ఇందులో పౌలు, సీల, బర్నబా కూడా వున్నారు)

## P—Prophets
ఫిలిప్పు కుమార్తెలు ప్రవచించువారుగా వున్నారు (అపో.కార్య. 21:9),  అన్న (లూకా 2:36), మిర్యాము (నిర్గమ. 15:20) మరియు (యోవేలు 2:28) కూడా చూడండి. దెబోరా (న్యాయాది. 4:4), హుల్దా (2 రాజులు 22:14), యెషయా భార్య (యెషయా 8:3).

## E—Evangelists

మగ్దలేనె మరియ, యోహన్నా, యాకోబు తల్లియైన మరియ (మత్తయి 28:8-10, లూకా 24:9-10, యోహాను 20:17-18) సమరయ స్త్రీ (యోహాను 4:39) సువార్తికులుగా వున్నారు.

## P—Pastors

బైబిలులో స్త్రీ పురుషులెవరు కూడా పాస్టర్ పేరుతో (సంఘకాపరి) పిలువబడలేదు గాని కాపరులుగా పిలువబడినారు. సంఘాన్ని పెంచి పోషించుట వారి బాధ్యతై వున్నది. మొదటి శతాబ్దపు సంఘములో "సీనియర్ పాస్టర్" అనే ఉద్యోగం ఎవరికి లేదు. ఫీబే, క్లోయె, నుంఫా అనే ఈ స్త్రీలు గృహ సంఘాలకు నాయకులుగావుండి వాటిని నడిపించారు.

## T—Teachers

ప్రిస్కిల్ల ఉపదేశకురాలుగా వున్నది (అపో.కార్య. 18:24)

ప్రసిద్ధిగాంచిన ఈ స్త్రీలందరూ ఆదేశించబడ్డారు, ప్రశంశించబడ్డారు. వీరిని యేసు, ఇశ్రాయేలు ప్రజలు, పౌలు, ప్రారంభ సంఘము ఎంతగానో జ్ఞాపకము చేసుకున్నారు అభినందించారు. వీరు (భార్యలుగ, తల్లులుగా)కాక దేవుని సేవకులుగా గ్రంథస్థము చేయబడ్డారు. వీరు దైవ స్వరాన్ని విని పంపబడిన నాయకులుగా వున్నారు. వీరు దేవుని మాటలను తెలియచేసారు, సువార్తను పంచు కున్నారు, కాపరత్వం జరిగించారు, ఆదేశాలను అందించారు.

వీరు, వీరి పరచర్యలు దేవునికి అసంతృప్తిని కలిగించినట్లు పై వాక్యభాగాలలో ఎక్కడ పేర్కొన బడలేదు. దైవభక్తిగల వీరు మౌనులై వుండాలని బైబిలులో ఎక్కడా ఆజ్ఞాపించబడలేదు ఆదేశించబడలేదు. దేవుడు వారిని అపలేదు నిరుత్సాహపరచలేదు.

**నాయకులుగా పిలువబడే మరి కొద్దిమంది స్త్రీలు బైబిలులో (నేడు కూడా) మనకు కనబడుతారు**

- హవ్వ - తన భర్తయైన ఆదాముతోపాటు భూమిని నింపుటలో దానిని ఏలుటలో దేవునిచేత నియమించబడింది (ఆదికాండము 1-2).
- మిర్యాము - అరణ్యములో ఇశ్రాయేలీయులను ఆరాధనలో నడిపించింది (నిర్గమ. 15:20)
- లూదియా - ఈమె ద్వారా యూరప్‌లో సువార్త ద్వారాము తెరువబడింది. యూరప్‌లో సంఘస్థాపన వీరి కుటంబము ద్వారానే ఆరంభించబడింది. (అపో.కార్య. 16)

- ఫీబే - సంఘపరిచారకురాలు (ప్రొస్టెటెస్ = పెద్ద) పిలువబడింది. నాయకత్వములోని ఉన్నతస్తితిని సూచించే పదజాలము ఈమెకు వాడబడింది.
- గొప్పఆజ్ఞకు చెందిన స్త్రీలు - తనయందు విశ్వాసముంచు ప్రతి స్త్రీ కూడా (మత్తయి 28:19) మాటలకు విధేయత చూపించాలని యేసు కోరుచున్నాడు.

దేవుడు తన పరిచర్యలో వుంటూ ఇతరులను పరిచర్యకు సిద్దపరచు స్త్రీల విషయమై సంతోషించే వాడుగా వున్నాడు. స్త్రీ పురుషులిద్దరూ ఏకమనస్సు (భుజం నుండి భుజం) కలిగి దేవుని సేవించుట అనేది ఆయన వాస్తవ సంకల్పమైయున్నది. ఎందుకు అనేకులు దేవుని సేవకుల విషయమై ఒక హద్దు పెట్టేవారుగా వున్నారు? దేవుని ఆత్మల పంటను నియంత్రించువారు ఎట్టి వారైయున్నారు?

**ముగింపు**

దేవుడు ఎల్లప్పుడు ఒకేరీతిగా వుంటాడు. దైవభక్తిగల స్త్రీని దేవుడు వాడుకొనిన ఒక్క ఉదహారణ మనకు బైబిలులో కనిపిస్తే, ఆయన ఇతర దైవభక్తిగల స్త్రీలను కూడా తన పరిచర్యలో వాడుకుంటాడని మనము రూఢిగా విశ్వసించవచ్చు.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

## పరిశుద్ధాత్మ దేవుడు లింగబేధాన్నిబట్టి వరాలిస్తాడా?

Key Term

**χάρισ**

*charis* = grace; *charismata* = graces

**లేదు!** లోకసంబంధమైన మనస్సు కలిగిన ప్రజలు ఇతరులకు నాయకత్వము యిచ్చు విషయములో వారియొక్క తలాంతులను జ్ఞానమును పైరూపాన్ని చూస్తారు. అయితే దేవుడు బాహ్యరూపమునుగాక అంతరంగాన్ని చూస్తాడు. మనుష్యులు వ్యక్తియొక్క వయస్సును, సామర్థ్యమును, ప్రజాదరణను, అధికారమును, బ్యాంక్‌ఖాతాను చూస్తారు.. అయితే ప్రభువు వ్యక్తియొక్క గుణలక్షణాలను చూస్తాడు.



**1సమూయేలు 16:7 సెలవిస్తున్నది:**

"అయితే యెహోవా సమూయేలుతో ఈలాగు సెలవిచ్చెను - అతని రూపమును అతని యెత్తును లక్ష్యపెట్టకుము, మనుష్యులు లక్ష్యపెట్టువాటిని యెహోవా లక్ష్యపెట్టడు. నేను అతనిని త్రోసివేసియున్నాను. మనుష్యులు పైరూపమును లక్ష్యపెట్టుదురు గాని యెహోవా హృదయమును లక్ష్యపెట్టును"

**పరిశుద్ధాత్మ దేవుడైయున్నాడు. ఆయన ఏర్పరచుకునేవాడుగా, వరాలిచ్చువాడుగా వున్నాడు.**

ఆత్మ సంబంధమైన వరాలను ఎవరిస్తారు అని మనము కలవరపడాల్సిన పనిలేదు. ఒకవ్యక్తికి ఆత్మవరముంటే అది దేవునిద్వారా అనుగ్రహింపబడినదని అర్థము. దేవుడు తన సంఘాన్ని కట్టుటకును, ప్రపంచవ్యాప్తముగా వున్న తన పరిచర్యను ముగించుటకును ఏఏ విశ్వాసికి ఏఏ కృపావరము అవసరమో అనేది ఆయనే నిర్ణయిస్తాడు. దేవుడు తన కృపావరములను అర్హులైనవారిని గుర్తించి అనుగ్రహిస్తాడు.

**కృపావరములను గూర్చిన పట్టిక: అవి పనిచేయుతీరు మరియు ప్రజలు**

ఆత్మవరములను గూర్చిన కొన్ని పట్టికలను నూతననిబంధన తెలియచేస్తున్నది. రోమాపత్రిక 12వ అధ్యాయంలో **ఏడు** రకాల వరాల పట్టిక వున్నది. కొరంథీయులకు వ్రాస్తిన మొదటిపత్రిక 12వ అధ్యాయంలో **పదకొండు,** పేతురువ్రాసిన మొదటిపత్రిక నాల్గవ అధ్యాయంలో **రెండు** పేర్కొనబడినవి. ఈ పట్టికలలో చెప్పబడిన కృపావరాలు సహజసిద్ధమైన మానవ సామర్థ్యముతో కాక పరిశుద్ధాత్మ ద్వారా ఒక ప్రత్యేక విధానములో వాడబడేవిగా వున్నాయి. ఆధ్యాత్మిక సామర్థ్యాన్ని కలిగించే కార్యాలను గూర్చిన మరొ పట్టిక (ఎఫెసీ. 4:11-12)లో కనబడుతుంది. వీరు సంఘానికి వరాలుగా

ఇవ్వబడ్డారు. అయితే కొద్దిమంది ఇది పరచర్యకు సంబంధించినదే గాని వరాలకు సంబంధించినది కాదని చెబుతారు. "ఆయన సంఘానికి వరముగా కొద్దిమందిని అపోస్తలులుగా..."అన్నట్లు లేఖనము తెలియచేస్తున్నది. కాబట్టి ఇక్కడ కనిపిస్తున్న సేవకులు సంఘాన్ని పరిచర్య నిమిత్తము సిద్ధపరిచే పనిని కలిగివున్నారని ఎఫెసీ 4వ అధ్యాయము తెలియచేయుచున్నది. అపోస్తలులు, ప్రవక్తలు, సువార్తికులు, సంఘకాపరులు, ఉపదేశకులు సంఘము పరిచర్య ధర్మము జరిగించుటకు దానిని సిద్ధపరిచేవారుగా వున్నారు. స్త్రీ నాయకత్వమును గూర్చిన ఒక మంచి ఉదహరణ బైబిలులో ఏదైనా చూపించగలవా? (ఒన్-పేజర్‌ని చూడండి). సంఘక్షేమాభివృద్ధి కొరకైతేనేమి, సంఘాన్ని పరిచర్యకు సిద్ధపరచు నిమిత్తమైతేనేమి అనుగ్రహింపబడే వరాలన్నియు పరిశుద్ధాత్మ దేవుడే నిర్ణయిస్తాడు.

**చరిస్మటా = దేవుని కృపావరాలు**

దేవుని కృప (గ్రీకు పదము 'చరిస్') మానవులపట్ల ధారాళముగా పొంగి ప్రవహించేదిగా వున్నది. దేవుడు తన సంఘానికి అనుగ్రహించిన కృపావరాలలో ఆయన కనికరములు, ఆశీర్వాదాలు, కార్యసాధకశక్తివంటివి దాగివున్నాయి. స్త్రీ పురుషులు పొందుకునే దేవునికృప మన జీవిశాస్త్రపరమైనది కాదు. క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి నొందుటకై మనకందరికి కృపావరాలు ఇవ్వబడుచున్నాయి.

**"బైబిలులో స్త్రీ పురుషులకు వేరువేరు**
**కృపావరాల పట్టికలున్నట్లు ఎక్కడా చెప్పలేదు"**

**ముగింపు**

దేవుడు అంతరంగాన్ని చూసేవాడుగా వున్నాడు. ప్రతి విశ్వాసి దేవుడు అనుగ్రహించే ఆత్మవరాన్ని సంఘక్షేమాభివృద్ధి కొరకై వాడవలసినవారై వున్నారు. దేవుని బిడ్డలైన స్త్రీ పురుషులు దేవుడు వారికిచ్చిన కృపావరాలను ఆయన నామ మహిమ నిమిత్తము వాడుచున్న సమయములో, మనము వారిని ఆటంకపరిచి, దు:ఖపరిచి, తృణీకరించి దేవుని పరిశుద్ధాత్మను అగౌరపరిచేవారముగా వుండకూడదు. అట్టి హృదయాన్ని మనము కలిగివుందుము గాక!

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అధ్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

# విస్తరింపబడిన కుటుంబము

**నీవు ఆశీర్వాదముగా వుండుటకు ఆశీర్వదింపబడ్డావు**

విమోచింపబడిన మనము మన కొరకు కాక, మనకొరకు చనిపోయి తిరిగిలేచిన వాని కొరకు జీవించవలసినవారమై యున్నాము. సమస్త మానవులపట్ల దేవుడు ఎట్టి హృదయాన్ని కలిగివున్నాడో అనేది ఆదికాండము నుండి ప్రకటన గ్రంథము వరకు మనకు కనబడుతుంది. కేవలం వారు మాత్రమే శిష్యులుగా వుండక సమస్త జనులను శిష్యులనుగా చేసి భూమిని నిండించాలని యేసును వెంబడిస్తున్నవారిని దేవుని ప్రేమ బలవంతము చేయుచున్నది. దేవునిని వెంబడిస్తున్నవారు పాపపరమైన అవమానకరమైన సాంప్రదాయలకు భిన్నముగా, ఆయన పరిశుద్ధ గుణలక్షణాలను లోకానికి చూపించేవారుగా వుండాలని దేవుడు కోరుచున్నాడు. స్త్రీ పురుషులలో భక్తిగల ప్రతిఒక్కరూ వారికివ్వబడిన తలాంతులను ఐక్యమత్యముతో వాడుకోవాలి. దేవుని అనాది సంకల్పమును నెరవేర్చు నిమిత్తము, మనము **విస్తరింపచేసే** కుటుంబముగా వుండవలెను.

## పురుషుడు స్త్రీకి శిరస్సయి యున్నాడా?

**Key Term**
***κεφαλη***
***kephale = head***

నిజమే, కాని నీవనుకున్నట్లు కాదు. గ్రీకులో "శిరస్సు" (కెఫాలె) అనే పదమును గూర్చి మొదటి శతాబ్ధములోని పౌలు యొక్క ప్రేక్షకులు ఏ విధంగా అర్ధము చేసుకున్నారో అనేది మనము లోతుగా తెలుసుకోవాలి. 1కొరింథీ. 11:3 వచనాన్ని గమనించండి:

**"ప్రతి పురుషునికి శిరస్సు క్రీస్తనియు,**
**స్త్రీకి శిరస్సు పురుషుడనియు, క్రీస్తునకు శిరస్సు దేవుడనియు**
**మీరు తెలుసుకొనవలెనని కోరుచున్నాను"**

**సందర్భమును గూర్చిన వివరణ!**

పౌలు ఇక్కడ 21వ శతాబ్ధపు అమెరికా, చైనా, జింబాబ్వే ప్రజలతో మాట్లాడుటలేదు. మొదటి శతాబ్ధములో గ్రీకు మాట్లాడే ప్రజలు పౌలుయొక్క మాటలను ఏ విధంగా అర్ధము చేసుకున్నారో అనేది మనము తెలుసుకోవాలి. పౌలు మూడుసార్లు వాడిన కెఫాలె అనే పదమును గూర్చి వారెలా ఆలోచించారు? యేసు నిశ్చయంగా రాజులకు రాజును ప్రభువులకు ప్రభువై యున్నాడు. యేసు అధికారములో మనకెట్టి సందేహం లేదు. అయితే గ్రీకు పదమైన కెఫాలె అర్ధము "బోధకుడు, నాయకుడు, అధికారి" లేదా ఇంకేదైనా ఈ కొరింథీ సంఘానికి వర్తించేదిగా వున్నదా? అనేది తెలుసుకోవాలి.

## కెఫాలె = శిరస్సు

**ఈ వాక్యభాగములో కెఫాలె అంటే "భౌతిక శిరస్సు, అధికారి, ఆధారము" అనే అర్థాలు వస్తున్నాయా?**

చాలావరకు ఈ కెఫాలె అనే ఈ పదము అక్షరానుసారమైనది, దీనికి శిరస్సు అని అర్ధము. ఉదహరణకి యేసు కెఫాలెపై ముళ్ల కిరీటము పెట్టబడింది. అయితే దీనికి రూపకలంకార అర్ధాలు కూడా పొందు పరచబడివున్నాయి.★ ఈ కెఫాలె అనే పదాన్ని రూపకలంకారముగా తీసికొని "అధికారి, నాయకుడు,

ఉన్నతమైనవాడు" అని అన్వయిస్తే ఎలా వుంటుంది. కెఫాలెకి బదులు అధికారము అనే పదాన్ని జోడిస్తే ఎలా వుంటుందో ఒకసారి గమనించండి. (1కొరింథీ. 11:3 చదవండి)

"ప్రతి పురుషునికి **అధికారము** క్రీస్తనియు,
స్త్రీకి **అధికారము** పురుషుడనియు, క్రీస్తునకు **అధికారము** దేవుడనియు
మీరు తెలుసుకొనవలెనని కోరుచున్నాను"

1. ప్రస్తుతం ప్రతి పురుషుని క్రీస్తు ఏలుతున్నాడా? (పురుషులందరూ క్రీస్తును ప్రభువుగా వెంబడిస్తున్నారా?)
2. ప్రతి పురుషునికి స్త్రీ పై అధికారము వున్నదా? (అలాగైతే వివాహమందు, సంఘములో, ఎట్టి వయస్సునుండి వారి తల్లులను ఏలుటకు కుమారులకు అధికారము వుంటుంది?)
3. దేవుడు నిత్యము యేసుపై అధికారము కలిగివున్నాడా? త్రిత్వములో అధికారము విభజింపబడేదిగా వున్నదా?

(గమనించండి, ఏలుటను గూర్చిన ఈ గ్రహింపు 4వ శతాబ్ధములో ఒక భిన్నమతంగా వున్నది). అధికారము అనేది ఒక రూపకలంకారార్ధము, దీని వలన ఎన్నో సమస్యలు ఏర్పడతాయి.

దీనికి అనుగుణంగా అలంకారార్ధమైన ఇంకొక పదాన్ని తీసుకుందాము. అదైతే వాక్యసందర్భానికి చాలావరకు సమతుల్యముగా వుంటుంది. కెఫాలె / శిరస్సుకు ప్రత్యమ్నాయముగా ఇంకొక పదమైన 'ఆధారము/మూలము అనే పదాన్ని తీసికొని వాక్యమునకు అన్వయిద్దాము:

"ప్రతి పురుషునికి **ఆధారము** క్రీస్తనియు,
స్త్రీకి **ఆధారము** పురుషుడనియు, క్రీస్తునకు **ఆధారము** దేవుడనియు
మీరు తెలుసుకొనవలెనని కోరుచున్నాను"

*అధికారపరంగా కాక కాలక్రమమైన శ్రేణులు*

**క్రీస్తు పురుషునికి ఆధారమైయున్నాడు**
**పురుషుడు స్త్రీకి ఆధారమైయున్నాడు**
**దేవుడు క్రీస్తుకు ఆధారమైయున్నాడు**

**ముగింపు**

ఈ ఆధారము అనేది న్యాయపరముగా వున్నదా?
అవును. ఇది వేదాంతపరమైన అర్ధానిచ్చేదిగా వున్నదా?
వున్నది. ఇది మొదటి శతాబ్ధపు గ్రీకులకు సరిపోతుందా? ఖచ్చితంగా!!

కాలక్రమానుసారముగా పురుషుడు మొదటిగా సృజింపబడ్డాడు, పురుషునిలో నుండి స్త్రీ నిర్మించ బడింది, చివరిగా క్రీస్తు దేవుని నుండి ఈ భూలోకానికి దిగి వచ్చాడు (యోహాను 6:41-42). కాబట్టి ఏదియు స్వతహాగా జరుగలేదు, ప్రతిదీ దేవుని నుండే జరిగింది (1కొరింథీ. 11:11-12)!

**'కెఫాలె' తరచుగా 'అధికారమని' పిలువబడుతున్నప్పటికి,**
**'ఆధారము' అనేది దానికి సరైన అర్థముగా వున్నది.**

**★నిఘంటువులు:**

ప్రాచీన నిఘంటవులలో ఎక్కడా 'కెఫాలె' అనే పదానికి 'అధికారి/ఉన్నతుడు' అనే అనువాదం లేదు. 1843 మరియు 1967 లిడల్, స్కాట్ నుండి విడుదల చేయబడిన 'గ్రీక్ ఇంగ్లీష్ లెక్సికన్'లో జోన్స్ 48 రూపకలంకారార్థములను తెలియచేసాడు. అందులో ఎక్కడా ఈ 'ఉన్నతస్తితి' ని గూర్చి పేర్కొనలేదు. ''స్కియర్ థియోలజికల్ డిక్షనరీ''లో 27 ఎంపిక పదాలున్నాయి. అందలో కూడా ఎక్కడా 'అధికారము' అని చెప్పబడలేదు. 1976లో ''బవూస్ గ్రీక్ ఇంగ్లీష్ లెక్సికన్''లో 'కెఫాలె'కి రెండవ అర్థముగా 'ఉన్నతస్తితి' అనే పదాన్ని అనుకరించారు. అయితే బవూస్ అది ఉపమానలంకార మునకు రెండు గ్రీకు పదాలను ఆధారము చేసుకుని 'ఉన్నతస్తితి'కి వుపయోగించాడు, అయితే అది మొదటి శతాబ్ధ భావనకు సరితూగలేదు.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అధ్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

## స్త్రీలు లోపభూయిష్టమైనవారని అరిస్టాటిల్ చెప్పాడా?

Key Term
**κεφαλη**
*kephale = head*

**అవును!** పురుషులు ఉన్నతస్థాయికి స్త్రీలు తక్కువస్థాయికి చెందినవారని అరిస్టాటిల్ భావించాడు.

**హెచ్చరిక:** ఇందులో రెండవభాగము నిన్ను విభ్రాంతిపరిచేదిగా వుండవచ్చు. అరిస్టాటిల్ అలా నమ్ముటకుగల కారణము పురుషులలో వీర్యం వుత్పత్తి అవుతున్నది గనుక వారు సామర్థ్యముగలవారని, స్త్రీలలో అది వుండదు గనుక వారు అసమర్థులని భావించి పురుషుడు ఉన్నతస్థాయికి స్త్రీ తక్కువస్థాయికి చెందినదని విశ్వసించాడు. అతడు రచించిన పుస్తకాలు గొప్ప ప్రభావితాన్ని చూపించాయి. అందులో....



"స్త్రీ ఒక వికృత పురషాకారము లాంటిది"
"బాలుడు స్త్రీయందు మానవాకారములో ఎదుగుతాడు.
స్త్రీ నిష్ఫలమైన ఊహాజనకము,
ఎందుకంటే ఆమెలో వీర్యకణాలను వుత్పత్తిచేసే శక్తిలేదు"

### "శాస్త్రపరమైన అరిస్టాటిల్ ఆలోచనలు"

సుమారుగా క్రీ.పూ. 330 సంవత్సరాల క్రితం, తత్వవేత్తయైన అరిస్టాటిల్ అనేక శాస్త్రపరమైన పుస్తకాలను రచించాడు. వాటిలో ఒకటి "జంతు-ప్రత్యుత్పత్తి" అనే పుస్తకము. అందులో, జంతువులు ఏ విధంగా ప్రత్యుత్పత్తినిస్తాయో తెలియచేస్తు, అట్టి పరిశోధనలో అతడు మానవ భౌతిక శిరస్సు నందలి కళ్లు ముక్కు నోరు చెవుల తయారిలో ఒక ప్రత్యేకమైన ద్రవపదార్థము వుత్పత్తి అవతుందని తెలియచేసాడు. పిమ్మట పురుషుల బాహ్య శిరస్సు నందు అతిచిన్న ద్రవపదార్థముగా వుత్పత్తియయ్యే వీర్యకణాలు సంపూర్ణ మానవాకారమును నిర్మిస్తాయని వివరించాడు. పురుషుని వీర్యకణాలు గుండ్రముగా వుండే వెన్నెముక నుండి క్రిందికి ప్రయాణించి, పురుష శరీరము నుండి స్త్రీ అండాశయ ములోనికి చొచ్చుకొనిపోతాయని తెలియచేసాడు. అరిస్టాటిల్ అభిప్రాయ ప్రకారము, **"పురుషుని శిరస్సు, జీవానికి ముఖ్యమైన మూలాధారముగా"** పరిగణించబడింది!

పురుషులు వీర్యకణాలను వుత్పత్తి, చేస్తారు. కాని స్రీలలో ఆ గుణం లేదు గనుక వారు మానసిక లోపముగలవారుగా, లోపభూయిష్టులుగా, వైకల్యముగలవారుగాను ఎంచబడ్డారు. పురుసులు

జీవకణాన్ని విత్తుచుండగా స్త్రీలు మట్టివలె వాటిని స్వీకరించేవారుగా వున్నారు. కాబట్టి జీవకణము ఎదిగే స్థలము తప్ప, ఇక స్త్రీలో యిచ్చేందుకు  ఏమి లేదని అరిస్టాటిల్ బోధించాడు.

## కెఫాలె = శిరస్సు = జీవనాధారము

**అరిస్టాటిల్ బోధను లక్ష్యపెట్టినదెవరు?**

పశ్చమ నాగరికతపై అరిస్టాటిల్ యొక్క ప్రభావము వందలాది సంవత్సరాలు పడింది. అతడు పురుషు లను ఉన్నతస్థాయిలోను స్త్రీలను తక్కువస్థాయిలోను ఎంచుకునేలా చేసాడు. పురుషుని శిరస్సు జీవానికి మూలమని బోధించాడు. అరిస్టాటిల్ వలె అట్టి ప్రాపంచిక దృష్టిని పంచుకునే గ్రీకులకు అపోస్తలుడైన పౌలు తన పత్రికలు వ్రాసాడు. పౌలు ఈ కెఫాలె (శిరస్సు)అను పదమును వాడినప్పుడు, "అది జీవానికి మూలము" / "పోషించబడుటకైన జీవనాధారము" /  "అది ఏదోఒకదానికి ఉత్పత్తి స్థానము" / "ప్రారంభ స్థలము" అనే అర్థాలు తన ప్రేక్షకులు ఎరిగియున్నారని అతనికి తెలుసు. (పురుషుడు స్త్రీకి శిరస్సు కాడా?).

**సందర్భ సమాచారము**:

పౌలు కొలస్సీ. 2:19లో శిరస్సుతో ( కెఫాలె) సంబంధము కోల్పోతే వచ్చే ఫలితాన్ని గూర్చి వివరించాడు. (ఇది దర్శనం, నాయకత్వం, నడిపింపును గూర్చి కాదు)

**"శిరస్సును హత్తుకొననివాడెవడును మీ బహుమానమును అపహరింపనియ్యకుడి. ఆ శిరస్సు మూలముగా సర్వ శరీరముకీళ్లచేతను నరములచేతను పోషింపబడి అతుకబడినదై, దేవునివలన కలుగు వృద్ధితో అభివృద్ధి పొందుచున్నాది"**

పౌలుయొక్క ప్రేక్షకులు 'కెఫాలె' అనే పదానికి "శాఖాధికారి, నాయకుడు, దారిచూపేవాడు"అని తలంచలేదు. పౌలు ఒకవేళ అధికారమును గూర్చి మాట్లాడగోరితే అతడు సాదారణముగా గ్రీకులో పలికే "ఎక్సోసియా" అనే పదమును వాడుండేవాడు.

**ముగింపు**

**అరిస్టాటిల్, నాగరికతకు రూపుమార్చాడు. పౌలు మొదటి శతాబ్ధములో కెఫాలె (శిరస్సు) అనే పదమును వాడినప్పుడు, గ్రీకు ప్రేక్షకులు అరిస్టాటిల్ అభిప్రాయ ప్రకారమైన భౌతిక ఊహాచిత్రాలను గూర్చి తలంచుంటారు. అప్పుడప్పుడు కెపాలె అధికారార్ధముగా కూడా వుండేది. అయితే ఈ పదానికి "జీవనాధారం, అభివృద్ధి, పోషణ" వంటివి సరైన అర్ధాలని చూస్తున్నాము.**

**★అరిస్టాటిల్ మూలాలు**

*The Generation of Animals* 2.3 (737a) and 1.20 (728a)

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

## శిరస్సు అనే పదము హెబ్రీలో “రోష్” నుండి గ్రీకులో “కెఫాలె” గా తర్జుమా చేయబడిందా?

**Key Term**
***Septuagint***
***LXX* = Greek translation of Old Testament**

అవును! ఇది తరచుగా వాడబడింది! ఈ “కలిసి పరుగెత్తుట” అనేది సాంకేతికార్ధము. అయితే ధైర్యము విడవవద్దు. ఇందులో నిధులు దాచిపెట్టబడివున్నాయి. సెప్టుజెంట్ అనునది పాతనిబంధనను హీబ్రూ నుండి గ్రీకులోనికి తర్జుమా చేయబడిన ప్రారంభ ప్రతి. సెప్టుజెంట్ అనగా లాటిన్‌భాషలో 70 అని అర్ధము. ఈ తర్జుమా పనిని క్రీ.పూ.2వ శతాబ్ధములో 70 లేక 72 మంది పండితులు సంపూర్ణము చేసారు. ఈ సెప్టుజెంట్ క్రీ.శ. మొదటి శతాబ్ధములో వాడిన అనేక గ్రీకు పదాల అర్ధాలను మనకు తెలియచేయుచున్నది. ఉదహరణకి శిరస్సును గూర్చి హీబ్రూలో ‘రోష్’ గ్రీకులో ‘కెఎాలె’ గా వున్న పదమును గూర్చి గమనిద్దాము:

ראש
***Rosh Hashanah*** **= Head of the Year =నూతన సంవత్సరము**

### ఏఏ సమయాలలో సెప్టుజెంట్ హీబ్రూపదమైన రోష్‌ను గ్రీకులో కెపాలెగా తర్జుమా చేసింది?

పాతనిబంధనలో రోష్ అనే పదము 419 సార్లు వాక్యభాగములో వాడబడింది. ఇవి రెండు వర్గాలుగా విభజించబడ్డాయి.

1) **భౌతికసంబంధమైన శిరస్సు** - పాతనిబంధనలో భౌతికపరమైన శిరస్సును గూర్చి రోష్ అనే పదము 239 సార్లు ప్రస్తావించబడగా, సెప్టుజెంట్ దానిలో నుండి 226 సార్లు కెఫాలెగా తర్జుమా చేసింది.

2) **రూపకలంకార శిరస్సు** - రోష్ అనే పదము కూడా 180 సార్లు సెప్టుజెంట్ పండితుల ద్వారా రూపకలంకారములో తర్జుమా చేయబడింది. రూపకలంకారముగా వాడబడిన రోష్ నకు సెప్టుజెంట్‌వారు ఏ పదాన్ని అనువాదం చేసారో అనేది పరిశీలించుట అవసరము. గ్రీకు అనువాదకులు రూపకలంకారముగా పాలకుడు / నాయకుడును సూచించుటకు కెఫాలె అను పదాన్ని వుపయోగించారా? లేక ఇంకొక పదాన్ని వారు ఎన్నుకున్నారా?

**రూపకలంకారముగా రోష్ = కెపాలె కేవలం 5% సమయానుకూలముగా (180లో నుండి 8సార్లు) వాడబడంది.**

| | రోష్ - అర్థాలు | సెప్టుజెంట్ తర్జుమా | ఎన్నిసార్లు |
|---|---|---|---|
| 01 | పాలకుడు, ఆజ్ఞాపించువాడు, నాయకుడు | ఆఖాన్ | 109 |
| 02 | సారథి, నాయకుడు, ప్రధాని, రాజకుమారుడు | అఖెగోస్ | 10 |
| 03 | అధికారము, న్యాయాధికారి, అధికారి | ఆర్చ్ | 09 |
| 04 | నాయకుడై వుండటకు, పాలించుట, అధికారము కలిగివుండుట | హిజియోమయి | 06 |
| 05 | మొదటిగా, అన్నిటికంలే ముందు | ప్రాటోస్ | 06 |
| 06 | తండ్రి, మూలపురుషుడు, పూర్వికుడు | పేట్రీయాకీస్ | 03 |
| 07 | ఆజ్ఞాపించువాడు | కిలియార్క్ | 03 |
| 08 | తెగ నాయకుడు | ఆకిఫియోస్ | 02 |
| 09 | గృహాధిపతి | ఆకిపెట్రియాట్స్ | 01 |
| 10 | క్రియాశీలుడు, పాలకుడు, పాలకుడుగా వుండుట | ఆర్ఖో | 01 |
| 11 | గొప్ప, శక్తి, ముఖ్యము | మెగాస్, మెగాలె,మెగా | 01 |
| 12 | నడిపించు, ముందుగా వెళ్లు, దారిచూపు | ప్రోయిగెమయి | 01 |
| 13 | జేష్టపుత్రుడు, ప్రధమస్థానము | ప్రాటొటొకోస్ | 01 |
| ?? | రోష్ ?? | తర్జుమాలేదు | 06 |
| **14** | **వివిధరకాల వ్రాతప్రతులలో 'ఆది-అంతం'**<br>**రూపకలంకారముగా**<br>**నాయకుడు, ముఖ్యుడు, ప్రముఖుడు** | **కెఫాలె**<br>**కెఫాలె**<br>**కెఫాలె** | **06**<br>**04**<br>**08★** |

**రోష్‌ను గూర్చి సెప్టుజెంట్ రూపకలంకార సంగ్రహణ**

- నాయకుడు లేక పాలకుని గూర్చి పాతనవిబంధనలో వాడబడిన 'రోష్'కు సెప్టుజెంట్ 14 రకాల పదాలను వుపయోగించింది.
- సెప్టుజెంట్ 109 (61 %) సార్లు 'ఆకన్' అనే పదము ఎన్నుకుంది.
- సెప్టుజెంట్ 108లో 18 సార్లు 'కెఫాలె' అనే పదాన్ని ఎన్నుకుంది.

- భిన్నమైన వాక్యభాగములో నుండి ఆరింటిని
- అరికాలు మొదలు తల వరకు అనే రూపకలంకరములో నాల్గింటిని
- మిగతా 180లో 8ని (5%) 2సమూయేలు 22:14, కీర్తనలు 18:43, యెషయా 7:8-9, యిర్మీయా 31:7, విలాప. 1:5 సందర్భాలలో వాడింది.

**ముగింపు**

రోష్ = కెఫాలె = భౌతిక శిరస్సుగా వున్నది. అయితే గ్రీకు అనువాదకులు 'అధికారపూర్వకమైన నాయకుడు' అనే భావనతో తర్జుమా చేసారు. చాలావరకు అనుగుణముగా వుండే కెఫాలె అను గ్రీకు పదాన్ని తరచుగా వాడుతూవచ్చారు. అద్భుతమైన గ్రీకు భాషాలో నాయకత్వం / ఆదిపత్యమును గూర్చి తెలియచేయుటకు అనేక అధారాలున్నాయి. (పురుషుడు స్త్రీకి శిరస్సు కాడా? ది ఒన్ పేజర్ చూడండి).

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

## స్త్రీ పురుషుని మహిమైయున్నదా? 1కొరింథీ. 11:7

**Key Term**

**$\delta\epsilon$ = *de***

**also, and, but, moreover, now**

**అవును! అంతేకాదు, స్త్రీలు దేవుని స్వరూపమును మహిమయునై కూడా యున్నారు!** స్రీ కేవలం పురుషునికి మాత్రమే మహిమయైయున్నదని తప్పుగా అనుకోవద్దు. ఇవన్నియు ఒక చిన్న 'డె' అనే సముచ్ఛయం క్రిందికి తీసుకురాబడుతున్నాయి. 1కొరింథీ. 11:7లో పౌలు మాట్లాడుతూ...

"పురుషుడైతే దేవుని పోలికయు మహిమయునైయున్నాడు
గనుక తలమీద ముసుగు వేసికొనకూడదు గాని స్త్రీ పురుషుని మహిమయైయున్నది"

**స్త్రీ పురుషులిద్దరు దేవుని స్వరూపమందు సృజింపబడ్డారని లేఖనములు చెప్పుట పౌలు ఎరిగివున్నాడు.**

ఆదికాండము 1:27 ప్రకారల కేవలం వారిద్దరు మాత్రమే దేవుని స్వరూపమందు సృజింపబడ్డారని కాదు, పౌలు (కొలస్సీ. 3o9-10)లో సహోదర సహోదరీలందరూ క్రీస్తు స్వారూపమందు వున్నారని తెలియచేయుచున్నాడు. ఈ స్వారూప్య భాగ్యము స్త్రీ పురుషులందరికి ప్రాప్తించింది.

## డె అనే ఈ చిన్న సముచ్ఛయము కేవలం బేధమును సూచించేదే కాదు

పౌలు ఈ వాక్యభాగమందు స్త్రీల విషయమైన విబేధమునుగూర్చి మాట్లాడుతున్నాడా? లేక పురుషుడు దేవుని స్వరూపమును మహిమనైయున్నాడని, స్త్రీ పురుషుని మహిమయైయున్నదని బోధిస్తున్నాడా? ఎంతమాత్రమును కాదు! గమనార్హమదు 'డె' అనే ఈ చిన్న సముచ్ఛయం 'అయితే' అని తర్జుమా చేయబడింది. డె కూడా కొనసాగింపు ప్రక్రియలో వాడబడుతూ...'మరియు, అంతేకాకుండా, దానితో పాటు' వంటి అర్థాలను సమకూరుస్తుంది. దీనిని మీరు స్వయంగా www.BlueLetterBible.org నందు పరిశీలించండి. ఈ పరిశీలన భావమందు, పౌలు కేవలం పురుసుడు మాత్రమే దేవుని స్వరూపమును ఆయన మహిమయు నైయున్నాడని కాదుగాని **స్త్రీ కూడా ఆ రీతిగానే వుంటూ, మరల పురుషుని మహిమయై** వున్నదని పేర్కొనుచున్నాడు. ఈ తలంపు పౌలు దినాలలో కొరింథీ సాంప్రదాయమందు ఒక గొప్ప సవాలుగా వుండినది ఎందుకంటే వారు భార్యలను ఘనముగా ఎంచుకునేవారు కారు. పౌలు స్త్రీల విషయమై రెట్టింపు ఆశీర్వాదాన్ని తెలియచేసాడు!

**మరో రెండు వచనాలను చదివినప్పుడు మరొక గందరగోళ పరిస్తితి మనకెదురవుతుంది.**

1కొరింథీ. 11:8-9లో ...

"స్త్రీ పురుషుని నుండి కలిగినే గాని
పురుషుడు స్త్రీ నుండి కలుగలేదు.
మరియు స్త్రీ పురుషుని కొరకే గాని
పురుషుడు స్త్రీ కొరకు సృషింపబడలేదు"

| |
|---|
| **Key Term** |
| ***διά = dia*** |
| **for, because of, on account of, for the sake** |

**దేవుడు స్త్రీని ఎందుకు సృష్టించాడో దాని మూలాన్ని ఉద్దేశాన్ని పౌలు ఇక్కడ తెలియచేస్తున్నాడు.**

మొదటి స్త్రీ, మొదటి పురుషుని నుండి కలిగినదనే చారిత్రాత్మక సత్యము 11:8లో ఋజువు చేయబడింది. 11:9లో స్త్రీలు పురుషుల సంతోషం కొరకు, వారి స్వాధీనములో వుండుటకొరకు, వారి వుపయో గముకొరకు సృష్టింపబడినట్టు పౌలు చెప్పుటలేదు. మరోసారి ఇంకొక చిన్న గ్రీకు పదమైన 'డ్యా' ను చూద్దాం. ఇదొక ప్రత్యేక అర్థాలతో కూడినది. దీనిన గూర్చి www.BlueLetterBible.org నందు పరిశీలించండి. ఈ 'డ్యా' అనేది చాలావరకు 'బట్టి' లేక 'నిమిత్తము' అను అర్థాలను కలిగి వున్నది. ఎందుకిది? ఎందుకంటే మొదటి మనుష్యుడు ఒంటరితనముతో నుండుటను బట్టి స్త్రీ సృష్టింపబడింది. అతని ఒంటరితనమును తీసివేయు 'నిమిత్తము' స్త్రీ సృష్టింపబడింది. ఈ 'డ్యా' అనే అక్షరానికి 'ద్వారా' అనే మరో అర్థమున్నది. మొదటి స్త్రీ మొదటి పురుషుని 'ద్వారా' నిర్మంచబడింది. ఒకటికొకటి వ్యతిరేకము కాదు.

**ఒంటరిగావున్న పురుసుడ్ని, స్త్రీ సంరక్షించింది అని 'డ్యా' అనే సమచ్ఛయం తెలియచేయుచున్నది!**

**ముగింపు**

పురుషాధిక్యతను వెదుకుచున్నవారికి 1కొరింథీ. 11:7-9 వచనాలు చక్కటి జవాబును అందించు చున్నాయి. స్త్రీ పురుషులిద్దరు దేవుని స్వరూపమందు సృష్టింపబడ్డారని గ్రహించారా? పౌలు దీనిని సంపూర్తిగా ఎరిగియున్నాడు. 'డె' కు 'కూడా' అని అర్థము. 'డ్యా' కు 'బట్టి'అని అర్థము. ఈ సమచ్ఛయములను అర్థము చేసికొనినప్పుడు ప్రతి కలవరం పరిష్కరించబడుతుంది.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

## పౌలు స్త్రీలను నిర్బంధించువాడా లేక వారికి విడుదలిచ్చువాడా?

> **Key Term**
> ***συνεργός***
> *syn* = same, *ergos* = energy co-worker

**విడుదలిచ్చువాడు!** పౌలు ప్రపంచమంతా యేసును తెలుసుకోవాలనే కాంక్షను కలిగివున్నాడు. సంఘముద్వారా ఫలభరితమైన పరిచర్య జరుగుటకు అతనికి అనేకమంది పరిచారకులు అవసరమయ్యారు. మండుచున్న సువార్తికుడుగా, పౌలు దేవుని సువార్తను అగ్నివలె వ్యాపింపచేయగోరాడు. ఆత్మతో నిండిన సన్నద్ధుడుగా, పరిశుద్ధాత్మ వరాలతో నిండిన ప్రతి విశ్వాసిని పరచర్యకై ప్రోత్సహించాడు. తెలివిగల వ్యూహాత్మకవ్యక్తియై, ఆట మధ్యలో ఓడిపోయినవ్యక్తిగా కూర్చుండదలచలేదు. అతడు ఎంతగానో హింసించబడి భవిష్యత్తులో హతసాక్షిగా మారబోతున్నప్పటకి, సువార్త ప్రబలుచున్నందున సంతోషించాడు. తనకు శ్రమ కలిగించాలనే భావనతో క్రీస్తును ప్రకటించినవారిని చూచి కూడా ఆనందించాడు.

**"ఆయిననేమి? మిషచేతనేగాని సత్యముచేతనేగాని, యేవిధముచేతనైనను క్రీస్తు ప్రకటించబడుచున్నాడు. అందుకు నేను సంతోషించుచున్నాను. ఇక ముందును సంతోషింతును"**

వేదాంతవిద్యనభ్యసించిన గ్రంథకర్తగా, పౌలు పనిచేయువారిని ప్రశంసిస్తూ, శ్రమానుభవముగలవారిని గౌరవిస్తు, అబద్ధ బోధకులకు ద్వారాలను మూసివేస్తు, భక్తిగలవారికి ద్వారాలు తెరుస్తూ బహు జాగ్రత్తగా తన మాటలను వుపయోగించాడు. పౌలు నమ్మకస్థులైన విశ్వాసులను, వాక్యాన్ని విస్తరింపచేసే బోధకులను కోరుకున్నాడు. (2-2-2 సూత్రము విశాలమైన ద్వారమును తెరిచేదిగా వున్నదా? ఒన పేజర్ని గమనించండి)

### స్త్రీ పురుషులైన పరిచారకులనుద్దేశించి పౌలు మాట్లాడిన మాటలేమిటి?

> **Key Term**
> ***κοπιάω***
> *kopiao* = laborers

పౌలు తన పరిచర్యలో 39 మంది సేవకులను గుర్తించినట్లు పత్రికలలో వ్రాసాడు. వీరందరూ ఒకే మార్గములో కొనసాగుచున్న 22 మంది పురుషులు 17 మంది స్త్రీలుగా ఉన్నారు. అతడు వారిని 'సినెర్గోస్' (జతపనివారు) లేక 'కొపియో' ప్రయాసపడువారు అని పిలిచాడు. ఈ పదాలను అతడు జతపనివారుగా వున్న స్త్రీ పురుషులిద్దరికి వుపయోగించాడు.

**రోమా 16:3**

“క్రీస్తుయేసునందు నా జతపనివారైన ‘సినెర్గోస్’ అకుల ప్రిస్కిల్లకును నా వందనములు చెప్పుడి”

**రోమా 16:12**

“ప్రభువునందు ప్రయాసపడు ‘కొపియోనస్’ త్రుఫైనాకును త్రుఫోసాకును వందనములు. ప్రియురాలగు పెర్సిసునకు వందనములు. ఆమె ప్రభువు నందు బహుగా ప్రయాసపడెను ‘ఇకొపియోసిస్”

**ఫిలిప్పీ. 4:3**

“అవును, నిజమైన సహకారీ ఆ స్త్రీలు క్లెమెంతుతోను నా యితర సహకారులతోను సువార్తపనిలో నాతో కూడ ప్రయాసపడినవారు (‘సినెర్గోస్’) గనుక వారికి సహాయము చేయుమని నిన్ను వేడుకొనుచున్నాను. ఆ సహకారుల పేరులు జీవగ్రంథమందు వ్రాయబడియున్నవి’

**ఫీబే కేవలం ఒక సహాయకురాలా లేదా అంతకంటే ఎక్కువునా?**

> **Key Term**
> ***προστάτις***
> *prosta* = great help, benefactor

సంఘపరిచారకురాలగు ఫీబేను గూర్చి (రోమా 16:1-2)లో వివరించబడింది. సాధారణముగా కైసరు వంటి ఉన్నతాధికారికి వాడే గొప్ప పదాన్ని ఈమెకు ఇక్కడ వాడడం జరిగింది. ఆమెకున్న విశిష్టమైన ప్రభావమునుబట్టి పౌలు అట్టి ఘనమైన పదాన్ని ఆమెకు ఆపాదించాడు. ఈ పదానికి విజేత, ఉపకారి, పోషకుడు వంటి మరికొన్ని అర్థాలున్నాయి. ఆమె కెంక్రేయలో వున్న సంఘానికిని తనకును చేసిన సహాయాన్ని బట్టి ఆమెను అందరియెదుట ప్రశంశించాడు.

**ముగింపు**

పౌలు ఎంతమాత్రమును స్త్రీలను ద్వేషించలేదు పరిచర్యలో హద్దులేర్పరచలేదు. వారిని గౌరవించాడు, ప్రోత్సహించాడు, నమ్మకస్థులుగా ఎంచాడు. పరిచర్యలో పాల్గొనుచున్న పురుషులవలె వారిని కూడా సంబోధించాడు. పౌలును చెఱసాలలో కలుసుకొనుటకు మనము వేచివుండలేము! జతపనివారుగాను, స్నేహితులుగాను వున్న స్త్రీలనుగూర్చి పౌలు సానుకూలంగా ప్రస్థావించాడు.

అప్పియ (ఫిలెమోను 1:2), క్లోయె (1కొరింథీ. 1:11), క్లౌదియ (2తమోతి 4:21), యూనిస్ (2తిమోతి 2:5),యువొదియ (ఫిలిప్పి.4:2-3), యూలియా (రోమా 16:15), యూనియ (రోమా 16:7), లోయి (2తిమోతి 1:5), మరియ (రోమా 16:6), నేరియ సహోదరి (రోమా16:15), నుంఫా (కొలస్సీ. 4:15), పెర్సిసు (రోమా 16:12), ఫీబే (రోమా 16:1-2), ప్రిస్కిల్ల (రోమా 16:3-5, 1కొరింథీ. 16ం19, 2తిమోతి 4:19, అ.పో. 18:1-3, 18-19, 26), రూపు తల్లి (రోమా 16:13), త్రుపైనా (రోమా 16:12), త్రుఫోసా (రోమా 16:12), లూదియ (అపో.కార్య. 16:13-15, 40).

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

## "2-2-2 సూత్రము" స్త్రీలు బోధ చేసేందుకు ద్వారం తెరిచేదిగా వున్నదా?

Key Term
**ἄνθρωπος**
*anthropos* = **human**

**ఖచ్చితంగా వుంది!** పౌలు తిమోతికి వ్రాసిన చివరి పత్రికలో సువార్త బహు వేగంగా వ్యాప్తిచెందుటకైన నా హృదయవాంఛ కలిగివున్నాడు. అభివృద్ధి ఎంత త్వరగా విస్తరిస్తుందో అందుకు ఎట్టి మనుష్యులు అవసరమో అనే ఆదేశాలు పౌలు తిమోతికి స్పష్టముగా తెలియచేసాడు. ఈ సలహా 2తిమోతి 2:2 నుండి పుట్టుకొచ్చింది గనుక దీనిని మనము **2-2-2 సూత్రముగా** పరిగణించుకుంటున్నాము.

"నీవు అనేక సాక్ష్యులయెదుట నా వలన వినిన సంగతులను ఇతరులకు బోధించుటకు సామర్ధ్యముగల నమ్మకమైన మనుష్యులకు (ఆంత్రొపోస్) అప్పగింపుము"

అనేక బైబిలు తర్జుమాలలో 'నమ్మకమైన పురుషులకు అప్పగించుము' అని వున్నది. అయితే పౌలు ఇక్కడ వాడిన గ్రీకు పదము స్త్రీ పురుషులిద్దరికి వర్తిస్తుంది. మొదటిగా ఆలోచిస్తే, ఈ వచనము స్త్రీ పురుషులు ఏకమనస్సు (భుజం నుండి భుజం) కలిగి ప్రయాసపడమని చెప్పుటలేదు. అసలు పౌలు ఇక్కడ ఏమి చెప్పాడో అలోచిద్దాం. ఒకవేళ అతడు నిజముగా పురుషులను గూర్చే చెప్పగోరితే సామర్థ్యముగల నమ్మకమైన మనుస్యులు అనే దగ్గర 'ఆన' (పురుషులు) అనే పదము వాడుండే వాడు. కాని పౌలు 'అన' అనే పదానికి బదులు "ఆంత్రొపోస్" అనగా మనుష్యులు లేక ప్రజలు అనే పదాన్ని వుపయోగించాడు. స్త్రీలు పరచర్య చేయకూడదని పౌలు ఇక్కడ ఆశించినట్లయితే, అతడు ఒక పెద్ద అవకాశమును కోల్పోయియుండేవాడు. సామర్ధ్యము నమ్మకస్థులైన మనుష్యులు అని చెప్పుట వలన, ప్రేక్షకులకు మంచి విషయాలను ఇతరులకు అందించాలంటే అందుకు సామర్థ్యమును నమ్మకస్థులైన స్త్రీ పురుషులు అవసరమని అర్థమౌతుంది. ఈ వచనము వాక్యమును ప్రకటించాల నుకునే భక్తిగల స్త్రీలకు మంచి ఊరటనిచ్చేదిగా వున్నది.* స్త్రీ పురుషులలో అనేకులు అబద్ధ బోధకులు ఎఫెసులో వుండగా, పౌలు దేవుని సువార్త ప్రకటించుటకు నమ్మకమైన పరిచారకుల కొరకు వెతుకుతున్నాడు. (స్త్రీ దైవాధికారముతో వాక్యమును ప్రకటించగలదా? (తిమోతికి వ్రాసిన మొదటి పత్రికలో అబద్ధ బోధకులను గూర్చి పౌలు ఏవిధంగా తెలియచేసాడో అర్ధముచేసికొనుటకు, ది ఒన్ పేజర్‌ను గమనించండి).

సువార్త ప్రకటించుటకు తెరువబడిన ఈ ద్వారమందు అర్హులైనవారెవరు? దైవభక్తిగల స్త్రీ పురుషులందరూ అర్హులే. పౌలు యొక్క 2-2-2 సూత్రము మిమ్మును ప్రభావితం చేయును గాక!

## బహు ఎక్కువమంది సువార్తవ్యాపకుల కొరకు పౌలు ఎదురుచూస్తున్నట్లు ఈ 'ఆంథ్రొపోస్' తెలియచేయుచున్నది!

**నాలుగు తరాల వ్యాపకరణము**

దైవభక్తిగల ఈ ప్రజలు సువార్తను ఏ విధంగా వ్యాపింపచేసారు? స్త్రీ పురుషులిద్దరు కూడా సువార్త పరిచర్య చేయునట్లు పౌలు ద్వారం తెరవడమే కాకుండా, నాలుగు తరాల వ్యాపక ప్రణాళికను గూర్చి కూడు తెలియచేసాడు. 2-2-2 సూత్రమందు నాలుగు విభిన్న తరాలవారు మనకు కనబడుతారు.

**మొదటి తరము** - సంగతులను తిమోతికి అప్పగించుటలో **'పౌలు'**
**రెండవ తరము** - నీవు నా వలన వినిన సంగతులను అనుటలో **'తిమోతి'**
**మూడవ తరము** - బోధించుటకు సామర్థ్యము గల **"నమ్మకమైన మనుష్యులు"**
**నాల్గవ తరము** - బోధించబడే **'ఇతరులు'**

## విస్తరింపబడే తరాలు, బదిలిచేయబడే డి.ఎన్.ఎ. లాంటివి.

**ముగింపు**

ఈ 2-2-2 సూత్రము సువార్తవ్యాప్తి కొరకైన పౌలు హృదయము ఎలాంటిదో తెలియచేస్తున్నది. పౌలు 2తిమోతి 2:2లో బైబిలుపరమైనబోధను దైవభక్తిగల మనుష్యులకు అప్పగించి, సువార్త వ్యాప్తికైన పునాదిని వేసాడు. నీవు సువార్త విస్తీరణ కొరకై పౌలు వంటి నాయకుడుగా వున్నావా? లేక సువార్త వ్యాపకుల విషయమై హద్దులు ఏర్పరిచే వ్యక్తివిగా వున్నావా? వద్దు, మనము పౌలువలె వుందుము!

### ❄"ఆంథ్రొపోస్"ను గూర్చిన మరింత సమాచారము

ఆంథ్రొపోస్‌కి పురుషుడు అని కూడా అర్ధమున్నది. అయితే వాక్యభాగాలలో కొన్ని సందర్భాలలో స్త్రీకి (జ్యునె) జతచేసి వాడారు. (మత్తయి 19:5, 1కొరింథి. 7:1, ఎఫెసీ. 5:31). ఆంథ్రొపోస్ వుపయోగము భార్య మరియు స్త్రీకి వర్తించేదిగా వున్నది. ఇది మానవుల విషయమై నపుంసక పదముగా వున్నది. 2తిమోతి 2:2లో చెప్పబడినది జ్యునె కాదు, ఇక్కడ పేర్కొనబడిన ఆంథ్రొపోస్ మనుష్యులు అనే అర్థము వచ్చే నపుంసక పదముగా వాడబడింది.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అధ్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

## పురుషులు స్త్రీలపై అధికారము గలవారని బైబిలు చెప్పుటలేదా?

**లేదు, అలా చెప్పుటలేదు.** అధికారము అనే పదానికి నూతననిబంధనలో వ్రాయబడిన ప్రత్యేక పదము ఎక్సోసియా. 'తీర్మానపు అధికారము, సామర్ధ్యపు శక్తి, ప్రభావశక్తి, పాలనాధికారము, ప్రభుత్వము" వంటి అర్థాలున్నాయి. కొంచెము కలవరముగా అనిపించే ఒక వాక్యభాగమును చూద్దాం (1కొరింథీ. 11:10)

Key Term
***ἐξουσία***
***exousia*** **= authority**

**"ఇందువలన దేవదూతలనుబట్టి అధికార సూచన స్త్రీకి తలమీద వుండవలెను"**

**ఇది దేవదూతలను గూర్చిన చెప్పబడిన వాక్యభాగముగా లేదు!!**
ఇక్కడ దేవదూతలకు 'దేవదూత' లేక 'వేగుచూచువారు' అని అర్థమా (యాకోబు 2:25) చూడండి. పౌలు ఇక్కడ దేవదూతలను గూర్చి మాట్లాడుతున్నట్లయితే ఎవరికి అర్థమయి వుండేదికాదు. సంఘములో తప్పులు పట్టుటకు విరుద్ధముగా ప్రవేశించుచున్న వేగులవార్ని గూర్చి పౌలు ఇక్కడ మాట్లాడుతున్నాడు. క్రమరహితమైన ప్రవర్తన చెడ్డ సమాచారానికి కారణమౌతుంది.

**ఈ వాక్యభాగం టోపీలను గూర్చి కాదు!**
అనేక సంప్రాదాయలలో స్త్రీలు టోపీలు, శాలువాలు, చున్నీలు వంటివి తలకు కప్పుకుంటారు. కొరిందీల్లో తలపై ముసుకు వేసికొనుట అనేది ఒక సాంప్రదాయ సిద్ధాంతము. 'సూచనగా' అనే మాటలు గ్రీకులో చెప్పబడలేదు. అయితే స్త్రీ తన సొంత తలపై అధికారము (ఎక్సోసియా ఎపి) కలిగి వుండవలెను అని గ్రీకు వాక్యభాగము సెలవిచ్చుచున్నది. ఒక క్రైస్తవ స్త్రీ తన తలకు ముసుకు వేసికొనుట ద్వారా తనలో వున్న నమ్రతను కనపరుస్తు సంఘానికి గౌరవపదమైన సూచికగా వుంటున్నది.

**ఎక్సోసియా ఎపి**
ఎక్సోసియా నూతననిబంధనలో 103 సార్లు వుపయోగించబడిది. ఇది 14 సార్లు సముచ్ఛయమైన ఎపి (పైన/మీదుగా)లో వాడబడింది ★ ఈ ఎక్సోసియా అనే పదాన్ని సువార్తభాగాలన్నిటిలో యేసును గూర్చిన విషయాలలో వాడారు. యేసు తన అధికారమును ప్రకృతిపై, వ్యాధులపై, అపవిత్రాత్మలపై

నుపయోగించాడు. ఆ రీతిగానే కొరింథీలో వున్న స్త్రీలు తమ తల విషయమై అధికారముగలవారుగా వున్నారు. సంఘమందు స్త్రీలు ప్రార్థించే సమయంలో ప్రవచించే సమయంలో సాంప్రదాయపరంగా ప్రభువును ఏ విధంగా గౌరవించాలో అనేది వారు నిశ్చయించుకోవాలి (1కొరింథీ. 11:5).

## ఎక్సోసియా = అధికారము

**అధికారము వుండకూడనిది ఎవరికి?**

ఈ ఎక్సోసియా అనే పదము ఇంకొకమారే నూతననిబంధనలో స్త్రీ పురుషుల వివాహ సంబంధమైన విషయములో 1కొరింథీ. 7వ అధ్యాయమందు వాడబడింది. పౌలు ఇక్కడ అద్భుతమైన విషయాన్ని తెలియచేస్తున్నాడు. భార్యాభర్తలిద్దరూ ఒకరి దేహంపై ఒకరు అధికారము కలిగివున్నారని తెలియచేస్తున్నాడు!

"భర్తకేగాని భార్యకు తన దేహముపైని అధికారము లేదు.
అలాగున భార్యకే గాని భర్తకు తన దేహముపైని అధికారము లేదు"

భార్యభర్తలిద్దరూ ఒకరి దేహంపై ఒకరు అధికారము కలిగివున్నారని పౌలు చెప్తున్నాడు. చాలా ఆసక్తికరమైన విషయమేమిటంటే, ఈ 7వ అధ్యాయమంతా కూడా భార్యభర్తలకున్న పరస్పర ధర్మాలను గూర్చి, అవినాభావ బాధ్యతలను గూర్చి తెలియచేస్తున్నది.

**ముగింపు**

యేసు పరలోకమందును భూమిమీదను సర్వాధికారమును (ఎక్సోసియా ఎపి) కలిగివున్నాడు. సమస్త జనులను శిష్యులనుగా చేయుటకు యేసు స్త్రీ పురుషులైన తన శిష్యులకు అధికారమును అనుగ్రహించాడు. యేసు అధికారమును పంచుకున్నాడు, మనము కూడా అలా చేయవలసినవారమైయున్నాము. లేఖనాలలో ఎక్కడ కూడా ఎక్సోసియా అనేది పురుషులు స్త్రీలపై అధికారముగలవారని చెప్పలేదు!

**★14 సార్లు వుపయోగించబడిన ఎక్సోసియా (ఏఏ వాటిపై అధికారము)**

(మత్తయి 9:6, 28:18, మార్కు 2:10, లూకా 5:24, 9:1, 10:19, అ.పో. 26:17, 1కొరింథీ.10:11, ప్రక.2:26, 6:8, 11:6, 13:7, 14:18, 16:19).

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అధ్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

## దైవ త్రిత్వములో హెచ్చుతగ్గు స్థాయిలున్నాయా? స్త్రీ పురుషులలో కూడానా?

**లేదు. ఎంతమాత్రము లేదు!** త్రిత్వములోని తండ్రి కుమార పరిశుద్ధాత్మ, అధికారమందును శక్తియందును స్వచిత్తమందును సంపూర్ణ ఐక్యతను కలిగివున్నారు. దైవత్వములోని త్రిత్వములో ఎట్టి శ్రేణులు లేవు. గుణలక్షణాలలోను కార్యకలాపాలలోను దైవత్రిత్వము పరస్పర సంబంధమును కలిగివున్నది. (యోహాను 14:16, 23, 26 చూడండి).

Key Term
***pericoresis***

"నేను తండ్రిని వేడుకొందును, మీయొద్ద ఎల్లప్పుడు వుండుటకై
ఆయన వేరొక ఆదరణకర్తను అనగా సత్యస్వరూపియైన ఆత్మను మీకనుగ్రహించును ...
ఒకడు నన్ను ప్రేమించినయెడల నా మాట గైకొనును, అప్పుడు నా తండ్రి వానిని ప్రేమించును,
మేము వానియొద్దకు వచ్చి వానివద్ద నివాసము చేతుము .... ఆదరణకర్త, అనగా తండ్రి
నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన
సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును"

### ఆధునికా కాలంలో మరలా ఉద్భవించిన ఏరియన్ భిన్నమతం

క్రీ.శ. 4వ శతాబ్ధములో ఐగుప్తునందలి అలెక్సాంన్డ్రియాకు చెందిన ఏరియస్ అనే యాజకుడు 'తండ్రియైన దేవుడు కుమారుడైన యేసును సృష్టించాడు' అనే భిన్నమైన బోధను ప్రారంభించాడు. "యేసు ఒకప్పుడు లేడు" అని ప్రకటించాడు. ఈ సిద్ధాంతమునుబట్టి క్రైస్తవ విశ్వాసము కలుషితము కాకుండునట్లు నైసియా కౌన్సిల్ (క్రీ.శ. 325)లో కాన్స్టాంటినోపెల్ (క్రీ.శ. 381)లో త్రిత్వ సిద్ధాంతమును గూర్చి స్పష్టత కొరకు సంఘ సమావేశాలు ఏర్పాటుచేయబడ్డాయి.★ నేటికిని కొద్దిమంది వేదాంతపరమైన సువార్తీకులు, నాయకులు కూడా ఏరియస్ విశ్వాస సిద్ధాంతములోనికి కొంతవరకు అనుసరించేవారుగా వున్నారు. యేసు నిత్యుడనే సత్యాన్ని వారు నమ్ముచున్నప్పటికి, అధికారములో మాత్రము తండ్రికి కుమారునికి మధ్య స్థాయిలున్నాయని చెప్తారు. తండ్రి ఆజ్ఞాపిస్తే కుమారుడు లోబడ్తాడు అని అంటారు. తండ్రి ఆధిపత్యమునకు సంబంధించిన ఈ అభిప్రాయము ఏరియస్ ఉద్దేశాన్ని బలపరిచేదిగా వున్నది. యేసు శరీరధారిగా వచ్చుట వలన ఆయన శక్తికి పరిమితి కట్టిన వీరు, నిత్య త్రిత్వమును గూర్చి మరలా గుర్తించవలసినవారై యున్నారు. త్రిత్వములో గ్రహింపులేని

ఈ వేదాంత పరిస్తితి స్త్రీ పురుషుల సమాంతర విషయములో కూడా స్థాయిలను (ఒక్కడే కాని వ్యత్యాసం) ఏర్పరిచేదిగా వున్నది.

## పెరికోరిసిస్ = చుట్టు తిరుగుట లేక పరస్పర నివాసము

**ఈ తమాషా పదానికి అర్థమేమిటి?**

ఏరియన్ భిన్నమైన బోధను జయించి త్రిత్వాన్ని ఋజువుచేయుటకై ప్రారంభ సంఘము ఈ పెరికోరిసిస్ పదాన్ని వుపయోగించింది. (పెరి=చట్టూ, కొరిసిస్=తిరుగుట, మరియు పరస్పర నివాసము) పెరికోరిసిం అనే ఈ పదానికి "త్రిత్వములో ఏ వ్యక్తి కూడా తన సొంతగా మరోవ్యక్తికి తెలియకుండా పనిచేయడు" అని అర్థము. కుమారుడు పనిచేస్తే, తండ్రి పరిశుద్ధాత్మ కూడా పనిచేసినట్లే. తండ్రి పని చేస్తే, యేసు మరియు పరిశుద్ధాత్మకూడా పనిచేసినవారవుతారు. పరిశుద్ధాత్మ పనిచేస్తే, తండ్రి మరియు క్రీస్తు కూడా పనిచేసినట్లే అవుతుంది. "మీరు నన్ను చూస్తే తండ్రిని చూసినట్లే" అని యేసు చెప్పాడు. యేసు పెంతెకొస్తు సమయంలో వచ్చే పరశుద్ధాత్మ విశ్వాసులలో నివసిస్తాడని తెలియ చేసాడు. అదే సమయములో తండ్రియు నేనును వచ్చి 'మేము వానియొద్ద నివాసము చేస్తాము'అని చెప్పాడు. పరలోకసంబంధమైన ప్రతి పనిలో అది సృష్టికార్యమైనా సిలువ కార్యమైనా పెంతెకొస్తు కార్యమైనా అందులో త్రిత్వములో వున్న ముగ్గురు వ్యక్తుల పాత్ర ఇమిడి వున్నది.

పెరికోరిసిస్‌లో వున్న మరో అర్ధమేమనగా, త్రిత్వములోని ఒక వ్యక్తిలో మనకు కనిపించే వైఖరి, గుణలక్షణాలు మిగతా ఇద్దరిలో కూడా అవే వుంటాయనేది తెలియచేస్తున్నది. కాబట్టి యేసు ఎలా ప్రేమిస్తాడో, క్షమిస్తాడో, స్వస్థపరుస్తాడో అవే తండ్రిలోను పరిశుద్ధాత్మలోను కనిపిస్తాయి. ఆ ప్రకారమే యేసు ఎలా తగ్గించుకున్నాడో, సమర్పించుకున్నాడో, విధేయత చూపించాడో అవే తండ్రిలోను పరిశుద్ధాత్మలోను కూడా వున్నాయి.

**ముగింపు**

తండ్రి కుమారుడు పరిశుద్ధాత్మ నిత్యులైయుండి సమాంతర అధికారముగలవారుగా వున్నారు, వారిలో ఎక్కడా హెచ్చు-తగ్గుల తారతమ్యాలు లేవు. నిత్యుడైన దేవుడు ఎల్లప్పుడు ఒకే రీతిగా ఉండువాడు, ఆయనలో శ్రేణులనేవి లేవు. ఆ రీతిగానే స్త్రీ పురుషులిరువురు కూడా సమాంతరశ్రేణిలో వున్నారు!

**★త్రిత్వమనేది ప్రారంభ సంఘానికి ముఖ్యమైన మూలరాయి**

**నైసియా - కాన్స్టాంటినోపెల్** - “అద్వితీయుడైన తండ్రి అన్ని తరాలకు ముందున్నవాడు... ఆయన ఉత్తముడు.....ఆయనయందే సంపూర్ణ సారము కలదు”

**ఆతనేసియన్** “త్రిత్వమందు ముందు వెనుక...తక్కువ ఎక్కువ బేధములు లేవు”

మరింత సమాచారము కొరకు - ‘కప్పడోసియన్ ఫాదర్స్’ ను పరిశీలించండి.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అధ్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

## 1కొరింథీ. 14:33లో చోటుచేసుకున్న వివాదము ఎలాంటిది?

Key Term
**punctuation**
Translators must choose

ప్రాచీన గ్రీకు ప్రతులలో విరామచిహ్నాలు - కామాలు, ప్రశ్నగుర్తులు, కొటేసన్లు, ఫుల్‌స్టాప్‌లు వంటివి లేవు. ఈ భాషా వివరణ చాలా చిన్నదిగా కనిపించినప్పటికి, వాక్యభాగమును తర్జుమాచేసి వివరించే సమయమలో అతి గొప్ప వ్యత్యాసమును తీసికొచ్చేదిగా వుంటుంది. ఉదహరణకి, 1కొరింథీ. 14:33లో వున్న కాలపు గుర్తు పౌలు సంఘానికిచ్చిన ఆదేశములోని అర్థమును మార్చివేసింది.

"అలాగే  దేవుడు సమాధానమునకే కర్త గాని అల్లరికి కర్త కాడు, పరుశుద్ధుల సంఘములన్నిటిలో స్త్రీలు మౌనముగా వుండవలెను"

"అలాగే **పరుశుద్ధుల సంఘములన్నిటిలో దేవుడు సమాధానమునకే కర్త** గాని అల్లరికి కర్త కాడు. స్త్రీలు సంఘములో మౌనముగా వుండవలెను"

**ఇక్కడ పౌలు కోరుచున్నది 'స్త్రీల మౌనమా?" లేక "సంఘములో సమాధానమా?"**

మూల ప్రతులలలో ఫుల్‌స్టాప్ లేదుగనుక అనువాదకులు వచనము ఎక్కడి వరకు వున్నదో గుర్తించాలి.  వివిధకరాల బైబిలు తర్జుమాలలో ఫుల్‌స్టాప్‌లను ఆయా భాగాలకు జత చేసారు. ఈ వచనభాగములో 'పరిశుద్ధుల సంఘములన్నిటిలో' అనునది ముందు భాగములోనిదా లేక తర్వాతి భాగములోనిదా గమనించాలి. ఫుల్‌స్టాప్ సమాధానము తర్వాత వచ్చినట్లయితే సంఘములన్ని టిలో స్త్రీలు మౌనముగా వుండవలెను అను అర్థము వర్తిస్తుంది. అయితే ఫుల్‌స్టాప్ పరిశుద్ధులు తర్వాత వచ్చినట్లయితే సమస్త సంఘాలలో దేవుడు సమాధానమునకే కర్త గాని అల్లరికి కర్త కాడు అని అర్థము వస్తుంది. ఫుల్‌స్టాప్‌ను బట్టి గొప్ప సమస్య ఏర్పడింది. వీటిలో ఏది సరైనదో మనమెలా గుర్తించగలము?

**మనము ఎలా తెలుసుకోగలము....**

1. 1కొరింథీ. 14లో మూడు గుంపులవారిని మౌనముగా వుండవలెనని పౌలు సెలవిస్తున్నాడు: భాషలు మాట్లాడేవారు, ప్రవచించువారు, మరియు స్త్రీ సమాజం. అతడు మూడు గుంపుల వారికి మాట్లాడుటకు స్వేచ్ఛనిస్తున్నాడు.  (1కొరింథీ. 14లో  మెలిక (చియాస్మ) వున్నదా, అసలు మౌనముగా వుండవలసినదెవరు? ఒన్ పేజర్ చూడండి). ఈ మెలిక నిర్మాణమందు, పౌలు తన ముఖ్య ఉద్ధేశమును కొరింథీలో వు1ఃన్న సంఘానికి నాలుగు సార్లు జ్ఞాపకము చేస్తున్నాడు. మొదటిగా సంఘము క్షేమాభివృద్ధి నొందాలి (14:26)రెండవదిగా సమాధానముగా వుండాలి (14:33), మూడవదిగా తెలియనివాడుగా వుండకూడదు (14:37-38), నాల్గవదిగా క్రమముగా వుండాలి (14:40). కాబట్టి "పరిశుద్ధుల సంఘములన్నిటిలో " అనగా విశ్వవ్యాప్త

మైన అన్ని సంఘాలకు ఇవి వర్తించే ఆదేశాలుగా వున్నాయి. సంఘములన్నిటిలో దేవుని సమాధానమును క్రమమును వుండవలెను.

2. బైబిలుపరమైన వ్యాకరణ ప్రక్రియను ఒకసారి అలా వుంచి, స్త్రీలు ప్రార్థనచేయునప్పుడు ప్రవచించునప్పుడు తమ విషయమై ఎట్టి జాగ్రత్తను కలిగివుండాలో అనేది 1కొరింథీ.11లో పౌలు స్పష్టీకరించాడు. దానికి ముందున్న అధ్యాయాలలో అతడు ఏమి వ్రాసాడో అనేది కూడా మరచిపోలేదు. బహిరంగారాధనలలో స్త్రీలు మాట్లాడుటను గూర్చి మర్యాదక్రమమును తెలియచేసిన పౌలు, వెంటనే పరిశుద్ధుల సంఘములో స్త్రీ మౌనముగా వుండాలని చెప్పుటల అర్థములేనివాడుగా మాట్లాడుతున్నాడా? లేదు!

3. దేవుడు అన్ని కాలాలలో అన్ని సందర్భాలలో అన్ని ప్రదేశాలలో అన్ని సమావేశాలలో స్త్రీలు మౌనముగా వుండాలని కోరుతున్నట్లు నీ హృదయములో అనుకొనుచున్నావా? అలాగైతే, స్త్రీల ం ఎన్నడూ పాటలు పాడకూడదు, సాక్ష్యాలు చెప్పకూడదు, ప్రార్థనలు గట్టిగా చేయకూడదు, పిల్లలకు బోధ చేయకూడదు, ప్రకటనలు చేయకూడదు, వాక్యము ప్రకటించకూడదు. ఇంకెప్పుడూ అలా వుండిపోవల్సిందే!

## పౌలు నాలుగుసార్లు "ఆరాధనలోని క్రమమును" గూర్చి నొక్కిచెప్పాడు

### ముగింపు

వాక్యభాగమంతటా పౌలు ఆరాదనలోని "క్రమమును" గూర్చి నొక్కిపలుకుతున్నాడు. 1కొరింథీ.14లో సమాధానముతో కూడిన ఆరాధనను జరిగించుటను గూర్చి చెప్పబడిన నాలుగు సందర్భాలు మొలికను (చియాస్మ) తీసివేసాయి. పౌలు దీనిని గూర్చి బహు స్పష్టముగా తెలియచేసాడు. ఫుల్‌స్టాప్ సరైన స్థలములో పెట్టకపోవుట వలన కలవరము ఏర్పడింది. ప్రతి సంఘము దైవ క్రమమును సమాధానమును కలిగివుండవలెను.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అధ్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

## 1కొరింథీ. 14వ అధ్యాయములో మెలికవంటిది (ఖైయసం) వున్నదా, మౌనముగా వుండాల్సినదెవరు?

Key Term
**chiasm**
A-B-C-C-B-A

**అవున ఇక్కడ ఒక అందమైన మెలిక వున్నది.**భాషా ప్రయోగ నిర్మాణమందు, గ్రీకు అక్షరము 'ఖి', 'ఎక్స్' సమాంతరార్ధముగా వుంటుంది. (i.e. ABBA or ABCBA or ABCCBA). పౌలు కొరింథీ సంఘములో వున్న క్రమహీనతను గూర్చి కలవరమును గూర్చి తెలియచేస్తున్నాడు. 1కొరింథీ. 14:34-40లో వున్న పౌలుయొక్క నిర్మాణక్రమమును గూర్చి పరిశీలించండి.



చెయ్యి - ఎ
మోచెయ్యి - బి
భుజము - సి
భుజము - సి
మోచేయి - బి
చెయి - ఎ

| | | |
|---|---|---|
| **14:26 - ముఖ్యాంశ పరిచయం** | **- "సమస్తం సంఘక్షేమాభివృద్ధి కొరకు"** | |
| 14:28 - భాషలు నిశ్శబ్దం | - | ఎ |
| 14:30 - ప్రవచనము నిశ్శబ్దం | - | బి |
| **14:33 - ముఖ్యాంశ పునరుధ్ఘరుణ** | **- దేవుడు సమాధానమునకే కర్తగాని అల్లరికి కాడు** | |
| 14:34 - స్త్రీలు నిశ్శబ్ధం | - | సి |
| 14:36 - స్త్రీలు మాట్లాడవచ్చు | - | సి |
| **14:37-38 - ముఖ్యాంశ పునరుధ్ఘరుణ** | **- ప్రభువు ఆజ్ఞ - తెలియకుండుట** | |
| 14:39 - ప్రవక్తలు మాట్లాడవచ్చు | - | బి |
| 14:39 - భాషలు మాట్లాడవచ్చు | - | ఎ |
| **14:40 - ముఖ్యాంశముతో ముగింపు** | **- 'సమస్తము క్రమముగాను మర్యాదగాను'** | |

### పౌలు ఆరాధన క్రమమునుగూర్చి నాలుగు ముఖ్యాంశాలు ప్రస్తావించాడు

**ఆధ్యాత్మిక సవరణలో మూడు గుంపులవారిని మౌనముగా ఉండమని ఆదేశించాడు**

కొరింథీలో వున్న సంఘమందు అనేక సమస్యలు వుండినవి. వాటిని ఒకొక్కటిగా పౌలు పరిష్కరిస్తూ వచ్చాడు. కొద్దిమంది తాము ఆత్మీయులమని భావిస్తూ , సంఘములో ప్రతి ఒక్కరూ ఏ విధముగానైనా మాట్లాడవచ్చనే స్వేచ్ఛను కల్పించారు. ఈ స్వేచ్ఛ గొప్ప కలవరానికి క్రమహీనతకు దారితీసింది. కాబట్టి పౌలు ఆ సమయంలో కొద్దిమంది భాషలు మాట్లాడుటలోను, ప్రవచించుటలోను, ఊరికే మాట్లాడుటలోను కొన్ని హద్దులను ఏర్పరిచాడు. అట్టివారి విషయమై పౌలు 'సిగాటో' అనే పదాన్ని వుపయోగించాడు. ఎందుకంటే వారు బహు విభేదానికి కారకులయ్యారు. కావున పౌలు ఆ మూడు గుంపులవారిని "మౌనంగా వుండమని" ఆదేశించాడు.

**పౌలు సన్యాసవైఖరిని సరిచేస్తు మూడు గుంపులవారికి స్వేచ్ఛనిచ్చాడు**

సన్యాస వైఖరి గలవారు ప్రతి స్వేచ్ఛను నిర్బంధించుచూ, ప్రవచించుట భాషలు మాట్లాడుటను నిలిపి వేయగోరారు. స్త్రీలు మాట్లాడుట అవమానకరమని వారు భావించారు. కాబట్టి పౌలు అట్టి సన్యాసులను 'దేవుని వాక్యము మీయొద్ద నుండియే బయలువెళ్లెనా?' మీయొద్దకు మాత్రమే వచ్చెనా? అంటూ 36 వచనములో గద్దిస్తూ స్త్రీలకున్న నిర్భంధమును ఎత్తివేసాడు. 39వచనములో వున్న మెలికను సరిచేస్తూ భాషలు మాట్లాడుటకును ప్రవచించుటకును స్వేచ్ఛను కల్పించాడు.

**సమస్య సంపూర్తిగా పరిష్కరించబడింది**

పౌలు కొరింథీ సంఘములో వున్న క్రమహీనతను సరిచేసి కార్యనిర్వాణ పద్ధతిని ఏర్పాటుచేసాడు. భాషలు మాట్లాడేవారికి (స్త్రీలు పురుషులు) ఒక క్రమము, ప్రవచించువారికి (స్త్రీలు పురుషులు) ఒక క్రమము, ఊరికే మాట్లాడే అంతరాయం కలిగింగే స్త్లీలకు ఒక క్రమము ఏర్పాటుచేసాడు. ఈ కార్యప్రణాళికంతయు దేవుని వుద్దేశానుసారమై సంఘములో అర్ధవంతముగాను, క్రమముగాను, జ్ఞానయుక్తముగాను దైవారాధన జరిగించుటకు దోహదపడింది.

**ముగింపు**

పౌలు ప్రవేశపెట్టిన ఈ ఏర్పాటు కొరింథీ సంఘములో ఒక ఐక్యతను సమాధానమును తీసికొచ్చింది. పౌలు రెండు ముఖ్య గుంపులద్వారా (ఆత్మావరణ, సన్యాసవాదన) తలెత్తిన ఈ గందరగోళాన్ని చక్కగా పరష్కరించాడు. పౌలు మొదటిగా భాషలు, ప్రవచనాలు, ప్రశ్నించే స్త్రీలు వంటివారికి పరిమితులు ఏర్పరచి క్రమపరిచాడు. పిమ్మట సన్యాసమతస్తులను సరిచేసే ఈ మూడు గుంపుల వారికి స్వీచ్ఛనిచ్చాడు.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

## సంఘములో స్త్రీ మాట్లాడుట అవమానమా?

**Key Term**
**Corinthian Slogans**
**Spirituals — Ascetics**

ఎంతమాత్రం కాదు! సంఘములో తన కుమార్తెలు మాట్లాడుట దేవుడు అవమానకరముగా ఎంచడు. ఇట్టి బోధ ఆయన హృదయాన్ని గాయపరుస్తుంది. అసలు ఈ ఆలోచన ఎక్కడి నుండి వచ్చింది? సంఘస్థాపకుడైన పౌలు కొరింథీయులకు తన కాపరి పత్రికను వ్రాస్తు స్పర్శలేని సంఘాన్ని సరిచేస్తున్నాడు. 1కొరింథీ. 14:34-40 వచనాలను లోతుగా ఆలోచిద్దాము:

"స్త్రీలు సంఘములలో మౌనముగా వుండవలెను, వారు లోబడియుండవలసినదే గాని, మాటలాడుటకు వారికి సెలవు లేదు. ఈలాగు ధర్మశాస్త్రమును చెప్పుచున్నది. వారు ఏమైనను నేర్చుకొనగోరినయెడల, ఇంట తమ తమ భర్తల నడుగవలెను. సంఘములో స్త్రీ మాటలాడుట అవమానము. దేవుని వాక్యము మీయొద్దనుండియే బయలువెళ్లెనా? మీయొద్దకు మాత్రమే వచ్చెనా? ఎవడైనను తాను ప్రవక్తయైనను అత్మసంబంధియైనను తలంచుకొనిన యెడల నేను మీకు వ్రాయుచున్నవి ప్రభువుయొక్క ఆజ్ఞలని అతడు దృఢముగా తెలిసికొనవలెను. ఎవడైనను తెలియనివాడైతే తెలియని వాడుగానే యుండనిమ్ము"

## పౌలు కొరింథీలోని నినాదాలను పలుమార్లు ప్రస్థావించి వాటిని సరిచేస్తూ వచ్చాడు




**కొరింథీలో  రెండు వ్యతిరేక గుంపులు - ఆధ్యాత్మికులు  మరియు సన్యాసులు**

కొరింథీ సంఘమందు రెండు బలమైన దృక్పధాలుగల గుంపులుండినవి. పౌలు పలుమార్లు ఈ రెండు గుంపులను సరిచేస్తు వచ్చాడు. ఆధ్యాత్మికులు సమస్తాన్ని అనగా- విగ్రహాలకు బలియిచ్చినవాటిని తినుట, అపరిమితమైన లైంగిక అభ్యాసాలు, అతి తిండిబోతుతనము, స్వేచ్ఛగా భాషలు మాట్లాడుట, ఇష్టమొచ్చినట్లు నమ్రతలేని లేక  ఆచారపరమైన వస్త్రాలను ధరించుట వంటివి అనుభవింపగోరారు. మరోప్రక్క, సన్యాసవర్గానికి చెందినవారు. వీరు ఏదైతే స్వేచ్ఛగా వున్నదో అనగా బలిఅర్పణను తినుట, లైంగిక సంబంధాలను కలిగివుండుట, వివాహము చేసికొనుట, భాషలుమాట్లాడుట, ప్రవచించుట,

స్త్రీలు ప్రసంగించుట, వంటి వాటిని నియంత్రించే ప్రయత్నాలు చేసేవారు. (1కొరింథీ. 14లోని ఖైయసమ్ సంబందించిన ఒన్ పేజర్‌ను చూడండి).

## ఎవరు ఏం చెప్పారు?

పౌలు తాను కొరింథీయులకు వ్రాసిన రెండు పత్రికలలో కూడా వారు చెప్పిన ఉదహరణలను తీసికొని వాటిని పరిష్కరించాడు. ఉదహరణకి కొరంథీయులనేవారు - “నేను పౌలువాడను” ‘నేను కెఫావా డను” లేక “కడుపు భోజనము నిమిత్తమే” “అన్నియు చేయదగినవే” “పురుషుడు స్త్రీని ముట్ట కూడదు” వంటివి. గ్రీకులో విరామచిహ్నాలు లేవు. కాబట్టి పాఠకులు ఎక్కడా పొరపాటు పడకుండా, భక్తిహీనులైన కొరింథీయలు ఉదహరణలను పౌలు సందర్భాన్ని బట్టి ఏ విధంగా దిద్దుబాటు మాటలతో జవాబిచ్చాడో అనేది అర్ధము చేసకోవాలి.

“సంఘములో స్త్రీ మాట్లాడుట అవమానము” అనేది దేవుని ఉద్దేశముకాదు గనుక దీని విసయమై మనము ధైర్యముగా వుండవచ్చు. ఇది పౌలు ఆదేశము కాదు. ఇది కొరింథీ సన్యాసులకు సంబంధించిన వాదోపవాదం. దీనిని పౌలు సరిచేసాడు.!

## ఇట్లి భయంకరమైన, అసత్యమైన, అవమానకరమైన నియమాన్ని పౌలు ఏ విధంగా సరిచేసాడు?

పౌలు ఇక్కడ ఒక గ్రీకు (η)చిహ్నాన్ని వాడాడు. ఇది ఒక ప్రశ్నకు జవాబు చెప్పే సమయంలో ప్రతిపక్షంగా ఎందుకు, అవకాశమేలేదు, అది వెద్రిమాట అనే సందర్భాలలో వాడుతారు. ఇది ఒక అక్షరమే గాని


[1]for [3]it is for a woman to speak in a church.
36 ἢ ἀφ' ὑμῶν ὁ λόγος τοῦ θεοῦ ἐξῆλθεν,
Or from you [2]the [3]word – [4]of God [1]went forth,
ἢ εἰς ὑμᾶς μόνους κατήντησεν; 37 Εἴ
or to you only did it reach? If

పదము కాదు, అయినప్పటికి సంపూర్ణ నిరాకరణను సూచించేదిగా వుంటుంది. “దేవునివాక్యము మీ యొద్ద నుండే బయలువెళ్లెనా? మీయొద్దకు మాత్రమే వచ్చెనా?” అని పౌలు 1కొరింథీ. 14:36 సవాలుచేస్తున్నాడు. ఈ సన్యాసివర్గము వారు ‘తాము మొదటివారు కడపటివారు’ అని అనుకునే వారు. వారు దేవుళ్లా? స్త్రీ మాట్టాడుట అవమానకరమని స్త్రీలందరిని నిర్భందించుటకు మీరెవరు? అని పౌలు ప్రశ్నిస్తున్నాడు. పౌలు ηఅనే ఈ అక్షరాన్ని రెండుసార్లు వుపయోగించి చట్టపరమైన కొరింథీయులను ఏ విధంగా సరిచేసాడో గమనించండి.

**ముగింపు**

పౌలు జ్ఞానవంతులను చట్టపరమైన కొరింథీయులను ఇద్దరికి కూడా సవాలు విసిరాడు. క్రీస్తు శరీరములో విశ్వాసిగా వున్న ప్రతి స్త్రీ, పౌలు యొక్క సవరణనుబట్టి మాట్లాడుటకును, పాడుటకును, ప్రార్థించుటకును, ప్రవచించుటకును, భాషలు మాట్లాడుటకును అనుమతించబడిరి. అయితే ఇవన్నియు క్రమముగాను ఇతరులకు మర్యాదపూర్వకముగాను వుండవలెను.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

## పురుషుల కంటే స్త్రీలు సులువుగా మోసపోతారా?

Key Term
**Artemis**
Mother Goddess of Ephesus

అవును కొన్ని సమయాలలోనే, అన్ని సమయాలలో కాదు!
బౌద్ధమతాన్ని ప్రారంభించనదెవరు? బుద్ధుడు.
ఇస్లాంనీ? మహమ్మద్. మార్మనిజమ్? జోసప్ స్మిత్.
ఈ ముగ్గురు వ్యక్తులు లక్షలాది ప్రజలను ఆధ్యాత్మికమగా ప్రభావితం చేసారు. స్త్రీ పురుషులనేకులు మోసపరచబడి అనేకులను దారి తప్పించేవారుగా మారారు మోసమనేది ఒక పాప బాబుకు సంబంధించినది కాదు అది మానవాళికి సంబంధించినది.

కొద్దిమంది 1తిమోతి 2వ అధ్యాయమును చదివి స్త్రీలు ఎన్నడూ ప్రసంగించకూడదని బైబిలు చెప్పుచున్నదని నమ్ముతారు. సౌలు ప్రపంచవ్యాప్తముగా అన్ని సమయాలలోను అన్ని సాంప్రదాయాలలోను స్త్రీలు ప్రసంగించుట నిషేదించాడని అనేకులు నమ్ముతారు. ఎందుకు? హవ్వ మోసపరచబడింది గనుక, స్రీలందరూ చాలావరకు సులువుగా మోసపరచబడతారని వారి నమ్మకం.
1తిమోతి 2:14 సెలవిస్తుంది:

మొదట ఆదామును తరువాత హవ్వయును నిర్మింపబడిరి కాదా,
మరియు ఆదాము మోసపరచబడలేదు గాని, స్త్రీ మోసపరచబడి అపరాధములో పడెను”

### ఎఫెసీలో అర్తెమి భిన్నమతము



బైబిలు వాక్యభాగాలు మనకు అర్ధము కావాలంటే, ముఖ్యముగా అందులో వున్న సందర్భాన్ని అర్ధము చేసికొనుట ముఖ్యము. ఎఫెసు మొదటి శతాబ్ధములో విలాసవంతముతోను, అనైతికత్వముతోను, జ్ఞానమును వెదికేదిగానువుండి పేరు ప్రఖ్యతిగల గొప్ప నగరముగా ప్రసద్ధికెక్కింది. ఇది ఒక విగ్రహారాధన సంబంధమైన వ్యాపార కేంద్రము (అపో.19:23-41 చూడండి). ఎఫెసీలో అర్తెమిదేవిని (డయానా) పూజించేవారు. ఆమెకు నిర్మించిన బంగారు గోపురము ప్రపంచ ఏడు వింతలులో ఒకటిగా ఎంచబడింది. దానిని కట్టుటకు 120 సంవత్సరాలు పట్టింది. అది సముద్రము నుండి కనబడేది.



అర్తెమిదేవి చాలా శక్తివంతమైన సంతానోత్పత్తి దేవతగా పిలువబడేది. ఆమె చిత్రపటమందు ఇరువైనాలుగు రొమ్ములు నగ్నంగా (లేక చిన్నచిన్న నీటి సంచులుగా) కనిపించేవి. ఆమె ఆసియా తల్లిగా ప్రసిద్ధిగాంచింది. ఆమెకు మానవజీవితంపై దురాత్మలపై ఉన్నతాధికారము కలదని ప్రజలు విశ్వసించి ఆరాధించేవారు. ఎపెసీయులు ఆదాముకు ముందే తల్లియైన హవ్వ వుందని భావించి (అర్తెమిదేవితోపాటు) పండుగ జరుపుకునేవారు. దాచబడిన జ్ఞానమును సంపాదించుట మేలని దానిని బట్టే నేడు ప్రజలు జ్ఞానోదయమును కలిగివున్నారని తలంచేవారు. నగరము అట్టి జ్ఞానాధికారము తోను నింపబడివుండేది. సంఘానికి లోపల వెలుపల విస్తారమైన అబద్ధబోధ చోటుచేసుకుంది. ఇక్కడున్న సంఘాన్ని సత్యములోనికి నడిపించుటకు తిమోతి చాలా ప్రయాసపడ్డాడు.

### ఎఫెసులో పౌలు సరిచేసిన అబద్ధబోద ఏమిటి?

సాంప్రదాయపరమైన మతవిశ్వాసపు కల్పనాకథలను గూర్చి పౌలు తిమోతికి కొన్ని మూల సిద్ధాంతాలను వుపదేశించాడు:

- స్త్రీ పురుషుని కంటే ముందు సృష్టింపబడలేదు గాని పురుషుడే స్త్రీ కంటే ముందు సృష్టింపబడినాడు.
- మంచి చెడుల తెలివిని బట్టి స్త్రీకి జ్ఞానోదయము కలుగలేదు. ఆమె మోసపరచబడింది.
- హవ్వ నుండి కలిగిన జ్ఞానము మేలుకరమైనది కాదు. వాస్తవానికి ఆమె పాపము చేసిన స్త్రీగా వున్నది.

## ఎఫెసులోని అర్తెమిదేవిని గూర్చిన భిన్నమత విశ్వాసాలకు పౌలు జవాబు

### ముగింపు

కొద్దిమంది క్రైస్తవ బోధకులు స్త్రీలు బైబిలును బోధించుటలో హద్దులు ఏర్పరుస్తారు ఎందుకంటే స్త్రీలు సులభముగా మోసపోతారని వారి భావన. ఇట్టి వివరణ పౌలు ఉద్దేశాన్ని నిరర్ధకము చేయుచున్నది. పౌలు అర్తెమిదేవి విషయమైన మతవిశ్వాసపు తప్పుడు సిద్ధాంతాన్ని నిరర్ధకము

చేస్తున్నాడు. సృష్టి క్రమములో మొదట పురుషుడని చెప్పుటలో కేవలం పురుషులు మాత్రమే బోధించాలి వారికే అధికారమున్నదని ఋజువుచేయుటకు కాదని గుర్తించాలి.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అధ్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

# స్త్రీ దైవాధికారముతో వాక్యాన్ని బోధంచగలదా?

**Key Term**

**Αύθεντεο**

*authenteo* = "authority" (Good or Bad?)

**బోధించగలదు. గాని అది అందులో భక్తిహీనత వుండరాదు!**

దేవుడు తన పరిచర్యాభివృద్ధి కొరకు  సత్‌భక్తులను దీనులను కోరుకుంటాడు. అయితే అన్యప్రాంతమైన ఎపెసులో అబద్ధ బోధకులు సంఘమందు విస్తరించారు. తిమోతికి వ్రాసిన మొదటి పత్రికలో పౌలు పలు1ఃమార్లు కల్పనాకథలను గూర్చిన అబద్ధబోధకులనుగూర్చి వంశావళుల లను గూర్చి ప్రస్తావించాడు. వారిని గూర్చి నపుంసక పదజాలముతో  మాట్లాడుతూ... అట్టి ప్రజలు, కొద్దిమంది, వీరు, వారు అంటు సంబోధించాడు. ఈ నపుంసక పరిభాష నందు అబద్ధ బోధకులలో స్త్రీ పురుషులిద్దరు వున్నారని సూచించుచున్నది. (1తిమోతి 1:3-7, 4:7, 5:15, 6:3, 6:9, 6:17-18, 6:20).పౌలు అబద్ధబోదలన్నియు వెంటనే తీసివేయబడాలని కోరుకున్నాడు. మరి ముఖ్యముగా (1తిమోతి 2:11-12) పౌలు ఒక ప్రత్యేకమైన అదికారము/అబద్ధబోధపై దృష్టి నిలిపాడు.

"స్త్రీలు మౌనముగా వుండి సంపూర్ణ విధేయతతో నేర్చుకొనవలెను.
స్త్రీ మౌనముగా వుండవలసినదేగాని, ఉపదేశించుటకైనను పురుషునిమీద
అధికారము చేయుటకైనను ఆమెకు సెలవియ్యను"

**మౌనముగా వుండుట, నేర్చుకొనుట, స్త్రీ ఉపదేశించుట ...**

అధికారమును గూర్చి ఈ వాక్యభాగమందు వ్రాయబడిన ప్రత్యేక పదమును మనము దాటిపోక ముందు ఇందులోని రెండు విషయాలను గుర్తించుట అవసరము.

1. జాగ్రత్తగా చూడండి. పౌలు 2:9లోని 'స్త్రీలు" అనే బహు వచనమును 2:11-15లో స్రీ అనే ఏక వచనమును వాడాడు. మెలికగా కనిపించే ఈ బహువచనము/ఏకవచమందు బహువచన మును ఒక మూలపదముగా తీసికోవాలి. పౌలు ఒకవేళ స్త్రీలందరిని గూర్చి విశ్వవ్యాప్తముగా చెప్పగోరితే, వాక్యమంతటిలో ఎందుకు బహువచనాన్ని వాడలేదు? దీనినిబట్టి చూసినప్పుడు, కేవలం అప్పుడు ఎఫేసీలో వున్న అబద్ద బోధకులకు తప్ప నేడు ఇది అందరికి వర్తించదని మనము గ్రహించాలి.

2. పౌలు ఒక స్త్రీని ఉద్దేశించి ప్రత్యేకముగా ఇక్కడ మాట్లాడాడు. ఆ స్త్రీని  ఒక విద్యార్థివలె నేర్చుకొనవలసిందిగా ఆదేశించాడు. పౌలు అబద్ధ బోధకులలో (స్త్రీ పురుషుల) ఒక పునరుత్థరణ తీసుకురావాలనుకున్నాడే తప్ప ప్రపంచములో స్త్రీలందరూ మౌనముగా వుండాలని వుద్దేశించలేదు.

**అథటియో = ఒక్కసారి మత్రమే**

పౌలు తన వ్రాతలన్నిటిలో అధికారమును గూర్చిన ఈ అసాధారణ  పదమును ఒకేఒక్కసారి మాత్రమే ప్రయోగించాడు. పౌలు మరియు ఇతర గ్రంథకర్తలు అధికారమును గూర్చి మాట్లాడే సమయములో ‘ ఎక్సోసియా’’ అనే పదమును వాడారు. అది నూతననిబంధనలో 105 సార్లు పేర్కొనబడింది. ఈ అథటియో ఒక ప్రత్యేక పరిస్తితిని జ్ఞాపకము చేసేదిగా వున్నది. ఈ ప్రత్యేక పదము అపోక్రిఫా వాక్య భాగాలలో రెండుమార్లు వాడబడింది. ‘పిల్లల బలిఅర్పణ’ మరియు ‘నరహత్య’ సందర్భాలలో దీనిని వుపయోగించారు (పాలోమోను జ్ఞానగ్రంథమును 12:6 చూడండి). మరియు ‘ప్రారంభికుడు’ అని ఒకవ్యక్తిని పిలిచే సందర్భములో వాడారు (3 మక్కాబీయులు 2:28-29 చూడండి). ముఖ్య విషయ మేదనగా ఈ అథటియో అనేది అధికార విషయంలో సర్వసాధారణముగా వుపయోగించే పదము కాదు. (పురుషుల కంటే స్త్రీలు సులభముగా మోసపోతారా? ఒన్ పేజర్ని చూడండి). అర్తెమీని సేవించే స్త్రీలు పురుషులపై శాప వచనాలను ఉచ్ఛరిస్తారు, బహుశ ఈ స్త్రీ వారి వలె వుండవచ్చని కొద్దిమంది నమ్ముతారు.

**అథటియోలో మంచి - చెడు**

పౌలు అనుమతించని అధికారము ఎటువంటిది? ఇక్కడ  మనకు రెండు అవకాశాలున్నాయి.

1. దైవభక్తిగల స్త్రీలకున్న అధికారమును నియంత్రిస్తు పౌలు మాట్లాడుతున్నాడా?

2. తమ్మునుతాము చూపించుకొనుట, దోచుకొనుట, పురుషులపై ఘాతకమైన అధికారమును చూపించే స్త్రీలను నియంత్రిస్తూ మాట్టాడుతున్నాడా? విషయము ఎంతో స్పష్టముగా అర్థమౌ చున్నది. పౌలు తమ్మునుతాము చూపించుకునేవారిని, గర్వముతో నిండియున్న అబద్ధ బోధకులనుగూర్చి మాట్లాడుతూ వారిని నియంత్రిస్తున్నాడు.

**పౌలు ఈ అథటియో అనే పదమును ఎఫెసులోని అబద్ధబోధ విషయమై మాట్లాడుతూ ఎవరుకూడా ఎవరిపై అధికార పెత్తనము కలిగివుండకూడదని ఉద్ఘాటించాడు**

**ముగింపు**

అబద్ధబోధకులందరూ మౌనముగా వుండి అబద్ధాలను బోధించడం మానివేసి సత్యాన్ని నేర్చుకునే వారుగా వుండవలెను. అబద్ధబోధకులు అధికారమును దోచుకొని విశ్వాసులపై నాడునేడు సంఘముపై పెత్తనము చెలాయించుట పౌలు అనుమతించలేదు. స్త్రీ పురుషులైన దైవభక్తిగల బోధకులు అణుకువకలిగి జీవించాలి.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అధ్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

## సంఘాన్ని ఎవరు నడిపించాలనుటలో పౌలు హద్దులేర్పరిచాడా?

**Key Term**

**τις**

**= whoever, anyone**

అవును, ఏర్పరిచాడు! సంఘ నాయకులను గూర్చిన ప్రత్యేక అర్హతలను పౌలు తెలియచేసాడు. అతడు ఎపిస్కోపోస్ (విచారణకర్తలు), డీకన్స్ (డీకన్లు), ప్రెస్బిటోర్స్ (పెద్దలు) గూర్చి వివరించాడు. అట్టి బాధ్యత అందరికి వర్తించదు. ఇది నైతికత్వంలో ఉన్నతస్థాయి. ఇట్టి అర్హతలను గూర్చి 1తిమోతి 3:1-7 వచనాలను పరిశీలించండి:

"ఎవడైనను అధ్యక్ష పదవిని ఆశించినయెడల అట్టివాడు దొడ్డపనిని ఆపేక్షించుచున్నాడను మాట నమ్మదగినది. అధ్యక్షుడగువాడు నిందారహితుడును, ఏకపత్ని పురుషుడును, మితానుభవుడును, స్వస్థబుద్ధిగలవాడును, మర్యాధస్థుడును, అతిథిప్రియుడును, బోధింపతగినవాడునైయుండి, మద్యపానియు, కొట్టువాడునుకాక, సాత్వీకుడును, జగడమాడనివాడును, ధనాపేక్షలేనివాడునై, సంపూర్ణ మాన్యతకలిగి తన పిల్లలను స్వాధీనపరచుకొనుచు, తన ఇంటివారిని బాగుగా ఏలువాడునై యుండవలెను. ఎవడైనను తన యింటివారిని ఏలనేరక పోయినయెడల అతడు దేవుని సంఘమును ఏలాగు పాలించును? అతడు గర్వాంధుడై అపవాదికి కలిగిన శిక్షావిధికి లోబడకుండునట్లు క్రొత్తగా చేరినవాడై వుండకూడదు. మరియు అతడు నిందపాలై అపవాది ఉరిలో పడకుండునట్లు సంఘమునకు వెలుపటివారిచేత మంచి సాక్ష్యము పొందినవాడైయుండవలెను"

## టిస్ = ఎవరైనా, ఎవడైనా (నపుంసక పదము)

**కేవలం రెండు సర్వనామాలు - టిస్ మరియు టిస్.**

ఈ ఏడు వచనాలలో పౌలు నాయకులను గూర్చి మాట్లాడుతూ రెండు సర్వనామాలు వాడాడు. అవి రెండు కూడా నపుంసక పదానికి సంబంధించినవి. (3:1 టిస్=ఎవడైనను మరియు 3:5 టిస్=ఎవరైనా). పౌలు ఈ టిస్ అనే పదాన్ని వాడి నాయకత్వములో స్త్రీ పురుషుల కిద్దరికి ద్వారం తెరిచాడు. పౌలు ఈ వాక్యభాగములో నాయకత్వాన్ని కేవలం పురుషులకు మాత్రమే ఆపాదించుట లేదు. ఒకవేళ పౌలు ఎనర్ (పురుషుడు) అనే పదాన్ని వుపయోగించి వుంటే అది కేవలం నాయకత్వములో పురుషునికి మాత్రమే వర్తించివుండేది, కాని అతడు (ఎవడైనను ఎవరైనను) అనే పదాన్ని వాడడం జరిగింది. చెప్పబడిన ప్రతి సర్వనామము (ఇంగ్లీష్‌లో 12) నపుంసకపదమైన టిస్

వద్దకే నడిపిస్తుంది. ఆంగ్లభాషలో నపుంసక పదములేదు గనుక ఒకవేళ దానిని వుపయోగించే ప్రతి సందర్భములో ఆమె/అతడు అని వ్రాయవలసి వుంటుంది. అలా ప్రతిసారి వ్రాస్తే అదెంగో చికాకును కలిగించేదిగా వుంటుంది. కాబట్టి చాలావరకు అన్ని తర్జుమాలలో అతడు, అతనికి, అతనియొక్క అనే సులభశైలిలో పదజాలమును వుపయోగించుట జరిగింది. తర్జుమా లోపము వలన భక్తిగల మరియు ఈవులున్న స్త్రీ పురుషులకు నాయకత్వముకైన పౌలు తెరిచిన ద్వారము కనుమరుగైంది. స్త్రీ పురుషులిద్దరు కూడా బయట నిలబడినవారుగా వున్నారు.

## నమ్మకమైన = "ఏకపత్ని పురుషుడు"

వాస్తవముగా ఇక్కడ చెప్పబడుతున్న "పురుషుడు తన భార్యపట్ల నమ్మకస్థుడుగా" లేక "ఏకపత్నీ పురుషుడుగా" వాక్యభాగమేదనగా ... "మయాస్ నెయికోస్ ఆంద్ర" అనేదై వున్నది. పురుషుడు వ్యభిచారము నిసేధించి పరిశుద్ధతకు కలిగి జీవించు సందర్భాన్ని పౌలు ఏకపత్నీ పురుషుడు అంటున్నాడు. ఎఫెసీ సాంప్రదాయములో పురుసులకు అనేక అనైతిక సౌకర్యాలు వుండేవి. అట్టి సౌకర్యాలు స్రీలకుండేవి కావు. కాబట్టి నమ్మకత్వమనేది మిక్కిలి అవసరము. నాయకత్వములో పవిత్రత మరియు నమ్మకత్వము అనునవి చాలా ప్రాముఖ్యమైన గుణలక్షణాలుగా ఎంచబడు చున్నవి. వివాహము పిల్లలు అనేది అర్హతను సూచించేవి కావు ఎందుకంటే యేసుక్రీస్తు మరియు పౌలు కుటుంబాలు లేనివారుగా వున్నారు.మరి ముఖ్యముగా లైంగిక ప్రవర్తనయందు పవిత్రత, నమ్మకత్వము అనేవి ప్రాథమిక అర్హతలుగా వున్నాయి. అశ్లీనతను వీక్షించే వారి హృదయములో పాపము వుంటుంది గనుక వారు స్త్రీలైనా పురుషులైనా దేవునిద్వారా నాయకులుగా వుండుటకు అనర్హులవుతారు.

## ముగింపు

అర్హులైన విశ్వాసులు సంఘములో నాయకులుగా వుండుటకు పౌలు ఉద్దేశపూర్వకముగానే నపుంసార్థముతో వచ్చే ఈ టిస్ అనే పదాన్ని వాడాడు. విస్తారమైన దేవుని పొలములో పనిచేయుటకు ఏదో కొద్దిమందిగా కాక బహు ఎక్కువమంది నమ్మకమైన పనివారు వుండాలని వుద్దేశించాడు. యేసు పనివారి కొరకు ప్రార్థించమని చెప్పాడు. పౌలు అందుకు ద్వారాన్ని తెరిచాడు.

### ★నాయకత్వమును గూర్చిన మరింత సమాచారము

పౌలు 1తిమోతి 3:8-13లో స్త్రీ పురుసులిద్దరిని అర్హులైన పెద్దలుగా సంబోధించాడు. తర్వాత సంఘ పెద్దలను గూర్చి తీతుకు వ్రాసిన పత్రికలో మాట్లాడుతూ 'టిస్' అనే ఒకే పదాన్ని మరలా వుపయోగించాడు. అతడు వాడిన సర్వనామములన్నియు నపుంసకార్థాన్ని సూచించే 'టిస్' అనే పదముతోనే వాడబడ్డాయి.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

## ఇది స్త్రీ పురుషులిద్దరికి వర్తించినప్పుడు ఎవరు ఎవరికి లోబడాలి?

**Key Term**
***ὑποτάσσω***
***hypotasso* = Submit**

### సంఘములోనైనా గృహములోనైనా
### స్త్రీ పురుసులిద్దరూ ఒకరికొకరు లోబడాలి!

ప్రభువుయొక్క హృదయాన్ని ఆయన ధీనత్వపు వైఖరిని పరిచర్యను ప్రతిఫలింప చేయుటకు క్రైస్తవులకు ఒక మంచి అవకాశమున్నది. మనము ఇతరులపై అధికారామును చూపగోరితే, లోకాన్ని పోలి వుంటాము. లోకానికి పరస్పర విధేయత అర్ధము కాదు. ఎఫెసీ 5:21లో పౌలు విశ్వాసులకు కొన్ని ఆదేశాలిచ్చాడు.

### "క్రీస్తునందు భయముతో ఒకనినొకడు లోబడియుండుడి"

**మూలవాక్యము - ఎపెసీ. 5:21**

పౌలు ప్రసంగమందు ఇదొక మూలవాక్యముగా పరిగణించబడుచూ గొప్ప విశిష్టతను సంపాదించుకున్నది. ఈ వచనము "ఆత్మ పూర్ణులైయుండుడి"అనే ఆదేశముతో అవనాభావ సంబంధాలును కలిగివంటూ అదే సమయములో కుటుంబానికి ఒక సాంకేతిక చిహ్నంగా ఎంచబడుచున్నది. "ఒకనినొకడు ఆచరణాత్మకముగా లోబడుటను" గూర్చి క్రీస్తుప్రభువు మరియు సంఘము విషయమై ఈ క్రింది వచనాలు తెలియచేయుచున్నాయి. మనము యేసు అడుగుజాడలలో నడిచేవారము గనుక ఆయన యందు ఒకరికొకరము లోబడవలసినవారమై యున్నాము.

### స్త్రీ పురుషులలో లోబడుట అనునది కేవలం ఒక్క వైపేనా? లేదు!

**పౌలు ఆజ్ఞాపించినది ఎవరికి?**

ఎఫెసీ 5:21-33లో ఆజ్ఞార్ధక ప్రయోగమైన ఆదేశాలు స్త్రీలకు ఇవ్వబడలేదు గాని పురుషులకు మాత్రము మూడు ఆజ్ఞలు ఇవ్వబడినాయి. భర్తలు తమ భార్యలను ప్రేమింపవలెను (5:25, 28,33). మరియు కుటుంబ సాంకేతిక విషయములో మరో రెండు ఆజ్ఞలు భర్తలకు (6:4) అనగా మొత్తము ఐదు ఆజ్ఞలు పురుషులకు ఇవ్వబడినాయి. పిల్లలకు రెండు, దాసులకు ఒకటి ఇవ్వబడినాయి. స్త్రీలకు మాత్రము ఏమి ఇవ్వబడలేదు. స్త్రీల విషయమై చెప్పబడిన క్రియాపదాలు గ్రీకునందు ముందున్న వచనము నుండి పరోక్షముగా సూచించే పదాలుగా వున్నాయి. ఈ వాక్యభాగము

అక్షరానుసారముగా "ప్రభువునకు వలె మీ సొంత పురుషులకు" (5:22) మరియు "భార్యలు ప్రతి విషయములో తమ పురుషులకు" (5:24) అని చెప్పబడినాయి. మరియు ఎఫెసీ.5:33 లో వున్న క్రియాపదము సంశయార్ధక ప్రయోగముగా వుంటూ "మంచి గౌరవం కలిగివుండవలెను" అనే భావనతో అనువాదము చేయబడింది.

**ఈ వాక్యభాగమందు శిరస్సును (కెపాలె) గూర్చిన విషయాలేమిటి?**

యేసు నిజముగా రాజులకురాజై వున్నప్పటికి, పౌలు ఈ వాక్యభాగమందు ఆయనను ప్రభువులకు ప్రభువుగా కాక రక్షకుడుగా వర్ణించుచున్నాడు. యేసు దీనమనస్కుడై పరచర్యచేయువాడుగాను, త్యాగపూరితుడుగాను, రక్షించువాడుగాను వున్నాడు. కెఫాలె నుండి జీవము, ఆశీర్వాదము, పోషణ, సంరక్షణ కలుగుచున్నవ.
(స్త్రీకి పురుషుడు శిరస్సు కాడా? ది ఒన్ పేజర్‌ని చూడండి).

**ఎఫెసీ 4 - 6 లోని ఖయసం(చియాస్మ)**

| | |
|---|---|
| 4:1-6 | ఖైదీగా వున్న పౌలును గూర్చి |
| 4:7-16 | యేసు ఇచ్చు ఈవులను గూర్చి |
| 4:17-32 | అన్యులకును/పొరుగువారిని గూర్చి |
| 5:1-20 | ప్రియులైన పరిశుద్ధులను గూర్చి |
| **5:21-23** | **ఒకరిపట్ల ఒకరి విధేయతను గూర్చి** |
| 5:24 | భర్తలపట్ల భార్యలు గూర్చి |
| 5:25 | భార్యలపట్ల భర్తలుగూర్చి |
| 5:25 | సంఘముపట్ల క్రీస్తును గూర్చి |
| 5:26-27 | క్రీస్తుపట్ల సంఘమును గూర్చి |
| **5:28** | **తనభార్యను ప్రేమించువాడు తన్ను ప్రేమించుకొనువాడు** |
| 5:29 | క్రీస్తు యెడల సంఘము గూర్చి |
| 5:29 | సంఘము యెడల క్రీస్తు గూర్చి |
| 5:33 | భార్యల యెడల భర్తలు గూర్చి |
| 5:33 | భర్తలయెడల భార్యలు గూర్చి |
| 6:1-4 | పిల్లల విధేయతను గూర్చి |
| 6:5-9 | దాసులను గూర్చి |
| 6:10-17 | యేసు యిచ్చే సర్వాంగకవచము/కాపుదలను గూర్చి |
| 6:18-20 | బంధకాలలో వున్న రాయబారియైన పౌలును గూర్చి |

**భార్యభర్తలు ముఖ్యమైన కేంద్రస్థానముగాను, పర్వతశిఖరముగాను, అద్భుతమైన ఖయసంగా వున్నారు.**

**క్రీస్తునందు సహోదర సహోదరీలపట్ల పరస్పరముగా నేను లోబడివుండాలా? అవును!**
**నేను ఎక్కువగా ప్రేమించుచున్న నా భర్త / భార్యకు నేను లోబడివుండవలెనా? అవును!**

**ముగింపు**

ఒకరినొకరు లోబడుట అనునది యేసు చూపిన మాదిరియై యున్నది. అది భార్యభర్తల (సహోదర సహోదరీల) లక్ష్యమైయున్నది. యేసు కాబోవు తన సొంత వధువు (సంఘము) అవసరతలను తీర్చు నిమిత్తము తన్నుతాను పరిమితిగలవాడుగాను, పరిత్యజించుకొనినవాడుగాను, తగ్గించుకొనినవాడుగాను వున్నాడా? అవును, వున్నాడు!

ఎఫెసీ 5వ అధ్యాయము ప్రకారము స్త్రీ పురుషులిరువురు ఒకరిపట్ల ఒకరు పరస్పర విధేయత చూపించినప్పుడు  లోకము దానిని గమనిస్తుంది. అప్పుడు మనము దీనులముగాను, శ్రేష్టమైనవారముగాను వుండి యేసువలె చీకటిని పారద్రోలుతాము!

**నాలుగు ముఖ్యమైన  ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

# బైబిలెక్కడైనా వ్యత్యాసముతో కూడిన స్త్రీ పురుషుల పాత్రలను గూర్చి చెప్పిందా?

**Key Term**
**Role**
**What people do...**

లేదు! స్త్రీ పురుషుల మధ్య వ్యత్తాసముతో కూడిన పాత్రలను గూర్చి బైబిలు ఎక్కడా చెప్పలేదు. బైబిలులో ఎక్కడ కూడా నాయకత్వము పురుషులదని, వంటచేయుట స్త్రీల పనని చెప్పబడలేదు. పాత్రనిర్వాహణలు మార్చుకొనదగినవిగా వున్నాయి. చాలవరకు అనేకులు ఉద్యోగం చేస్తారు. సాంప్రదాయపరముగా స్త్రీ పురుషులిరువురు కూడా ఉద్యోగాలు చేయవచ్చు. అయితే ఇది క్రైస్తవ నాయకత్వ (పరిచర్య) ప్రస్థావన కొచ్చినప్పుడు, కొద్దిమంది దీనిని మార్పుచేసి లింగబేధాన్నిబట్టి నాయకత్వాన్ని నియమించే వారుగా వున్నారు.

**స్త్రీ పురుషుల పాత్రలను గూర్చిన చిన్న నమూనా**

వంటచేసే పని ఎవరిది? రెస్టారెంట్‌లో వంటచేస్తున్న వ్యక్తి ఎవరు?
పిల్లలను క్రమశిక్షణలో పెట్టే పాత్ర ఎవరిది? విమనాలను ఎవరు నడిపిస్తారు? పరిశ్రమలలో పనిచేసేదెవరు?
బట్టలు కుట్టే పాత్ర ఎవరిది? పిల్లలకు చదువునేర్పించేదెవరు? నిస్సహాయస్తితిలో వున్నవారిని కాపాడువారెవరు?
వ్యయసాయ/తోట పనిచేయువారెవరు? పడకలను తయారు చేయువారెవరు?
పట్టణమును, నగరమును, దేశమును పరిపాలించునదెవరు?
బుట్టలల్లుట ఎవరిపని? పచ్చికను కత్తిరించే పని ఎవరిది? వార్తలను ఎవరు ప్రసారము చేస్తారు?
ప్రార్థనచేసే పని ఎవరిది? డైపర్లు మార్చే పని ఎవరిది? ధన నిర్వాహణ పని ఎవరిది?
సువార్త పరిచర్య ఎవరు చేస్తారు?

## "పాత్రాధీనమును" గూర్చిన క్లుప్త చరిత్ర

చాలావరకు ప్రాచీన సంఘ పితామహులు, పురుషులు స్త్రీలపై ఆధిపత్యముగలవారని నమ్మృతారు. 1960కి ముందున్న ప్రతి బైబిలు వ్యాఖ్యానము "పురుషులు మొదటివారు గనుక ఉన్నతమైనవారు" "స్త్రీలు రెండవస్థానములో వున్నారు గనుక తక్కువవారు" అని ప్రబోధించింది. అయితే 1960లో పశ్చమ ప్రాంతాలలో స్త్రీ హక్కుల ఉద్యమం ప్రారంభమై వారికంటు కొన్ని హక్కుల కల్పించాలని గట్టిగా వాదించారు. వేదాంతీయులు ఈ "ఉన్నతరకము-నాసిరకము' ను గూర్చిన పదజాలమును సాంప్రదాయమును బట్టి సవరించుట మంచిదనుకున్నారు. అట్టి వేదాంతీయులు పురుషాధిపత్యమును సంపూర్ణముగా నిరాకరించక కొద్ది మాటలతో దానిని సవరించారు. పిమ్మట 1977లో,

“కార్యనిర్వాహణలో స్త్రీ పురుషుల పాత్రలు సంబంధాలను గూర్చి నూతననిబంధన బోధ” అంటు ఒక పుస్తకము విడుదలయింది. అందులో స్త్రీ పురుషులిద్దరూ ఒకటే ఉనికిని కలిగివున్నప్పటికి కార్య నిర్వాహణ పాత్రలు వేరువేరుగా వున్నాయి అనే నవీన పదజాలమును వుపయోగించారు. అందులోని గ్రంథకర్త, ఉనికిలోను స్వభావములోను స్త్రీలు సమానులుగా వున్నారు కాని అధికారమందును, ధర్మములయందును, పాత్రలయందును సమాంతరముగా లేరని పేర్కొన్నాడు. వెంటనే వేదాంతీయులు స్త్రీలకున్న స్వేచ్ఛను భంగపరిచి వారికి అధికార శ్రేణులు నిర్ణయంచారు. వారు స్త్రీ లోబడుటను నిరంతర ప్రక్రియగా భావించారు. ఇట్టి భావనను వారు త్రిత్వానికి ఆపాదించారు.

## దైవత్రిత్వములో ఎల్లప్పుడు అసమానతలు వున్నాయా?

పుస్తక రచయిత స్త్రీ పురుషులిద్దరిలో వ్యత్యాసమున్నదని నొక్కి చెప్తున్నాడు. తన స్థాయిని కాపాడు కొనుటలో అతడు త్రిత్వాన్ని పోల్చుకుంటూ స్త్రీ పురుషుల మధ్య స్థాయిని విభజిస్తున్నాడు. అతడు తండ్రి కుమార పరిశుద్ధాత్మ కార్యములయందు శ్రేణులను ఏర్పరిచి, అధికారమందును శక్తినందును స్వచిత్తమందును వారిలో అసమానతను చూపుచున్నాడు. నేడు బైబిలు బాగా తెలిసిన బోధకులు కూడా “తండ్రి ఆజ్ఞాపించువాడుగాను” “కుమారుడు లోబడేవాడుగాను” (ప్రభువు శరీరధారిగా వున్నప్పుడు) తలంచుచూ దానిని నిత్యత్వము వరకు పొడిగిస్తున్నారు. ఎల్లప్పుడు పురుషాధిపత్యము, స్రీ అణుకువకు, మద్దత్తునిచ్చుచూ త్రిత్వాన్ని వక్రీకరించి తమ స్థాయిని కాపాడుకునే బోధకుల విషయమై జాగ్రత్తగా వుండండి.

## దేవుడు జీవశాస్త్రపరముగా స్త్రీ పురుషులను వ్యత్యాసమేర్పరిచాడే తప్ప క్రియలపరంగా కాదు.

### ముగింపు

త్రిత్వమును గూర్చి ఒకసారి ప్రక్కన పెట్టాం. పోషించవలసిన పాత్రలు వాస్తవ వేదాంతమునకు వ్యతిరేకముగా వున్నాయి. జీవశాస్త్రపరముగా స్త్రీ పురుషుల మధ్య వ్యత్యాసాలున్నప్పటికి, దేవుడు తన చిత్తానుసారముగా వారికిచ్చిన యీవులయందును స్వాభావమునందును ఇద్దరూ సరిసమానులే. లోకమును ఏలుటకు దేవుడు స్త్రీ పరుషులిద్దరికి ఆధపత్యము ననుగ్రహించాడు (ఆదికాండము 1:28)
.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

## స్త్రీ పురుషులిద్దరూ ఒకరిపట్ల ఒకరు ఎలా వ్యవహరించాలి?

Key Term
**ἀλλήλους**
*allelois* = one another, each

**నీకు మేలు జరగాలని కోరుకుంటున్నావా?** అయితే యేసు ఒక అద్భుతమైన నియమాన్ని వెల్లడిపరిచాడు. "మనుష్యులు మీకెలాగు చేయవలెనని మీరు కోరుదురో ఆలాగు మీరును వారికి చేయుడి" (లూకా 6:31). యేసు పరస్పర సంబంధాలకు విలువనిచ్చాడు. ఇట్టి సూత్రము మరలా నూతననిబంధనలో ఎక్కడైనా చెప్పబడిందా?అవును,డజన్ల కొలది వాక్యభాగాలున్నాయి. వాటిలో ఈ క్రింది 24 చూద్దాము:

| | ఒకరిపట్ల ఒకరిని గూర్చిన ఉద్దేశము | వాక్యభాగాలు |
|---|---|---|
| 01 | ఒకనినొకడు ప్రేమించుకొనుడి | యోహాను 13:34 |
| 02 | ఒకనినొకడు క్షమించుకొనుడి | ఎఫెసీ. 4:32 |
| 03 | ఒకనినొకడు చేర్చుకొనుడి | రోమా 15:7 |
| 04 | ఒకనినొకడు సహించుడి | ఎపెసీ. 4:2 |
| 05 | ఒకనియందొకడు అనురాగము..ఒకని నొకడు గొప్పగా | రోమా 12:10 |
| 06 | ఒకనినొకడు వందనములు చెప్పుకొనుడి | 2కొరింథీ. 13:12 |
| 07 | ఒకనికి ఒకడు ఆతిథ్యము చేయుడి | 1పేతురు 4:9 |
| 08 | ఒకనిపట్ల ఒకడు దయా కనికరము కలిగివుండుడి | ఎఫెసీ. 4:32 |
| 09 | ఒకనినొకడు సణగుకొనకుడి | యాకోబు 5:19 |
| 10 | ఒకనికి విరోధముగా ఒకడు మాట్లాడుకొనకుడి | యాకోబు 4:11 |
| 11 | ఒకనినొకడు సేవించుడి | గలతీ. 5:13 |
| 12 | ఒకని భారములు ఒకడు భరించుడి | గలతీ. 6:2 |
| 13 | ఒకనినొకడు క్షేమాభివృద్ధి కలిగించుకొనుడి | 1థెస్స. 5:11 |
| 14 | ఒకనినొకడు ప్రతిరోజు ప్రోత్సహించుకొనుడి | హెబ్రీ 3:13 |
| 15 | ఒకనినొకడు ఆదరించుకొనుడి | 1థెస్స. 4:18 |
| 16 | ఒకనినొకడు తీర్పుతీర్చుట మానుడి | రోమా 14:13 |
| 17 | ఒకనినొకడు ప్రేమ కలిగివుండుడి | హెబ్రీ 10:24 |
| 18 | సత్కార్యములయందు ఒకనినొకడు ప్రోత్సహించుకొనుడి | హెబ్రీ 10:24 |
| 19 | ఒకనినొకడు ఆదేశించుకొనుడి | రోమా 15:14 |
| 20 | ఒకనినొకడు అబద్ధమాడకుడి | కొలస్సీ. 3:9 |
| 21 | ఒకనినొకడు బోధించి బుద్ధి చెప్పుకొనుడి | కొలస్సీ. 3:16 |
| 22 | పాపములను ఒప్పుకొని ఒకనికొరకు ఒకరు ప్రార్థన చేసికొనుడి | యాకోబు 5:16 |
| 23 | ఒకరిపట్ల ఒకరు ఐక్యతకలిగి జీవించుడి | రోమా 12:16 |
| 24 | ఒకనినొకడు లోబడియుండుడి | ఎఫెసీ. 5:21 |

ఎలియోస్ అనే గ్రీకు పదానికి "ఒకనినొకడు" లేదా "ప్రతి ఒక్కరూ" అని అనువాదముగా వుండి 'పరస్పర ప్రక్రియ, సమానవైఖరి, ఇరువైపుల స్తితిగతి" అనే అర్ధాలున్నాయి.

ఒకనినొకరికి అనే ఈ అమూల్యమైన సూత్రాలు త్రిత్వ సంబంధములో బహు స్పష్టముగా మనకు కనబడుతాయి. దైవత్రిత్వములో ముగ్గురు వ్యక్తులు సంపూర్ణ ఐక్యతతో పనిచేయుచున్నారు. స్త్రీ పురుషులిరువురు త్రిత్వానికి సమీపముగా వచ్చునట్లు మనము తప్పక ప్రయత్నించాలి.

యేసు ప్రార్థిస్తున్నాడు-

"వారియందు నేనును నా యందు నీవును ఉండుటవలన
వారు సంపూర్ణులుగా చేయబడి ఏకముగా వుందురు.. అప్పుడు లోకము తెలుసుకుంటుంది"
(యోహాను 17:23)

స్త్రీ పురుషులిద్దరూ ఐక్యత కలిగి 'ఒకనినొకడు' అను సూత్రాలను పాటించినప్పుడు లోకము గ్రహింపు లోనికి వస్తుంది. ఈ లోతైన పరస్పర సహవాసపు మాదిరి దేవుని రాజ్య సాధనముగా పనిచేస్తుంది!

**ఈ ఆదేశాలు వర్గబేధముగా స్త్రీ పురుషులకు విభజించి చెప్పబడినవి కావు**
**ఇవి క్రీస్తుయొక్క శిష్యులందరికి వర్తించేవిగా వున్నాయి!**

**ముగింపు**

"ఒకని నొకడు" అనే సూత్రాలు ఆధ్యాత్మిక ఆయుధాలు. ఈ ప్రయోగ సూత్రాలను ఆచరించువారు వివిధరకాల సాంప్రదాయ ప్రజలకు అతీతముగా కనిపిస్తారు. భూమిని తలక్రిందులుగా చేసే ఈ గొప్ప సహవాసపు సూత్రాలు ప్రపంచములోని ప్రతి మతానికి సవాలు విసిరేవిగా వున్నాయి. "ఒకనినొకడు" అనే ఈ ఆయుధాలను ధరించుకుని వాటిని కార్యాచరణలో పెట్టండి!

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

## పదికి పైగా కనిపించే సాధరణ అభ్యంతరాలు

Key Term
**Objections**
often conceal a secondary agenda

**1. ఆదాము హవ్వకు పేరు పెట్టాడు గనుక ఆమెపై అతడు కార్యనిర్వాహకుడు**

పేర్లుపెట్టిన సందర్భాలు రెండు మనకు కనిపిస్తాయి. మొదటిది ఆదికాండము 2:23లో సంతోష కరమైన సందర్భము. ఇందులో మానవుడు తన సమాన స్వారూప్యతను జ్ఞాపకము చేసికొనుచు (నా ఎముకలలో ఎముక నా మాంసములో మాంసము) అని ప్రపంచములో మొదటి కావ్యాన్ని రచించి తన భాగస్వామికి 'నారి' అని పేరు పెట్టాడు. ఆ పేరు అతనిలోని గొప్ప ఆశ్చర్యము సంతోష ములో నుండి వచ్చినదే తప్ప కార్యనిర్వాహణలో నుండి వచ్చినది కాదు. రెండవసారి పురుషుడు స్త్రీకి పేరు పెట్టిన సందర్భము (ఆదికాండము 3:20)లో కనబడుతుంది. వారిలో అప్పటికే ఏకత్వల లోపించింది. వారు పాపరహితులుగా లేరు. అతడు ఆమెకు జీవశాస్త్రపరముగా (ఆమె జీవముగల ప్రతివానికి తల్లి) అనే అర్థములో 'హవ్వ' అని పేరు పెట్టాడు. లోకము పతనావస్థలోనికి వెళ్లే ఆ సమయములో అతడు ఆమెను ఏలువాడుగా వున్నాడు.

**2. హవ్వ ఆదాము ఇంటిపేరును కలిగివుంది**

వాస్తవానికి ఇద్దరికి కూడా "ఆదాము = నరులు" అనే పేరు కలదు. (ఆది. 5:1-2). ఆదాము అనేది ఎల్లప్పుడు స్వకీయ పేరు కాదు. నేడు అనేక సాంప్రదాయాలలో స్త్రీలు పురుషుల ఇంటిపేరుతో పిలువబడుతున్నారు.  ఆసియాలోని అనేక సాంప్రదాయాలలో వివాహ సమయంలో స్త్రీకి పురుషుని ఇంటిపేరు వర్తిస్తుంది. పిమ్మట అది వారికి పుట్టే బిడ్డలకు కూడా కొనసాగించబడుతుంది.

**3. హవ్వ అంజూరపు ఆకులను కుట్టుకుంది**

వాక్యభాగమందు అలా చెప్పబడలేదు. అయితే ప్రజలు ఈ విషయాన్ని లోకసంబంధమైన దృష్టితో వాక్యాన్ని పరిశీలిస్తారు.

**4. మొదటి మానవుడు తన భార్య మాట వినుట వలన ఇబ్బందిలో పడిపోయాడు**

దేవుడు వున్న వాస్తవాన్ని తెలియచేసాడు (ఆదికాండము 3:17). వినుట అవిధేయతకు సూచనకాదు. నిషేధింపబడిన ఫలములను తినుటయే అవిధేయత. దేవుడు అబ్రహాముతో తన భార్య మాట వినమని చెప్పాడు (ఆదికాండము 21:12).

**5. పురుషుడు మొదటిగా సృష్టింపబడినాడు గనుక అతడే నాయకుడై యున్నాడు**

పురుషుడు స్త్రీ కంటే ముందుగానే సృష్టింపబడ్డాడు, కాని అతనికంటే ముందు సృష్టింపబడినదేమిటి? జంతువులు, దుమ్ముధూళి, వృక్షాలు.

**6. స్త్రీలు అతి సులభముగా మోసపోతారు.**

పురుషుల్లో మోసపోనివారు లేరా? వున్నారు.  స్త్రీలలో మోసపోనివారు లేరు? వున్నారు. భౌద్ధమతాన్ని,, ఇస్లామ్ మతాన్ని, కమ్యునిజాన్ని, మార్మొనిజాన్ని స్తాపించినది పురుషులా స్త్రీలా? పురుషులే. వారి మతిఉత్భావన నేడు లక్షలాధి ప్రజలను ప్రభావితం చేసింది. శత్రువు లింగబేధము లేకుండా ఎవరినైనా మోసం చేయగలడు. దైవభక్తిగల స్త్రీల యొక్క మనస్సును తలంపులను జ్ఞానమును విశ్వసించండి.

**7. స్త్రీలు ఇంటి వద్దనే వుండవలెను**

బైబిలులో అలా ఎక్కడున్నది? ఎక్కడా లేదు. దేవుడు లోకాన్ని ఏలే అధికారమును స్త్రీ పురుషు లిద్దరికి అనుగ్రహించాడు. పౌలు గృహపరిపాలన జరిగించమని స్త్రీలకు ఆదేశించాడు (1తిమోతి 5:14). పౌలు (తీతు 1:12)లోని సోమరులగు తిండిబోతులను గూర్చి మాట్లాడుతూ, గృహమందు చక్కగా పరిపాలన చేసుకునే స్త్రీలను గూర్చి (తీతు 2:4-5)లో ఆదేశించాడు. స్త్రీలు ఇంట్లోనే వుండాలని అతడు ఎన్నడూ చెప్పలేదు. బైబిలులో ఇంట బయట పనిచేసిన స్త్రీలు అనేకులున్నారు!

**8. బైబిలులో పాస్టర్లుగా పిలువబడిన స్త్రీలు ఎవరులేరు**

పురుషులలో కూడా ఏ ఒక్కరి పేరు లేదు. పాస్టర్ అనే పేరు ఒకేఒక్కసారి బైబిలులో (ఎపెసీ. 4:11)లో పేర్కొనబడింది. బైబిలులో ఎక్కడా "సీనియర్ పాస్టర్లు, కార్యనిర్వాహక పాస్టర్లు, బోధించే పాస్టర్లు" మరియు నేడున్నట్లు నవీన కార్యకలాపాలు ప్రారంభ సంఘములో లేవు.

**9. పురుషుడు గృహానికి "ప్రవక్త, యాజకుడు, రాజు'గా వున్నాడు**

సహోదరులారా, యేసు ఒక్కడే ఈ మూడు పాత్రలకు నిర్వాహకుడు. బైబిలు ఎన్నడూ ఆ బాధ్యత నీది అని చెప్పలేదు. పాత/క్రొత్త నిబంధనలలో ఈ మూడు విధులు ఒకే వ్యక్తికి అప్పగించలేదు. కేవలం యేసు మాత్రమే వాటిని నెరవేర్చగలడు.

**10. వేదికపై నిలుచునే స్త్రీ 'సంఘమందు అనైతికతలోనికి జారవిడిచే సాధనము లాంటిది' లేదా ' ఒంటె గుడారములోనికి మొదట మెడ పెట్టి పిమ్మట శరీరమంతటిని లోనికి పంపిచువంటిది**

స్త్రీగా వుండుట పాపము కాదు. స్త్రీలు ఒంటెలుగా కూడా లేరు. ఏది పవిత్రమైనదో మేలుకరమైనదో దానిని కోరుకొనండి. అపకీర్తికిని సిగ్గుకరమైన పాపమునకును దూరముగా వుండండి. సంఘాన్ని నడిపించుటకు వ్యక్తికి ఏది అర్హమైనదో దానిపై దృష్టి పెట్టండి. నైతిక జీవనము, విశ్వాసాభివృద్ధి, ఆత్మలో ఎదుగుట వంటివి ముఖ్యార్హతలుగా వున్నవి.

11. **నాయకుడు లేని కుటుంబము "కెప్టెన్‌లేని ఓడ వంటిది" "జనరల్ లేని సైన్యము వంటిది'**
ఈ పోలిక ఓడ, సైన్యము విషయములో వాస్తవమైనప్పటికి, కుటుంబ విషయములో ఈ చిత్ర పటాలు సరైనవికావు. భార్యభర్త లిరువురు మంచి స్నేహితులవలె వారియొక్క సామర్థ్యాలను వుపయోగించి ఆయా సమయాలలో వారి కార్యాలను జరిపిస్తారు. రెండు మనస్సులు ఐక్యతతో కలిసి చేసే పని బహు శక్తివంతమైన సాధనముగా వుంటుంది!

**అనేక సాధారణ అభ్యంతారాలకు**
**అతి సులువైన జవాబులున్నాయి**

**ముగింపు**

దేవుని గుణలక్షణాలను, ఆయన రాజ్యమును, ఆయన పరిచర్యను జ్ఞాపకముంచుకొనుము. ఆయన తన పనివారిని విస్తరింపచేయగోరుచున్నాడు

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

# నిత్య కుటుంబము

చివరిగా గొప్ప ఆజ్ఞ సంపూర్తి చేయబడి అపవాదికి నిత్య నాశనము తలస్థించి,
క్రీస్తు ఆయన సార్వత్రిక సంఘము (పెండ్లి కుమార్తె) పాపరహితమైన ప్రశస్తమైన దేవుని సన్నిధిలో నివాసం చేస్తారు.
యేసుతో కలిసి మనము నిత్య కుటుంబాన్ని అనుభవిస్తాము.
మరోసారి దేవుని స్వారూప్యముగల ప్రజలు ఒకరిపట్ల ఒకరును, సర్వసృష్టియందును
ఆయనతో కూడా సంపూర్ణ ఐక్యతలోనికి ప్రవేశిస్తారు. ఈ చివరి కుటుంబము
నీ నామము పరిశుద్ధపరచబడునుగాక, నీ రాజ్యము వచ్చునుగాక,
నీ చిత్తము పరలోకమందు నెరవేరునట్లు భూమియందును నెరవేరును గాక
అనే మాటలకు ప్రతిబింబముగా వుంటుంది.

## తన సంఘాన్ని ఏ విధముగా వివాహము చేసికొంటాడు?

**Key Term**

**אחד and εἷς**

*echad (Heb.) eis (Gk.) = one, complete unity*

**సంపూర్ణ ఐక్యతతో పవిత్రతో వివాహము చేసికుంటాడు.**

గొఱ్ఱెపిల్ల వివాహ విందు మానవ చరిత్రలో ఎన్నడూ ఎరుగని అత్యంత వైభవముగా వుంటుంది. వివాహమందు దేవుని గొఱ్ఱెపిల్ల మరియు సంఘము జతపరచబడ్తారు. ప్రస్తుతం క్రీస్తు సంపూర్ణ శరీరము ఆయనకు ప్రధానము చేయబడివున్నది.. పిమ్మట ప్రకటన 19వ అధ్యాయంలో మహోత్సవముతో కూడిన గొప్ప వివాహం జరుగుతుంది.

"అప్పుడు గొప్ప జన సమూహపు శబ్ధమును, విస్తారమైన జలముల శబ్ధమును,
బలమైన ఉరుముల శబ్ధమును పోలిన యొక స్వరము సర్వాధికారియు ప్రభువునగు మన దేవుడు
ఏలుచున్నాడు. ఆయనను స్తుతించుడి, గొఱ్ఱెపిల్ల వివాహోత్సవ సమయము వచ్చినది,
ఆయన భార్య తన్నుతాను సిద్ధపరచుకొనియున్నది గనుక
మనము సంతోషపడి ఉత్సహించి ఆయనను మహిమ పరచెదమని చెప్పగా వింటిని.
మరియు ఆమె ధరించుకొనుటకు ప్రాకాశములును నిర్మలములునైన సన్నపు నారబట్టలు
ఆమెకియ్యబడెను, అవి పరిశుద్ధుల నీతిక్రియలు. మరియు అతడు నాతో ఈలాగు చెప్పెను.
గొఱ్ఱెపిల్ల పెండ్లి విందుకు పిలువబడినవారు ధన్యులని వ్రాయుము.
మరియు ఈ మాటలు దేవుని యథార్ధమైన మాటలని నాతో చెప్పెను" (ప్రకటన 19:6-9).

**ఈ ప్రధాన సమయం ఎంతకాలము?**

ఈ ప్రశ్నను వ్యక్తిగతంగా ఆలోచించండి. నీవు వివాహితుడవైతే దానికి ముందు నీ ప్రధాన కాలమెంత? నీకు ఇంకా వివాహము కాకపోతే ప్రధానం తర్వాత ఎంతకాలానికి వివాహం చేసుకోవాలనుకుంటావు? వారమా? ఆరు నెలలా? లేక రెండు సంవత్సరాలా? ఇప్పుడు యేసును గూర్చి ఆలోచించు! ఆయన అత్యంత ఓర్పు ఓపికగల పెండ్లికుమారుడుగా తన ప్రియురాలిని దాదాపు 2000 సంవత్సరాల క్రితం ప్రధానము చేసికొని వివాహము కొరకు ఇంకను ఎదురుచూస్తూనే వున్నాడు!

**పెండ్లికుమార్తె సిద్ధపాటు ... నీతిక్రియలు**

“ఆయన భార్య తన్నుతాను సిద్ధపరచుకొనియున్నది” అని ప్రకటన 19:7 సెలవిచ్చుచున్నది. పెండ్లి కుమార్తె తన నిత్య కుటుంబము కొరకు తనభర్త వలె (యోహాను 17:4) తన పనిని సంపూర్ణము చేసుకున్నది. యేసు తన వాగ్ధానమును నెరవేర్చాడు. ఆయన పరలోకానికి వెళ్లి స్థలమును సిద్ధపరిచి తిరిగి వాచ్చాడు (యోహాను 14). ఆ విధంగానే పెండ్లికుమార్తె కూడా దేవుని రాజ్యసువార్తను సకలజను లకు చాటించి గొప్పఆజ్ఞను నెరవేర్చి తన వాగ్ధానమును సంపూర్ణము చేసుకున్నది. ఆమె నీతిక్రియల న్నియు తన పెండ్లి వస్త్రమందు క్రోడీకరించబడ్డాయి. “మరియు ఆమె ధరించుకొనుటకు నిర్మలము లునైన సన్నపు నారబట్టలు ఆమెకియ్యబడెను అవి పరిశుద్దుల నీతిక్రియలు”(ప్రకటన 19:8) ”పెండ్లికుమార్తె నీతిక్రియలను వస్త్రముగా ధరించుకున్నది. యేసు తన పెండ్లికుమార్తెనందు నిత్యత్వము కొరకైన ప్రతి నీతిక్రియను జ్ఞాపకము చేసుకుంటున్నాడు.

**ఏకమగుట**

సార్వత్రిక సంఘము (స్త్రీ పురుషులందరూ కలిసి) క్రీస్తు కొరకు సంపూర్ణ ఐక్యతగల పెండ్లికుమార్తెగా మారుతుంది. ఏకత్వము కొరకు క్రీస్తు చేసిన ప్రార్ధనను (యోహాను 17:23) మనము నెరవేరుస్తాము. క్రీస్తునందు తండ్రియు, తండ్రియందు క్రీస్తును వున్నట్లు మనము ఏకమై వుందుము. గొప్ప మర్మముతోకూడిన గొఱ్ఱెపిల్ల వివాహము సంపూర్ణమైనప్పుడు, ఏకత్వము కొరకు యేసు చేసిన ప్రార్ధన నిశ్చయముగా మనలో నెరవేర్చబడుతుంది. ఆదికాండము 2:23లో “స్త్రీ పురుషులిద్దరూ ఏక శరీరమై (ఎఖాద్) యుందురు. ఇదే పదము (ద్వితీయోపదేశము 6:4)లో వాడబడింది. “ఇశ్రాయేలు, వినుము మన దేవుడైన యెహోవా అద్వితీయుడగు యెహోవా” (హీబ్రూలో ఎఖాద్ మరియు సెప్టుజెంట్‌లో ఎయిస్). ఇంకా చెప్పాలంటే, యేసు సంపూర్ణఐక్యత మరియు సంఘములో ఏకత్వమును (εἰςἕν/*eis en)* గూర్చి ప్రార్ధన చేసాడు (యోహాను 17:21). యేసు సంఫమందు ఏకత్వమును గూర్చి అదే పదాన్ని ‘షమ్మా” వాడాడు. ఐక్యత అంటే సరిసమానమని కాదు ఏకమగుట అని అర్ధము.

**మనము ఏకమైవుండులాగున, వారు (సంఘము) ఏకమైవుండాలని యేసు కోరాడు!**

**ముగింపు**

యేసుకు సంఘానికి మధ్య పరలోక వివాహము జరుగుతుంది (ఎఫెసీ.5:31-32, లూకా 20:27-40). మానవులు దేవునిగా మారరు గాని యేసుచేసిన ప్రార్థననుబట్టి ఒక విధమైన ఏకత్వాన్ని కలిగి వుంటారు. ఓహ్, ఎంతగొప్ప అద్భుతము మనకోసం ఎదురుచూస్తున్నది! (గొప్ప పద కోశము: ఎఖాద్, మియ, ఎన్, ఈస్). https://www.blueletterbible.org/lexicon/g1520/niv/mgnt/0-1/

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

## లక్ష్యసాధనకై ప్రయాసపడువారెవరు?

**Key Term**

***πάντα τά εθνη***

***panta ta ethne* = ALL nations, tribes, peoples**

సంఘములో వున్న స్త్రీ పురుషులందరూ ప్రయాసపడాలి! అప్పుడే ప్రజలపట్ల దేవుని ముఖ్యోద్దేశము (ఆదికాండము 1:28) మరియు క్రీస్తు తన సంఘానికి చివరిసారిగా యిచ్చిన గొప్పఆజ్ఞ (మత్తయి 28:19-20) సంపూర్తిగా నెరవేర్చబడుతుంది. పిమ్మట మనము క్రీస్తు శరీరముగా లక్ష్యాన్ని సంపూర్ణము చేసి దేవుని సింహాసనము చుట్టూచేరి వేడుకను జరుపుకుంటాము.

"అటు తరువాత నేను చూడగా, ఇదిగో ప్రతి జనములోనుండియు
ప్రతి వంశములోనుండియు ప్రజలలోనుండియు, ఆయా భాషలు మాట్లాడువారిలో నుండియు వచ్చి,
యెవడును లెక్కింపజాలని యొక గొప్ప సమూహము కనబడెను.
వారు తెల్లని వస్త్రములు ధరించు కొన్నవారై, ఖర్జూరపుమట్టలు చేత పట్టుకొని
సింహాసనము ఎదుటను గొఱ్ఱెపిల్ల యెదుటను నిలువబడి సింహాసనాసీనుడైన మా దేవునికిని
గొఱ్ఱెపిల్లకును మా రక్షణకై స్తోత్రమని మహాశబ్దముతో ఎలుగెత్తి చెప్పిరి" (ప్రకటన 7:9-10)

ప్రతి జనములోనుండియు ప్రతి వంశములోనుండియు స్త్రీ పురుషులందరూ గొప్ప జనసమూహ ముగా వచ్చి "మా దేవా" అని గొప్ప శబ్దముతో ఎలుగెత్తి దేవుని స్తుతించిరి. అన్ని వంశాలవారు యేసును తమ సొంత ప్రభువుగా ఒప్పుకుంటారు. ఆయన రక్షణ సర్వజనులకు వ్యాప్తిచెందుతుంది.

**గీత దాటివేయబడింది**

నిత్య కుటుంబములో, సంఘము సమస్త జనులను చేరుకునే తన కార్యమును ముగించుకుంది. ఇప్పుడు లక్ష్యం ఛేదించబడి, ముగింపుగీతను దాటి పరుగును తుద ముట్టించింది. ముగింపుగీతను దాటకుండా ఎవరూ లక్ష్యాన్ని పూర్తిచేయలేరు. మనము పరుగుపందెములో లక్ష్యరహితులుగా పరుగె త్తుట యేసుకు ఇష్టములేదు. ఆయన మనకు లక్ష్యసాధనమునుగూర్చి దాని ముగింపునుగూర్చి శక్తివంతమైన మాటలను అందించాడు.

"మరియు ఈ రాజ్యసువార్త సకలజనులకు సాక్ష్యార్థమై
లోకమందంతటను ప్రకటింపబడును. అటుతర్వాత అంతము వచ్చును" (మత్తయి 24:14)

**ప్రతిఒక్కరూ పంచుకోవాలి**

"పరలోకములో వున్నది కేవలం పురుషులేనా? ప్రకటన 7:9-10 వచనాలు కేవలం పురుషులనే చూపించుచున్నాయా? గొప్పఆజ్ఞ నెరవేర్పులో కేవలం పురుషులే ప్రయాసపడ్డారా? బైబిలు పండితులారా, ఒకసారి ఆలోచించండి! సువార్తను పంచుకొనుటలో ప్రతి ఒక్కరూ వారివారి పాత్రలు పోషించుట అవసరము!

పరిస్తితిని పునపరిశీలన చేద్దాం. స్త్రీ పురుషులిద్దరూ దేవుని స్వారూప్యమందు గుర్తింపుపొంది సృష్టినేలుటలో పాలిభాగస్థులైయున్నారు. వారికి ఒకే బాధ్యతలు ఆశీర్వాదాలు ఇవ్వబడినాయి (ఆదికాండము 1:28). ఆ తర్వాత వారు పాపములోను పాపఫలితాలలోను పాలిభాగస్థులయ్యారు. యేసుక్రీస్తు సర్వమానవ పాపక్షమాపణ కొరకు సిలువలో మరణించుట ద్వారా స్త్రీ పురుషులకిద్దరికి రక్షణ అనుగ్రహించబడింది. దేవుని కృపావరాలు స్త్రీ పురుషులు ఇరువురికి ఇవ్వబడినాయి. దేవుని పరిశుద్ధాత్మ నాడు పెంతెకోస్తు దినము నుండి నేటికిని స్త్రీ పురుషులిద్దరిపై కుమ్మరించబడుచున్నది. చివరిగా, దేవుని గొప్పఆజ్ఞ పరిచర్య నెరవేర్పులో ఇద్దరు కష్టపడి పనిచేసి, స్వాస్థ్యమందును ఇద్దరూ పాలిభాగస్థులుగా వుంటున్నారు.

వాస్తవముగా చెప్పాలంటే, కొద్దిమంది స్త్రీలు పురుషుని ద్వారా సువార్తను వినేందుకు ఎన్నడూ ఇష్టపడరు. అతడు ఎంత చక్కగా సువార్త చెప్పాలనుకున్నా అట్టి వారిని సమీపంచలేడు. అయితే దేవుడు స్థాపించిన అందమైన కుటుంబవ్యవస్థతో సర్వలోకానికి సువార్తను అందించవచ్చు. సమస్త కుటుంబాలలో సమాజాలలో వారు వివాహితులైనా, అవివాహితులైనా, విధవరాండ్రయైనా, యవ్వనస్థులైనా, వృద్ధులైనా వారెవరైనప్పటికి విమోచింపబడినవారందరూ ఒకే కుటుంబముగా ఎంచబడ్డారు.

# సమస్త జనులను చేరుటకు అన్ని సంఘాలవారు అవసరము

**ముగింపు**

నిత్యత్వానికి సంబంధించిన గొప్పఆజ్ఞను సంపూర్ణముగా నెరవేర్చు నిమిత్తము, సంఘాలన్నిటిలో నుండి ప్రయాసపడే దైవభక్తిగల ప్రజలు బహు విస్తారముగా అవసరమైయున్నారు. (గొప్పఆజ్ఞకు సంబంధించిన గొప్ప బైబిలు అధ్యయనము: మత్తయి 28:18-20, మార్కు 16:15, లూకా 24:47, యోహాను 20:21, అపో. 1:8).

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అధ్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

## దేవుడు లింగబేధాన్నిబట్టి  పరలోక బహుమానాలను ఇస్తాడా?

**Key Term**
**δοῦλε**
***doulos* = slave, servant**

ఎంతమాత్రము కాదు! కొన్ని క్రైస్తవేతర మతవిశ్వాసాలలో, వారియొక్క దేవుళ్ళు స్త్రీ పురుషుల లింగబేధాన్నిబట్టి వారికి పరలోక ఆశీర్వాదాలను యిచ్చేవారుగా వున్నారు. హైందవత్వము, భౌద్ధమతం, ఇస్లాం, మార్మనిజమ్‌లలో స్త్రీల కంటే పురుషులు ఎక్కువగా పరమానందాన్ని అనుభవించేవారుగా వుంటారు. పురుషులకైతే అత్యధిక బహుమానాలు, స్త్రీలకేమో పునర్జన్మ సిద్ధాంత ప్రకారము అసమానత్వం, పురుషవాంఛను తీర్చే నియమం, పిల్లలకు జన్మనిచ్చే సాధనంగా ఎంచబడింది.  అయితే క్రైస్తవ వేదాంతము ఇలాంటిది కాదు. జీవశాస్త్రపరముగా (లింగబేధం) కాక, దేవుడు తన చిత్తానుసారముగ్గా స్త్రీ పురుషులిద్దరికి సమాంతర దీవెనలను అనుగ్ర హించేవాడుగా వున్నాడు.

"అతడు భళా, మంచిదాసుడా, నీవు ఈ కొంచెములో నమ్మకముగా వుంటివి
గనుక పది పట్టణములపై అధికారివై యుండుమని వానితో చెప్పెను" (లూకా 19:17)

**వారసత్వమును గూర్చిన పాతనిబంధన చట్టాలు ... పిమ్మట క్రీస్తు ద్వారా మార్పు!**
పాతనిబంధనలో వారసత్వమును గూర్చిన చట్టాలు జేష్టకుమారునికి వర్తించేవిగా వున్నాయి. రెండవ, మూడవ లేక కుమార్తెలకు స్వాస్థ్యము తక్కువస్థాయిలో నియమించబడింది. జేష్ఠకుమారుడు శ్రేష్టమైన ఆశీర్వాదమునకు, సంపదకును,, ఘనతకును అర్హుడుగా ఎంచబడ్డాడు.

**ఈ ప్రక్రియ దేవుని నిత్మ ప్రణాళికా స్వాస్థ్యానికి సానుకూలముగా లేదని మనకెలా తెలుస్తుంది?**
యేసు దీనిని గూర్చిన స్పష్టతను మనకందించాడు. కొండమీద ప్రసంగములో (మత్తయి 5-7) అధ్యాయాలలో, యేసు తన మాటలు వినుచున్నవారందరితో మాట్లాడుతూ - "నీతికార్యాలు, పరిచర్య, ప్రార్థన, ఉపవాసము, ధర్మకార్యాలు, హింసింపబడుట" వంటి వాటిలో స్త్రీ పురుషులిద్దరూ బహుమతులు పొందుకుంటారని తెలియచేసాడు. (కొద్దిమంది మనుష్యులకు కనబడవలెనని చేసి వారి ద్వారా ముందుగానే ఘనతనొందారు). అయితే రహస్యమందున్న దేవునికి కనబడవలెనని చేసేవారికి ఆయన గొప్ప బహుమానాలిస్తాడు (మత్తయి 6:4,6,18) దీనికి అనుగుణంగా

"మనుష్యులు పైరూపమును లక్ష్యపెట్టుదురు గాని యెహోవా హృదయమును లక్ష్యపెట్టును" (1సమూయేలు 16:7).

ప్రజలు ఆశీర్వాదముగా భావించే తలంపునకు యేసు సవాలుతోకూడిన ఆశ్చర్యాన్ని తెలియచేసాడు. (లూకా 11:27) "నిన్ను మోసిన గర్భమును నీవు కుడిచిన స్తనములును ధన్యములైనవి" ఇట్టి ఆశీర్వాదపు భావన హెబ్రీ స్త్రీలలో ఎవరైనా ఒక గొప్ప కుమారుని లేక భర్తను కలిగివున్నప్పుడు, అట్టివారు ప్రజలచేత ఘనులుగా ఎంచబడేవారు. అయితే యేసు దీని విషయమై స్పందించి "దేవునివాక్యము విని దానిని గైకొనువారు మరి ధన్యులు" (లూకా 11:28) అనే పరలోక సత్యాన్ని తెలియచేసాడు. వినేవారెవరు? గైకొనేవారెవరు? మరింత ధన్యులెవరు? ప్రతి ఒక్కరూ! వారు స్త్రీలైనా పురుషులైనా దేవుని వాక్యమును అనుసరించే ప్రతి ఒక్కరికి ఆశీర్వాదాలు బహుమానాలు ఇవ్వబడుతాయి. భాగ్యవంతులమగుటకు మనము సమాంతర వారసులము.

**ప్రస్తుతం నీవు చూసే విధానము**

"భళా నమ్మకమైన మంచి దాసుడా" (మత్తయి 25:21) అనే వాక్యముపై దృష్టి పెట్టుము. దేవుడు తనకు విధేయులైనవారిని ప్రశంసిస్తుండగా, నీకు ఎవరు గుర్తొస్తున్నారు? ఇట్టి ప్రశంస కేవలం పురుషులకే అని అనుకుంటున్నావా? దేవుడు నమ్మకమైన స్త్రీలకు ఐదు లేక పది పట్టణాలపై అధికారాన్ని అప్పగించడా? (లూకా 19)? స్త్రీలు పరలోకములో ఎక్కడ కనిపిస్తారో నీకు తెలుసా? వారు ఎక్కడో వెనుకవైపు ఒక మూలన వుంటారా? తమకుతాము ముందుకు వచ్చే ప్రయత్నం చేస్తుంటారా? నిత్యత్వము నిమిత్తము పురుషులకు సేవచేయుటకై వారి చుట్టూ తిరిగేవారుగా వుంటారా? వారు చూపిన విశ్వాస విధేయతలనుబట్టి యేసుద్వారా బహుమానాలను పొందుకునేవారుగా వుంటారా? సెలా.

## దేవుడు విధేయతను బట్టి బహుమానాలిస్తాడే తప్ప జీవశాస్త్రాన్ని (లింగబేధం)బట్టి కాదు

**ముగింపు**

నిత్య కుటుంబముపై నీ దృష్టిని నిలుపుము. యేసుకు పెండ్లికుమార్తె హృదయము తెలుసు. ఆయన నీ యథార్థ హృదయమును ఎరిగివున్నాడు 'తనయెడల యథార్థ హృదయముగలవారిని బలపరుచుటకై యెహోవా కనుదృష్టి లోకమందంతట సంచారము చేయుచున్నది" (2దిన. 16:09). దీనమనస్సుతో దేవునిపట్ల విధేయత చూపించే స్త్రీ పురుషులిరువు ఆయన సన్నిధిలో ఆశీర్వదించబడుతారు.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

## దేవునికి ఎక్కడ ఆగాలో తెలుసు...కాని మన సంగతి ఏమిటి?

**Key Term**

**שַׁבָּת**

**Shabbat = Sabbath = 7th = Cease Work**

దేవుడు ఆరు దినాలలో శ్రేష్టమైన తన కార్యాలను ముగించి ఏడవదినమున విశ్రాంతి తీసికొనినట్లు ఆదికాండములోని సృష్టికథ మనకు వివరించుచున్నది. దేవుడు భూమి, ఆకాశము, వెలుగు, సమయం, జీవరాసులు, మానవులు మొదలగువాటిని సృష్టించాడు. అందునుబట్టి దేవుడు అలసిపోలేదు గాని తన సృష్టి పనిని అక్కడి వరకు ఆపాడు. ఆ పిమ్మట దేవుడు ప్రామాణికమును ఏర్పాటుచేసాడు, దానిని ఎప్పుడు ముగించాలో అనేది ఆయన ఎరిగివున్నాడు.

"దేవుడు తాను చేసిన తన పనిని ఏడవదినములోగా సంపూర్తిచేసి,
తాను చేసిన తన పనియంతటి నుండి యేడవదినమున విశ్రమించెను.
కాబట్టి ఆ ఏడవ దినమును ఆశీర్వదించి పరిశుద్ధపరిచెను.
ఏలయనగా దానిలో దేవుడు తాను చేసినట్టియు, సృజించినట్టియు
తన పని అంతటి నుండి విశ్రమించెను" (ఆదికాండము 2:2-3)

## విశ్రమించుటలో అనేక గొప్ప మేలులున్నాయి.. దేవునిప్రజలు ఎంతగానో దీవించబడ్డారు

1. **భౌతిక విశ్రాంతి** - విశ్రాంతి తీసికొనుటలో దేవుడు మాదిరిగా వున్నాడు. దేవుని స్వరూపమందు సృజింపబడిన ప్రజలు విశ్రాంతిదినాచరణ వలన ఆశీర్వదింపబడినారు. వారములో ఒకరోజు విశ్రాంతి తీసుకొనే క్రమాన్ని మనము పాటించవలసినవారమై యున్నాము. మనము తీసుకునే ఈ విశ్రాంతి మన భారాన్నిమోయుచున్న దేవునిపై ప్రతిరోజు మనము ఆధారపడుచున్నా మనటకు నిదర్శనముగా వున్నది.

2. **ఆధ్యాత్మిక విశ్రాంతి** - ప్రజలు ప్రయాసపడి భారము మోయుచున్నారని ప్రభువు గుర్తించి యున్నాడు. కాబట్టి "నా యొద్దకు రండి నేను మీకు విశ్రాంతి నిస్తాను" అని ఆయన తన యొద్దకు ప్రజలను పిలుచుచున్నాడు. వచ్చినవారి ప్రాణములకు విశ్రాంతి దొరుకుతుంది. (మత్తయి 11:28-30). అంతేగాక, "మనుష్యకుమారుడు విశ్రాంతిదినమునకు ప్రభువై

యున్నాడని" (లూకా 6:5) ఆయన తన్నుగూర్చి తెలియచేసాడు. ఆయన విశ్రాంతికి ప్రభువైయున్నాడు, ఎక్కడ ఆగాలో ఆయనకు తెలుసు. 4=ఎ

3. **నిత్య విశ్రాంతి** - నిత్య కుటుంబము ఎల్లప్పుడు పరలోకపు విశ్రాంతిని అనుభవించేదిగా వుంటుంది. "ఇది దేవుని ప్రజలకు అనుగ్రహించబడిన వాగ్ధానపు విశ్రాంతి" (హెబ్రీ 4:9). ఈ విశ్రాంతిలో ప్రవేశించుట అంటే దేవుని సన్నిధిలో ప్రవేశించుట అని అర్ధము. ఆయనే మన విశ్రాంతి!

**దేవుడు ఎందుకు పనిని విరమించాడు?**

ఆదికాండము 1:31లో, దేవుడు తన పనిని చూసి అది "చాలా బావున్నదని" చెప్పి ఏడవదినమున పనికి విశ్రాంతినిచ్చాడు. దేవుడు ఎందుకు తన పనిని ఆక్కడ ఆపాడో ఒకసారి ఆలోచించు !... దేవుడు తన ఆలోచనలకు మించి పని చేసాడా? దేవుని సృజనాత్మకత అంతటితో ఆగిపోయిందా? ఎంతమాత్రము కాదు! దేవుడు తన చిత్తానుసారమైన ఉద్దేశమును నెరవేర్చుటకు కరెక్ట్‌గా అక్కడనే తన పనిని ఆపడం జరిగింది.

దేవుడు ఎక్కడైతే తన పనిని ఆపుచేసాడో అక్కడి నుండి స్త్రీ పురుషులైన మానవులు దానిని కొనసాగించి ఆయన సంపూర్ణ ఉద్ధేశమును నెరవేర్చవలసినవారైయున్నారు. దేవుడు స్త్రీ పురుషులిద్దరిని సృష్టించుట చివరి పనైయున్నది. దేవుడు వారిని ఆధ్యాత్మికాశీర్వాదముగాను, తన స్వరూపము కలిగినవారుగాను సృజించాడు. సర్వమానవాళిపట్ల ఆయన తన హృదయములో కలిగివున్న ఉద్ధేశాన్ని సంపూర్ణమగా నెరవేర్చుటకై లొకమందు గొప్ప మార్పుతెచ్చే జట్టుగా వారిని సృజించాడు. అయితే దేవుని ప్రమాణాలలో నుండి వారు తొలిగిపోవుట వలన ఆ కార్యము ఎంత భారభరితముగా మారింది. ప్రజలు దేవుని పరిచర్యలో ప్రయాసపడకుండునట్లు కొన్ని ఎంపికలు, పద్ధతులు, సిద్ధాంతాలు ఇప్పటికి అడ్డు పడుతున్నాయి. కొన్ని కార్యక్రమాలు దేవుని పంట కోతకు పరిమితులు ఏర్పరిచాయి. మరికొన్ని కార్యకలాపాలు భక్తిహీనమైన గర్వములోనికి నడిపించాయి. మానవ సాంప్రదాయ సిద్ధాంతాలు దేవుని రాజ్య ప్రామాణికాలకు అడ్డుబండలగా నిలిచాయి.

**నీవు మరింత ముందే ఆపేస్తావా? లేక మరింత దూరం వెళ్తావా?**
**లేక సరైన విధానంలో దేవుని స్వభావ లక్షణాలను ఆదేశాలను ప్రతిఫలింపచేస్తావా?**

- నీవు దైవభక్తిగల స్త్రీలకు హద్దులు ఏర్పరిచి, కేవలం పురుషులకు మాత్రమే ద్వారం తెరచువాడవా? **(ముందుగానే ఆపివేయుట)**
- భక్తిహీనమైన పాపభూయిష్ట సంబంధాలకు ద్వారం తెరుచువాడవా? **(మరింత దూరము)**
- దైవభక్తిగల స్త్రీ పురుషలను బలపరచి, ప్రోత్సహించి వారు మరింతగా విస్తరింపబడి క్రీస్తుస్వారూప్యములో మార్చబడుటకు ద్వారం తెరుచువాడవా? **(మేలుకరమైనది)**

**ఆపివేయుట, దూరపరచుట ఈ రెండు కూడా పాపములే!**

**ముగింపు**

ఎక్కడ ప్రారంభించాలో ఎక్కడ ముగించాలో అనేది దేవుడు ఎరిగివున్నాడు. ఆయన స్త్రీ పురుషులిద్దరిని సృజించి, వారిని ఆశీర్వదించి, వారికి పనిని అప్పగించి తన పనిని అక్కడికి ముగించాడు. స్త్రీ పురుషులిద్దరూ ఎల్లప్పుడు ఒకే రీతిలో వుండునట్లు ఆయన వారిని సృష్టించాడు. ఇట్టి జ్ఞానము సాంప్రదాయ సిద్ధాంతాలకు భిన్నముగా వుంటుంది. దేవుడెక్కడ ఆపితే అక్కడ మనం ఆగాలని ఆయన కోరుకుంటున్నాడు.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అధ్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?

కొన్ని లోతైన ఈ సత్యాల ద్వారా నీవు యేసును ప్రేమించుటలో
మరింత అభివృద్ధి నొందావని నమ్ముచున్నాము.
**ఆదర్శకుటుంబమును** గూర్చిన దేవుని ముఖ్యోద్దేశమును
నీవు గుర్తించావని నమ్మి దేవునిని స్తుతించుచున్నాము.
**పతనమైన కుటుంబమును** చూచినప్పుడు నీవెంతో దు:ఖపడుంటావని తలంచి
నీ కొరకు ప్రార్థించుచున్నాము. నీవు క్రీస్తు రక్తముతో కప్పబడి
**విమోచింపబడిన కుటుంబములో** చేర్చబడ్డావని నమ్ముచూ నిన్నుబట్టి స్తుతించుచున్నాము.
నీవిప్పుడు దేవునిరాజ్య వ్యాప్తి కొరకు ప్రయాసపడే దైవభక్తిగల స్త్రీ పురుషులను సమకూర్చే,
**విస్తరింపబడిన కుటుంబానికి** చెందినవాడవని నమ్ముచూ
నీ కొరకు ప్రార్థించుచున్నాము. నీతోకూడా
**నిత్యకుటుంబములో** చేరి ఆ గొప్ప సంతోషాన్ని ఆనుభవించాలని కోరుతూ
యేసు రాకడ కొరకు ప్రార్థించుచున్నాము.

నీవు దీనమనస్సు కలిగి ఆయనను సేవించుచూ సహోదర సహోదరీల సహకారముతో సువార్త
సందేశాన్ని ఒకరి భుజము నుండి ఒకరు మోస్తు దానిని లోకానికి అందిస్తుండగా,
దేవుడు తన సన్నిధితో నిన్ను నింపి, ఆత్మసంబంధమైన ప్రతి ఆశీర్వాదమును,
శాశ్వత బహుమానాలను నీకు దయచేసి నిన్ను కాపాడును గాక!

## ఇక దేవుని వాక్యముతో కలిసి పరుగెత్తు!

SERVING
SHOULDER to SHOULDER